వనిత
నవ నాగరికులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కర్నూలు

fb.com/vaartha Digital

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

30-3-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 57 పేజీలు: 10+4 వెల: 8.00


డబ్బు ప్యాకెట్ కేసు.. మాజీ జడ్జి నిర్దోషి

ప్రధాని మోడీ ఒక గొప్ప నేత: ట్రంప్

5లో



## శుభాకాంక్షలు

శ్రీవిశ్వావసు ఉగాది సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు

-డా.గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

ఆదివారం అనుబంధం బదులుగా నేటి సంచికతో శ్రీవిశ్వావసు పంచాంగం అందుకోండి.

-సర్క్యులేషన్ మేనేజర్




# సంక్షోభాలెదురైనా..ముందుకే

43యేళ్లుగా వెనుకడుగు వేయని పార్టీ టిడిపి

రైతన్నలవెన్నంటి ఉండడమే లక్ష్యం

బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం తెచ్చిన జెండా

రాష్ట్ర అభివృద్ధిపై రాజీపడం

పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో సీఎం చంద్రబాబు



శనివారం మంగళగిరిలో టిడిపి ఆవిర్భావ సభనుంచి అభివాదం చేస్తున్న చంద్రబాబు

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:**తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్నో సంక్షోభాలు ఎదురైనా ఎన్నడూ వెన్నుచూపలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 43 ఏళ్లుగా సంక్షోభాలను అవకాశాలుగా మార్చుకుంటూ ముందుకు సాగుతోందని చెప్పారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాల్లో పాల్గొన్న చంద్రబాబు పసుపు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పుట్టిన జెండా అని అన్నారు. తెలుగు వారిని అభివృద్ధి పథాన నడిపించిందన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటిన, తెలుగు వారికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఇచ్చిందన్నారు. పార్టీనే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి పాదాభివందనం చేస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. 43 ఏళ్లుగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ మన తెలుగుదేశం పార్టీ అని అన్నారు. అన్న నందమూరి తారకరామారావు దివ్య ఆశీస్సులతో సంచలనంగా ఆవిర్భవించిన తెలుగుదేశం దేదీప్యమానంగా వెలుగుతున్నదంటే అందుకు కారణం కార్యకర్తల తిరుగులేని పోరాటం, నిబద్ధత, త్యాగగుణమని అన్నారు. పీకపై కత్తిపెట్టినా 'జై తెలుగుదేశం' నినాదం తప్ప వేరే మాట వినిపించని గొంతుక ఉండే కార్యకర్తలు ఉన్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశమని కొనియాడారు. పేదల సంక్షేమానికి నాంది పలికిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడిన చంద్రబాబు తెలుగువారు ఉన్నంతవరకు పార్టీ ఉంటుందని ఉద్ఘాటించారు.

**వాళ్లంతా కాలగర్భంలో కలిసిపోయారు:** తెలుగుదేశం వారసత్వాన్ని భావితరాలకు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. తెలుగువారు ఉన్నంతవరకూ టీడీపీ శాశ్వతంగా ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీకి మనమంతా వారసులమే కానీ పెత్తందారులం కాదన్నారు. టీడీపీని లేకుండా చేస్తామన్న వాళ్లు కాలగర్భంలో కలిసిపోయారని అన్నారు. కార్యకర్తలు కేవలం కాగితాలు ఇస్తే పదవులు రావని, క్షేత్రస్థాయిలో పని చేయాల్సిందేనని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీకి మనమంతా వారసులమే కానీ పెత్తందారులం కాదన్నారు. పార్టీనే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి సీఎం చంద్రబాబు పాదాభివందనం తెలిపారు. ప‌శంసించారు. భావితరాల భవిష్యత్తుకు అండగా నిలిచే పాలసీలు తెచ్చిన జెండా మన పసుపు జెండా అని చంద్రబాబు తెలిపారు. ప్రతీ కులానికి న్యాయం చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమేనని తెలుగుదేశం అధినేత చంద్రబాబు స్పష్టంచేశారు. రాజకీయాల్లో ఎప్పుడూ లేని సంస్కృతి గత 5 ఏళ్లలో చూశామన్నారు. ఆస్తుల విధ్వంసం జరిగినా, రాజకీయ హత్యలు చేసినా, ఆర్థిక మూలాలు దెబ్బతీసినా కార్యకర్తలు ధైర్యంగా ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. మంచికి మంచిగా ఉండే మనం, తప్పు చేసి తప్పించుకోవాలనుకునే వారిని మాత్రం ఉపేక్షించమని చంద్రబాబు హెచ్చరించారు. చెడును శిక్షించకపోతే మంచిని కాపాడలేమని అన్నారు. కార్యకర్తలు హుషారుగా ఉంటే తెలుగుదేశం పార్టీకి తిరుగేలేదని తెలిపారు. కార్యకర్తల్లో హుషారు తగ్గినప్పుడే విపక్షం పుంజుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రతీ తెలుగుదేశం కార్యకర్తకు తప్పనిసరిగా గుర్తింపు ఇస్తామన్నారు. ప్రజల చుట్టూ తిరిగే కార్యకర్తలకు, >>2

# మండుతున్న ఎండలు

## 35 మండలాల్లో తీవ్ర వడగాల్పులు

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ఎండలు మండుతున్నాయి. శనివారం ఏపీ వ్యాప్తంగా 35 మండలాల్లో తీవ్రస్థాయి వడగాల్పులు, 233 చోట్ల వడగాలులు వీచాయని రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ తెలిపింది. శ్రీకాకుళం జిల్లాలో 6 మండలాలు, విజయనగరం9, పార్వతీపురం మన్యం 12, అల్లూరి సీతరామరాజు3, కాకినాడ3, తూర్పుగోదావరిలో2 మండలాల్లో తీవ్ర వడగాలులు వీచినట్లుపేర్కొంది. శ్రీకాకుళం జిల్లాలో 19, విజయనగరం16, పార్వతీపురం మన్యం2, అల్లూరి సీతారామరాజు8, విశాఖపట్నం3, అనకాపల్లి16, కాకినాడ15, కోనసీమ12, తూర్పుగోదావరి 17, పశ్చిమగోదావరి10, ఏలూరు17, కృష్ణా 15, ఎన్టీఆర్12, గుంటూరు17, బాపట్ల8, పల్నాడు24, ప్రకాశం9, నెల్లూరు1, తిరుపతి2 మండలాల్లో మొత్తంగా 223 మండలాల్లో హీట్ వేవ్స్ వీస్తాయని వివరించింది. ఇక ఆదివారం నాడు 85 మండలాల్లో హీట్ వేవ్స్ ప్రభావం >>2

# మృతులు 1700 పైనే..

మయన్మార్‌లో మళ్లీ కంపించిన భూమి

శిథిలమైన పలు అంతస్తుల భవనాలు, బీటలు వారిన రోడ్లు

కొనసాగుతున్న సహాయక చర్యలు



మయన్మార్‌లో శిథిలాలను తొలగిస్తున్న దృశ్యం

**బ్యాంకాక్, మార్చి 29:** రెండుదేశాలను అతలాకుతలంచేసిన భూకంపాలు మరోసారి మైన్మార్‌లోప్రకంపనలు సంభవించాయి. ఈ పెను విపత్తులోమృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతూ పోతోంది. రెండుదేశాల్లోను మృతుల సంఖ్య 1700 దాటేసింది. ఒక్కమైన్మార్‌లోనే 1002 మంది మరణించి ఉంటారని జుంటా మిలిటరీ అధికారులు చెపుతున్నారు. మరో 3400 మంది గాయపడ్డారని చెపుతున్నారు. బ్యాంకాక్‌లో పదిమంది మరణించగా ఓ భారీ భవంతికూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణరంగ కార్మికులు గల్లంతయ్యారు. ఈ విపత్తుకారణంగా మృతుల సంఖ్య 10వేలు దాటే అవకాశం ఉన్నట్లు అమెరికాఏజెన్సీ ఒకటి ఇప్పటికే హెచ్చరించింది. కాగా మైన్మార్‌లో శుక్రవారం అర్థరాత్రి దాటిన తర్వాత మరోసారి భూమి కంపించింది. రిక్టర్‌స్కేలుపై 4.2 తీవ్రతతో భూమి కంపించిందని అధికారులు వెల్లడించారు. భూకంప ప్రభావితప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

కాగా శనివారం కూడా భూమి కంపించిందని చెపుతున్నారు. ఉదయం 11.53 గంటలకు 4.3తీవ్రతతోభూమి కంపించింది. మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత 3.8 తీవ్రతతో ఒకసారి తాజాగా 2.50 గంటల సమయంలో 4.7 తీవ్రతతో మరోసారి ప్రకంపనలు వచ్చినట్లు భారత్‌లోని సీస్మాలజీ కేంద్రం ప్రకటించింది. కాగా రెండుదేశాలను ఆదుకునేందుకు అంతర్జాతీయ సమాజం ముందుకు వచ్చింది. భూగర్భంలో విస్తరించిన ప్రమాదకర ఫలకాల వల్లనే ఈభూకంపాలు సంభవిస్తున్నాయి.

**80మంది ఎన్టీఆర్ఎఫ్ సిబ్బందిని పంపిన భారత్**

**న్యూఢిల్లీ, మార్చి 29:** భారీ భూకంపాలతో మయన్మార్, థాయ్‌లాండ్‌లు వణికిపోతున్నాయి. అక్కడి ప్రజల జీవన విధానం అస్తవ్యస్తంగా మారింది. ఇప్పటివరకు మయన్మార్‌లో 1000మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ప్రకృతి విపత్తుతో అల్లాడిపోతున్న ఆ దేశానికి సాయం చేసేందుకు మరోసారి భారత్ ముందుకొచ్చింది. 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని అక్కడికి పంపనుంది. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు వెల్లడించారు. మయన్మార్‌కు సాయం అందించేందుకు భారత్ సిద్ధమైంది. ఈ విషయంపై సమావేశమై చర్చించాం. సహాయక చర్యల్లో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. మరికొన్ని గంటల్లో 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది అక్కడికి బయలుదేరనున్నారు అని సీనియర్ అధికారి ఒకరు మీడియాకు >>2

## రెడ్‌బుక్ పేరు వింటేనే

# కొందరికి గుండెపోటు

## టిడిపి ఆవిర్భావ సభలో మంత్రి లోకేష్

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయాల్లో రికార్డులు సృష్టించాలన్నా, ఆ రికార్డులు బద్దలు కొట్టాలన్నా అది కేవలం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఏపీ విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ అన్నారు. మూడు అక్షరాలు తెలుగువారి ఆత్మగౌరవం కోసం తొడగొట్టాయి. అవి తెలుగు ప్రజల గుండె చప్పుడుగా మారాయి. ఆయనే విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ ఎన్. టీ.ఆర్ అన్నారు. కేంద్రప్రభుత్వాలు శాసించే అవకాశాలు వచ్చినా రాష్ట్ర ప్రయోజనాల మేరకు పని చేశామన్నారు. తెలుగుదేశం పార్టీ జెండా పీకేస్తారని ఎంతో మంది అన్నారు. అలాంటివాళ్లు ఈ రోజు అడ్రస్ లేకుండా పోవడం మనం చూస్తున్నాం. క్లైమోర్‌మైన్‌కే భయపడం ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. వేడుకలకు పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు, మంత్రి నారా >>2



టీడీపీ ఆవిర్భావ సభలో ప్రసంగిస్తున్న మంత్రి నారా లోకేష్






## పోలీసు కస్టడీకి వల్లభనేని

**విజయవాడ మార్చి 29 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లాలోని ఆత్కూరు భూ కబ్జా కేసులో వైకాంగ్రెస్‌పార్టీ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు ఒకరోజు కస్టడీకి తీసుకున్నారు. వైద్య పరీక్షల అనంతరం ఆయన్ను కంకిపాడు పీఎస్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించి ఆయనను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. వైకాపా నేత వల్లభనేని వంశీని గన్నవరం కోర్టు శుక్రవారం ఒక రోజు పోలీస్ కస్టడీకి అనుమతించింది. ఆత్కూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ భూ వివాదానికి సంబంధించి శ్రీధర్‌రెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదుతో ఉంగుటూరు పోలీస్‌స్టేషన్‌లో వంశీపై కేసు నమోదైంది. గన్నవరం తెదేపా కార్యాలయంపై దాడి కేసులో ప్రస్తుతం వంశీ విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.



## అమరావతిలో ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేసేందుకు టెండర్లు

**రాజంపేట అర్బన్, మార్చి 29 ప్రభాతవార్త:** నూతన తెలుగు సంవత్సరం విశ్వావసు ఉగాది శుభవేళ కూటమి >>2

## మరో భారీ ఎన్‌కౌంటర్

# 17మంది మావోయిస్టులు హతం

మృతుల్లో ఎస్‌జడ్‌సి సభ్యుడు జగదీష్

ఇద్దరు జవాన్లకు గాయాలు

కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్



మావోయిస్టులనుంచి స్వాధీనం చేసుకొన్న ఆయుధాలు

**చర్ల, మార్చి 29 ప్రభాతవార్త:** దండకారణ్యంలో ( అడవి) లో ఆకు రాలే కాలం అన్నలకు కష్టం కాలం ఈ వేసవి నాలుగు నెలల వ్యవధిలో ఉద్యమంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇంతటి దారుణ పరిస్థితిలో తలదాచుకోవడం సవాళ్లతో కూడిన అంశం ఇటువంటి క్లిష్టి సమయంలో మావోయిస్టుల ఏరివేత సునాయసంగా సాందించ వచ్చని కేంద్రం ప్రభుత్వం మరింత దూకుడు ప్రదర్శిస్తుంది. కేంద్ర చత్తీస్‌గఢ్ రాష్ట్ర ఇంటిలిజెన్సీ వర్గాల సూచనలకు అనుగుణంగా భద్రతా బలగాలు అడవులను జల్లెడ పడుతున్నావు. ఈ క్రమంలో వరస ఎన్‌కౌంటర్లు జరుగుతున్నారు. చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా కెరల్ పాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోగుండ గొండ సమీపంలోని ఉప్పంపల్లి అటవి ప్రాంతంలో మావోయిస్టులే లక్షంగా చేసుకొని సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలు నక్సల్స్ స్థావరం కాల్పులు జరిపారు. భద్రతా బలగాలు జరిపిన కాల్పులకు మావోలు సైతం ఎదరుకాల్పులకు దిగారు. ఈ ఎదురు కాల్పుల్లో 17 మంది మావోయిస్టులు మృతిచెందగా నలుగురు జవాన్లకు గాయాలైయ్యాయి. మృతిచెందిన మావోయిస్టుల్లో 11 మంది మహిళలు ఉండగా 6గురు పురుషుల ఉన్నారు.

**ముగిసిన జగదీష్ ప్రస్థానం:** మృతుల్లో మావోయిస్టు అగ్రనేత >>2

# త్వరలో విఐపి దర్శనాల వేళల్లో మార్పు!

టిటిడి పాత విధానం అమలుదిశగా అడుగులు

వేసవిసెలవుల్లో బ్రేక్ దర్శనాలు కుదింపు



**తిరుమల, మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఆలయంలో సామాన్యభక్తుల దర్శనాలకు పెద్దపీట వేస్తూ, సంతృప్తికరంగా శ్రీవారి దర్శనం చేయించాలని టిటిడి పాలకమండలి నిర్ణయించింది. ఇందులో భాగంగా ప్రస్తుతం అమలవుతున్న విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని కూడా మార్పుచేసి, మళ్ళీ గతంలో అమలైన పాత విధానాన్ని తీసుకురావాలని ఆలోచన చేశారు. ఇప్పుడు ఉదయం వేళ 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటలవరకు కొన్ని రోజులు, కొన్ని రోజులు ఉదయం 10గంటల నుండి ఏకంగా మధ్యాహ్నం 1గంట వరకు కూడా విఐపి బ్రేక్ దర్శనాలు అమలవుతున్నాయి. ఈ కారణంగా సామాన్యభక్తులు గంటల తరబడి వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో నిరీక్షించడం, క్యూలైన్లలో బారులుతీరడం జరుగుతుంది. భక్తుల నుండి వస్తున్న విజ్ఞప్తులతో సామాన్యభక్తులకు మరింత త్వరితగతిన ,గంటల తరబడి నిరీక్షణ లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో టిటిడి పాలకమండలి విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని మార్పు చేయాలని >>2



మయన్మార్‌లో శిథిలాను తొలగిస్తున్న దృశ్యం

# మృతులు 1700 పైనే..

>> తెలిపారు. కాగా మయన్మార్‌లో 4.2 తీవ్రతతో భూమి కంపించినట్లు అధికారులు వెల్లడించారు. భూకంపం కారణంగా వెయ్యి మందికి పైగా చనిపోయారు. మరో 2 వేల మందికి పైగా ప్రజలు తీవ్రంగా గాయపడ్డారు. ఓ భారీ భవంతి కూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. ఈ విపత్తు కారణంగా మృతుల సంఖ్య 10 వేలు దాటే అవకాశం ఉందని అమెరికా ఏజెన్సీ హెచ్చరించింది. ఈ క్రమంలోనే బాధిత దేశానికి భారత్‌ ఆపన్నహస్తం అందిస్తోంది. ఇప్పటికే 'ఆపరేషన్‌ బ్రహ్మ' కింద మయన్మార్‌కు 15 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు, స్లీపింగ్‌ బ్యాగ్‌లు, జనరేటర్లు ఆహార ప్యాకెట్లను అందించింది. అమెరికా, ఇండోనేషియా, చైనా కూడా అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించాయి. ప్రభావిత దేశాలకు సహాయక సామగ్రి పంపుతున్నామని ఐక్యరాజ్యసమితి జనరల్‌ సెక్రటరీ ఆంటోనియో గుటెరస్‌ వెల్లడించారు.



భారత్‌ నుంచి మయన్మార్‌కు వెళ్లిన ఎన్‌డిఆర్‌ఎఫ్‌ బృందం

# స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లిపోండి

**వాషింగ్టన్‌, మార్చి 29:** క్యాంపస్‌ ఆందోళనల్లో క్రియాశీలకంగా వ్యవహరించిన అమెరికాలోని విదేశీ విద్యార్థులకు అకస్మాత్తుగా విదేశాంగశాఖ హెచ్చరికలు జారీచేసింది. స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లిపోవాలంటూ ఈమెయిల్స్‌ పంపించింది. ఆందోళనల్లో పాల్గొన్నవారికే కాకుండా అక్కడి వ్యవస్థలను జాతి వ్యతిరేక సందేశాలను సామాజిక మాధ్యమాల్లో పోస్టుచేసిన విద్యార్థులను కూడా హెచ్చరించారు. ఈజాబితాలోకొందరు భారతీయ విద్యార్థులు కూడా ఉన్నారు. అమెరికా తీసుకున్న ఈనిర్ణయంతో అక్కడి విద్యార్థులు ఆన్‌లైన్‌లో చురుకుగా ఉండటంవల్లకలిగే పరిణామాలు భావప్రకటనాస్వేచ్ఛ పరిమితులపై ఆందోళన రేకెత్తుతోంది. జాతి వ్యతిరేక ప్రచారంచేస్తున్నవారి సోషల్‌మీడియా ఖాతాలను అమెరికా విదేశాంగశాఖ జల్లెడపడుతోంది. అదేవిధంగా తేలితే ఆ విద్యార్థులకు అమెరికాలోచదువుకునే వీలులేకుండా తక్షణమే వారి వీసాలు రద్దుచేస్తుంది. ఈ విషయమై వారి దేశాలకు పంపించేయొచ్చని సమాచారం. అమెరికా విదేశాంగశాఖ, కాన్సులేట్‌ అధికారులు సమావేశంలోనే ఈనిర్ణయం తీసుకున్నట్లు అక్కడి మీడియా వర్గాలు ప్రచురించాయి. బ్యూరో ఆఫ్‌ కాన్సులర్‌ అఫైర్స్‌ వీసాలుండే విద్యార్థులకు విదేశీ విద్యార్థులకు ఈ మెయిల్స్‌ వెళుతున్నాయి. అమెరికా జాతీయ చట్టంలోని సెక్షన్‌ 221 (జి) ప్రకారం మీ వీసా రద్దయింది. ఈమేరకు స్టూడెంట్‌ ఎక్ఛేంజ్‌ విజిటర్‌ప్రోగ్రామ్‌కు బాధ్యత వహించే అధికారులకు సమాచారం పంపించాం. మీ వీసారద్దు అంశం గురించి ఆ కళాశాల యాజమాన్యానికి వారు తెలియజేస్తారు అన్నది ఈమెయిల్‌ సారాంశం. సరైన అనుమతిలేకుండా దేశంలో ఉంటే నిర్బంధించడంతోపాటు భవిష్యత్తులో వీసారాకుండాచేస్తామని హెచ్చరిక సందేశంల్లో అమెరికా విదేశాంగశాఖ వెల్లడించింది. వారంతా తమ దేశాలకు వెళ్లేందుకు సిబిపి హోమ్‌యాప్‌ను ఉపయోగించుకోవచ్చని వివరించింది.

# బొగ్గు రవాణాలో ఆల్‌ టైం రికార్డు

## ఒక్క రోజులో 3.25 లక్షల టన్నులు సప్లై

### సింగరేణి సిఎండి బలరామ్‌

**హైదరాబాద్‌, మార్చి 29, ప్రభాతవార్త:** సింగరేణి చరిత్రలో ఆల్‌ టైం రికార్డ్‌ నమోదైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క రోజులోనే 3.25 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసినట్లు సీఎండీ ఎన్‌.బలరామ్‌ వెల్లడించారు. ఈ నెల 28వ తేదీన ఒకే రోజు మూడు షిఫ్టులలో కలిపి సింగరేణి మొత్తం మీద 3,25,243 టన్నుల బొగ్గును వినియోగదారులకు రవాణా చేసినట్లు వివరించారు. హైదరాబాద్‌ సింగరేణి భవన్‌ నుంచి శనివారం ఉదయం డైరెక్టర్లు, అన్ని ఏరియాల జనరల్‌ మేనేజర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీనిలో రైల్వే రేకుల ద్వారా గత ఏడాదితో పోల్చితే అత్యధికంగా బొగ్గు రవాణా చేయటం కూడా మరో ఆల్‌ టైం రికార్డే నన్నారు. అందరూ సమష్టిగా కృషి చేయడం వల్లనే ఈ అరుదైన రికార్డు సాధ్యమైందనీ, ఇదే ఒరవడితో వర్షాకాలం వరకు అత్యధిక బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించి తద్వారా విద్యుత్‌ డిమాండ్‌ కు తగినంత బొగ్గును థర్మల్‌ విద్యుత్‌ కేంద్రాలకు సరఫరా చేయాలన్నారు. రానున్న మూడు నెలల కాలంలో ఇదే విధంగా పని చేస్తూ వచ్చే ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 76 మిలియన్‌ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధనకు కృషి చేయాలని తెలిపారు. దేశంలో విద్యుత్‌ డిమాండ్‌ గరిష్ట స్థాయికి చేరుతున్నప్పటికీ నిరంతరాయంగా విద్యుత్‌ సరఫరాకు వీలుగా రాష్ట్రంలో పాటు, ఒప్పందం ఉన్న అన్ని థర్మల్‌ విద్యుత్‌ కేంద్రాలకు ప్రణాళికాబద్ధంగా, సరిపడా బొగ్గును సరఫరా చేయగలిగామన్నారు. ఫలితంగా గతంలో ఎన్నడూ లేనంతగా థర్మల్‌ విద్యుత్‌ కేంద్రాల వద్ద 7.24మిలియన్‌ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని గుర్తుచేశారు. రానున్న రోజుల్లోనూ ఇదే విధంగా అన్ని థర్మల్‌ కేంద్రాలకు నిర్విఘ్నంగా బొగ్గు సరఫరా చేయడానికి సమష్టిగా కృషి చేయాలన్నారు. కాగా, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కొత్త గూడెం వెంకటేశ్‌ ఖని (వీకే) ఓపెన్‌ కాస్ట్‌కు పూర్తిస్థాయి పర్యావరణ అనుమతులు లభించాయన్నారు. ఈ మేరకు ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఎన్విరాన్మెంట్‌ అప్రైజల్‌ కమిటీ సమావేశంలో అనుమతులు లభించినట్లు వెల్లడించారు. వీకే ఓపెన్‌ కాస్ట్‌ ను అతి త్వరలో ప్రారంభించబోతున్నామని, అనతి కాలంలోనే రొంపేడు ఓపెన్‌ కాస్టు (ఇల్లందు) గనికి కూడా అనుమతులు రానున్నాయని, కనుక వచ్చే ఏడాది నిర్దేశిత 76 మిలియన్‌ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణరావు, ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, ఈడీ ఎస్‌డి ఎం.సుభాని, జీఎంలు మనోహర్‌,రాజశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

## గుజరాత్‌ టైటాన్స్‌ ఆల్‌రౌండ్‌షో

## 36 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్‌ ఓటమి

**అహ్మదాబాద్‌, మార్చి 29:** ఐపిఎల్‌ 2025 సీజన్‌లో 9వ మ్యాచ్‌లో గుజరాత్‌టైటాన్స్‌ ఆల్‌రౌండ్‌షో చూపించింది. ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 36 పరుగుల తేడాతో విజయం సాధించింది. 197 పరుగుల లక్ష్యఛేదనలో ముంబయి ఆరువికెట్ల నష్టానికి 160 పరుగులు మాత్రమే చేయగలిగింది. ముంబయి బ్యాటర్లలో సూర్యకుమార్‌యాదవ్‌48, తిలక్‌వర్మ 39లు మాత్రమే రాణించారు. గుజరాత్‌ బౌలర్లలో ప్రసిద్‌కృష్ణ రెండు, మహ్మద్‌ సిరాజ్‌రెండు, కగిసోరబాడ, సాయికిశోర్‌లు తలో వికెట్‌తీశారు. టాస్‌ ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన గుజరాత్‌ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లనష్టానికి 196 పరుగులుచేసింది. ఓపెనర్‌ సాయిసుదర్శన్‌ 41 బంతుల్లో 4 ఫోర్లు రెండుసిక్స్‌లతో 63 పరుగులుచేసి అర్ధశతకంతో రాణించాడు. శుభ్‌మన్‌గిల్‌ 27 బంతుల్లో నాలుగుఫోర్లు ఒకసిక్స్‌తో 38 పరుగులుచేస్తే జోస్‌ బట్లర్‌ 24 బంతుల్లో ఐదుఫోర్లు ఒక సిక్స్‌తో 39 పరుగులుచేసి జట్టు విజయానికి దోహదంచేశారు. కగిసో రబాడ ఏడు, సాయికిశోర్‌ ఒకే ఒక్కపరుగుచేసినా నాటౌట్‌గా నిలిచారు. ఈమ్యాచ్‌లో ముంబయి జట్టులోపటిష్టమైన బ్యాటింగ్‌ లైనప్‌ ఉన్నప్పటికీ గుజరాత్‌ బౌలర్ల ధాటికి ఖంగుతిన్నారు. ఈసీజన్‌లోనే ముంబయి వరుసగా రెండో ఓటమిని చవిచూసింది. మరోవైపు గుజరాత్‌ టైటాన్స్‌ ఈసీజన్‌లో బోణీకొట్టింది.

# త్వరలో విఐపి దర్శనాల వేళల్లో మార్పు!

>> చూస్తున్నారు. ఇటీవల జరిగిన టిటిడి పాలకమండలి సమావేశంలోనూ టిటిడి ఛైర్మన్‌ బిఆర్‌నాయుడు ఈ విషయంగా ప్రయోగాత్మకంగా పరిశీలించి ఆ తరువాత పూర్తిస్థాయిలో అమలుచేస్తామని తెలిపారు.ఇప్పుడు ఉగాది పర్వదినం తరువాత తిరుమల ఆలయంలో విఐపి బ్రేక్‌ దర్శనాల సమయంలో మార్పు అమలుచేయనున్నారు. ఇందుకోసం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి కూడా సాఫ్ట్‌వేర్‌లో అప్లికేషన్స్‌ మార్పుచేయాలని ఐటి విభాగాన్ని ఆదేశించారు. ప్రస్తుతం సాధారణరోజుల్లో కూడా ఐదువేలమందివరకు విఐపి బ్రేక్‌ దర్శనాలు చేయిస్తున్నారు. వారాంతంలోనూ ఇదే సంఖ్య ఉండటంతో వేసవిసెలవుల్లో సామాన్యభక్తుల సంఖ్య రెట్టింపయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రానున్న మూడునెలలు కుదించి సామాన్య భక్తులకు ఎక్కువగా దర్శనం చేయించాలని భావిస్తున్నారు. విఐపిలు స్వయంగా వస్తేనే బ్రేక్‌ దర్శనాలు కల్పించాలని, లేకుంటే ఎమ్‌ఎ, ఎమ్‌ఎల్‌ఎ,ఎంఆర్‌ఓ విభాగాల అధికారుల సిఫార్సు లేఖలు మూడునెలలు వరకు తగ్గించాలని చూస్తున్నారు. అంతేగాక వేసవిసెలవులు ముగిసే వరకు వారాంతం శుక్ర,శని,ఆదివారాల్లో విఐపి బ్రేక్‌ పూర్తిగా రద్దుచేయాలని ఆలోచన చేస్తున్నారు. ఏది ఏమైనా వేసవిసెలవులు పూర్తిగా అమలుకాకముందే శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాల్లో విఐపి బ్రేక్‌ దర్శనాల వేళలను మార్పుచేయనున్నారు. తిరుమలలో విఐపి బ్రేక్‌ దర్శనాల వేళలు ప్రోటోకాల్‌ విఐపి దర్శనాలు ఉదయం 5గంటలకు మొదలైతే, శుక్రవారం రోజు 6గంటలకు అనుమతినిస్తున్నారు. విఐపిల సిఫార్సు లేఖల ద్వారా టిక్కెట్లు కలిగిన భక్తులను ఆది,సోమ,మంగళ,బుధ వారాలు ఉదయం 6.30గంటలకు ,గురువారం 7.30గంటల ప్రాంతంలో, శుక్రవారం 8.30గంటలసమయంలో ఇలా అనుమతించనున్నారు. ఇలా వేర్వేరు సమయాలు అమలుకానున్నాయి. ఇప్పుడు విఐపి బ్రేక్‌ దర్శనాల తో సామాన్యభక్తుల సర్వదర్శనాల సమయం మరింత ఆలస్యమవుతోంది. గంటలుగంటలు కంపార్ట్‌ మెంట్లలో, క్యూలైన్లలో వేచివుండే సామాన్యభక్తులు శ్రీవారి దర్శనం ముగించేలోపు అతి అవమానం చెందుతున్నారు. ప్రస్తుతం విఐపి బ్రేక్‌ దర్శనాల వేళలు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు అమలవుతున్నాయి. రానున్న రోజుల్లో విఐపి బ్రేక్‌ దర్శనాల సమయాన్ని ప్రయోగాత్మకంగా ఉదయం 5గంటలకే ప్రారంభించేలా చూడనున్నారు. ఆచరణలో అమలుచేసి ఆ తరువాత పూర్తిస్థాయిలో అమలుచేయనున్నారు.

# మండుతున్న ఎండలు

>> ఉంటుందని అంచనా వేస్తోంది. రాష్ట్రంలో ప్రకాశం జిల్లా కొమరోలు, నంద్యాల, కమలాపురంలో అత్యధికంగా 42.5 డిగ్రీల మేర ఉష్ణోగ్రత రికార్డైంది. ఎస్‌ కోట, అనకాపల్లి, అన్నమయ్య జిల్లా రుద్రవరంలో 42 డిగ్రీలు, కర్నూలు జిల్లా కోసిగి, శ్రీకాకుళం జిల్లా మిళియాపుట్టు, సత్యసాయి జిల్లా తాడిమర్రి, నబ్బవరం, వీరఘట్టంలలో 41 డిగ్రీల చొప్పున నమోదయ్యాయి. అనంతపురం జిల్లా గుంతకల్లు, తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం, తిరుపతి,నెల్లూరు, చిత్తూరు, కృష్ణా జిల్లా మచిలీపట్నం, పలనాడు జిల్లా నరసరావుపేట, ఏలూరు తదితర ప్రాంతాల్లో 40 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు వడగాలులు, తీవ్ర ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జనాలు బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ఇంట్లో ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు లేకుండా ఉండలేని పరిస్థితి నెలకొంది. ఇక ఏప్రిల్‌, మే నెలల్లో మండే సూర్యుడి భగభగలు ఎలాగుంటాయో అంచనాకే తెలియడంలేదు.

## అమరావతిలో ఐకానిక్‌ బ్రిడ్జి నిర్మాణానికి గ్రీన్‌ సిగ్నల్‌

>> ప్రభుత్వం రాష్ట్ర రాజధాని అమరావతికి తలమానికంగా చెబుతున్న ఐకానిక్‌ బ్రిడ్జి నిర్మాణానికి గ్రీన్‌ సిగ్నల్‌ ఇచ్చింది. ఐకానిక్‌ బ్రిడ్జి ఏర్పాటుకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక రూపొందించేందుకు అమరావతి డెవలప్మెంట్‌ కార్పొరేషన్‌ శనివారం టెండర్‌ ఉత్తర్వులు జారీ చేసింది. ఐకానిక్‌ బ్రిడ్జి డిజైన్‌ రూపొందించేందుకు ఏప్రిల్‌ 21 చివరి గడువుగా పేర్కొన్నారు. ఇదే రోజున టెండర్‌ బిడ్లు కూడా ఓపెన్‌ చేస్తారు.సాంకేతిక బిడ్లు తెరిచి గుత్తేదారును ఖరారు చేస్తారు. కృష్ణా నదిపై నిర్మించే ఈ ఐకానిక్‌ బ్రిడ్జితో జాతీయ రహదారి 65 తో కలుపుతారు. అలాగే జాతీయ రహదారిని అమరావతి నిర్మాణంలో భాగంగా ఉత్తరాన (ఎన్‌ 13) వ రహదారికి కనెక్ట్‌ చేస్తారు. ఇప్పటికే అమరావతిలో ఎన్‌13 రహదారికి టెండర్లు కూడా పిలిచారు.దీంతో ఐకానిక్‌ బ్రిడ్జి నిర్మాణానికి కూడా ప్రభుత్వం రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఐకానిక్‌ బ్రిడ్జి కి సంబంధించి ఇప్పటికే పలు ఆకృతులు పలు ప్రముఖ సంస్థలు రూపొందించాయి. ఐకానిక్‌ బ్రిడ్జి నిర్మాణం ప్రాథమిక అంచనా వ్యయం 800 కోట్లుగా తెలుస్తోంది. డిపిఆర్‌ సిద్ధం చేసే ఎంత ఖర్చు అవుతుందనేది తెలియనుంది.

# మున్సిపల్‌ కార్పొరేషన్‌ అధికారులపై చర్యలు

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** మున్సిపల్‌ కార్పొరేషన్‌ నిర్లక్ష్యానికి కమర్షియల్‌ కోర్టు అధికారులు చర్యలకు దిగారు. 13 ఏళ్లుగా బిల్లులు చెల్లించలేదని కాంట్రాక్టర్‌ ఫిర్యాదు మేరకు కమర్షియల్‌ కోర్టు అధికారులు కమిషనర్‌బంగ్లా, డి ఆర్‌ ఆర్‌ స్టేడియంలకు అటాచ్‌ నోటీసులు అంటించారు. ప్రజలందరికీ తెలిసేలా దండోరా వేయించారు. బిల్లులు చెల్లించాలని ఇటీవల కార్పొరేషన్‌ కు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయినా వారు స్పందించకపోవడంతో కోర్టు అధికారులు చర్యలకు తీసుకున్నారు.

## మట్టి పాత్రలు వాడండి

## ఆరోగ్యాన్ని రక్షించుకోండి

### గవర్నర్‌,సిఎం,మంత్రులకు మట్టి పాత్రలను పంపిణీ చేసిన బిసి సంక్షేమ శాఖ

**హైదరాబాద్‌,మార్చి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రజలు మట్టి పాత్రలను వాడి ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ సూచించారు. మట్టిపాత్రలను ఉపయోగించి కుల వృత్తులను కాపాడాలని మంత్రి పిలుపునిచ్చారు. విశ్వావసు నామ ఉగాది పండగ సందర్భంగా శాలివాహన కుమ్మరి సంఘం, బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గవర్నర్‌ జిష్ణుదేవ్‌ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్‌ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతోపాటు మంత్రులు ఇతర ముఖ్య నేతలకు ఉగాది పండగకు ఉపయోగించే కుండ, మట్టి పాత్రలను మంత్రి పంపిణీ చేశారు. మట్టి పాత్రల్లో .. మట్టి కుండా, వాటర్‌ బాటిల్‌, జగ్‌, కప్స్‌ ఉన్నాయి. ప్రతి ఒక్కరూ ఈ ఉగాది నుండి మట్టి పాత్రలను వాడాలని.. ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ.. కుల వృత్తులను ప్రోత్సహించాలని సూచించారు.

**తెలుగు ప్రజలందరికీ విశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలు: మంత్రి పొన్నం ప్రభాకర్‌**

తెలుగు ప్రజలందరికీ విశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలను తెలిపారు బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌. ఈ విశ్వావసు నామ ఉగాది పండగ సందర్భంగా .. అందరికీ శుభం జరగాలని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ఆశీర్వాదం కోరుతున్నానని తెలిపారు. ప్రజా పాలనలో తీసుకున్న అనేక కార్యక్రమాలు ప్రజలకు చేరువ కావాలని ప్రజలకు మంచి జరగాలని భవిష్యత్‌ పునాది ఉగాది పండగ ఉండాలన్నారు. ఉగాది పండగ పూట సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభిస్తున్నామని.. ప్రజా పాలన ప్రభుత్వంలో అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. సంక్షేమము- అభివృద్ధి జోడెద్దుల లాగా కార్యక్రమాలు జరుగుతున్నాయని.. ప్రజలంతా పాడి పంటలతో, సమృద్ధి వర్షాలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజలందరికీ వృత్తి పరంగా, వ్యవహార పరంగా తెలంగాణ రైజింగ్‌ తెలంగాణగా ముందుకు కొనసాగాలని.. ఉగాది పండగ మన అందరికీ శుభం కలగాలని ఈ విశ్వావసు నామ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## రెడ్‌బుక్‌ పేరు వింటేనే

## కొందరికి గుండెపోటు

>> లోకేశ్‌, హోం మంత్రి అనిత హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఎగురవేశారు. ఎన్టీఆర్‌ విగ్రహానికి చంద్రబాబు, నారా లోకేశ్‌, పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నివాళి అర్పించారు.మంత్రి లోకేశ్‌ మాట్లాడుతూ పార్టీలో సంస్కరణలపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ కీలక వ్యాఖ్యలు చేశారు. 3 సార్లు ఒకే పదవిలో ఉన్న వారు ఆ తర్వాత స్థాయికి వెళ్లాలి లేదా బ్రేక్‌ తీసుకోవాలన్నారు. 4 సార్లు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న తన నుంచే ఈ సంస్కరణ ప్రారంభించాలని పార్టీ అధినేత చంద్రబాబుకు ప్రతిపాదించాం.ఎటువంటి పక్షపాతాలకు తావులేకుండా టీడీపీ అధినేత తదుపరి దశకు తీసుకువెళ్లాలన్నారు. ఈ కామెడీ పీస్‌లకు మనం భయపడతామా. నలుగురు ఎమ్మెల్యేలను లాక్కుంటే ప్రతిపక్ష హోదా పోతుందన్న వ్యక్తికి నేడు ఆ స్థానం కూడా దక్కకుండా చేసిన ఘనత మనది. తెలుగుదేశం పార్టీ ఎన్నో ఏళ్ల కొనసాగాలి దాని కోసం యువరక్తం కావాలని మంత్రి నారా లోకేశ్‌ అన్నారు. సీనియర్లు, జూనియర్లకు సమ ప్రాధాన్యం ఇస్తామన్న ఆయన పని చేసే వారికే మాత్రమే ప్రమోషన్లు ఉంటాయని వెల్లడించారు. రెడ్‌ బుక్‌ పేరు వింటనే కొందరికి గుండెపోటు వస్తోందని, ఇంకొందరు బాత్‌ రూమ్‌లో జారిపడుతు న్నారని ఎద్దేవా చేశారు. ఇగోలు, అధికార గర్వం పక్కన పెట్టి అంతా కలిసికట్టుగా పని చేద్దామని శ్రేణులకు లోకేశ్‌ పిలుపునిచ్చారు.

# 17మంది మావోయిస్టులు హతం

>> ఎస్‌ జడ్‌ సిఎం సభ్యుడు జగదీష్‌ అలియాస్‌ బుద్రా శనివారం జరిగిన ఎన్‌ కౌంటర్‌ లో మృతిచెందటంతో ఉద్యమంలో ఆయన ప్రస్థానం నేటితో ముగిసింది.సుక్మా జిల్లా కుకనార్‌ పోలీస్‌ స్టేషన్‌ పరిధిలోని పిట్టేడబ్బా గ్రామానికి చెందిన జగదీష్‌ పార్టీ మధ్యస్థ పనిచేసే వాడిని ప్రస్తుతం దర్భా డివిజన్‌ ఇంచార్జ్‌ పనిచేస్తున్నాడు.ఇతని తలపై ఛత్తీస్‌గఢ్‌ లో 25 లక్షల రివార్డు ఉంది.భద్రతా బలగాలపై జరిగిన పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు.

జీరామ్‌ ఊచకోత కేసులో 2023లో సుక్మా జిల్లాలోని అరన్‌ పూర్‌ లో డిఆర్జీ బలగాలపై దాడి చేసిన ఘటనలో నిందితుడిగా ఉన్నాడని బస్తర్‌ ఐజి సుందర్‌రాజ్‌ ఎస్పీ కిరణ్‌ చావాన్‌ తెలిపారు.నక్సల్‌ జరిపిన కాల్పుల్లో గాయపడిన భద్రతా బలగాలను హుటాహుటిన అంబులెన్స్‌ సాయంతో స్థానికంగా ఉన్న వైద్యశాలకు తరలించి అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం రాయ్‌ పూర్‌ తరలించారు.గాయపడిన జవాన్ల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలిపారు.

**పట్టుబడిన ఆయుధాలు**

నక్సల్స్‌ పై భద్రతా బలగాలు జరిపిన దాడిలో మావోయిస్టు లకు చెందిన ఆయుధాలు లభ్యమయ్యాయి. ఏకే 47, ఇన్సాస్‌ రైఫిల్‌ 303 రైఫిల్‌ రాకెట్‌ లాంఛర్స్‌ బిజిఎల్‌ రైఫిల్‌ పేలుడు సామాగ్రి ఇతర వస్తువులను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.ఈ ఆపరేషన్‌ సుక్మా డిఆర్జీ సిఆర్పీఎఫ్‌ 159బిఎన్‌ కంపెనీ జాయింట్‌ ఆపరేషన్‌ చేపట్టాయి.



శనివారం మంగళగిరిలో టిడిపి పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు

# సంక్షోభాలెదురైనా..ముందుకే

>> కార్యకర్తల చుట్టూ తిరిగే నాయకులకు పార్టీ అండగా ఉంటుందని చంద్రబాబు హామీ ఇచ్చారు. రాష్ట్ర జనాభాను పెంచుకోవాల్సిన అవసరం ఉం దని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. కనీసం ఇద్దరు పిల్లలను తక్కువ కాకుండా దంపతులు ఆలోచన చేయాలని కోరారు. పేదరికం లేని సమాజం కోసం పీ4, మార్గదర్శులుగా కుటుంబం తీసుకొస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. సంపద సృష్టించాలి, ఆ సంపద పేదలకు చేరాలనేదే తన లక్ష్యమన్నారు. అట్టడుగున ఉన్నవారిని సంపన్నులు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేస్తే తెలుగుదేశం పార్టీకి తిరుగు ఉండదని సీఎం చంద్రబాబు శ్రేణులకు సూచించారు. ఆపదలు మలుకు అండగా నిలిచిందని, రైతన్నల కన్నీరు తుడిచి, వెన్నంటే ఉన్న జెండా అని సీఎం కొనియాడారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో రాజకీయానికి అర్థం మార్చిన జెండా, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం తెచ్చిన జెండా అని అన్నారు. భావితరాల భవిష్యత్తుకు అండగా నిలిచే పాలసీలు తెచ్చిన జెండా మన పసుపు జెండా అని చంద్రబాబు కొనియాడారు. దేశంలో మరే రాజకీయ పార్టీ కూడా తెలుగుదేశం స్థాయిలో ప్రజల జీవితాలను ప్రభావితం చేయలేదని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ముందు, ఆ తరువాత అని ప్రతి ఒక్కరు గుర్తించే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ప్రజల జీవితాల్లో ఆ స్థాయి మార్పులు తెచ్చిన ఏకైక పార్టీ తెలుగు దేశమ న్నారు. కోటికి పైగా సభ్యత్వాలతో అసాధారణ రికార్డును సృష్టించి, తెలుగువాడి పౌరుషంలా రెపరెపలాడుతున్న మన తెలుగు దేశం జెండా, ఆ జెండా మోస్తున్న కార్యకర్తలకు, నాయకులకు సెల్యూట్‌ చేస్తూ, చారిత్రాత్మక దినమైన నేటి రోజున ప్రజా సేవకు పునరంకితం అవుతామని సంకల్పం చేశారు. జై తెలుగుదేశం, జోహార్‌ ఎన్టీఆర్‌ అని చంద్రబాబు నినదించారు. ఏప్రిల్‌లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే మేలో తల్లికి వందనం పథకం అమలులోకి తీసుకువస్తామని తెలిపారు. అంతేకాకుండా రేపు మరో చరిత్రకు శ్రీకారం చుట్టబో తున్నామని చెప్పారు. పేదరికం లేని సమాజం కోసం పీ4, మార్గదర్శి బంగారు కుటుంబం తీసుకొస్తున్నామని తెలిపారు. ఏపీని అప్పుల కుప్పగా మార్చి వెళ్లారని మండిపడ్డారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెట్టాలని ఆలోచించాం.. రాష్ట్రం కోసం జనసేన, బీజేపీతో జతకట్టామని తెలిపారు. 93 శాతం స్ట్రయిక్‌ రేట్‌తో అద్భుత విజయం సాధించామని.. నాడు టీడీపీ చేసిన పనులతో ఇప్పుడు తెలంగాణ నెంబర్‌ వన్‌గా ఉందన్నారు. ఐటీ విప్లవాన్ని తీసుకొచ్చింది తెలుగుదేశం పార్టీయే అని చెప్పుకొచ్చారు. 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు చేసిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, చంద్రబాబు నాయుడు పార్టీ ప్రధాన కార్యదర్శి, ఐటీ విద్య శాఖల మంత్రి నారా లోకేష్‌ టీడీపీ కేంద్ర కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యాలయంలో పార్టీ పతాకాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. అనంతరం స్వర్గీయ ఎన్టీఆర్‌ విగ్రహానికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావునివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్ర బాబునాయుడు మాట్లాడుతూ. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం దేదీప్యమానంగా వెలుగుతున్నదంటే అందుకు కారణం కార్యకర్తల తిరుగులేని పోరాటం, నిబద్ధత, త్యాగగుణమేనని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీని అభివృద్ధి చేసి దేశంలో నెంబర్‌ 1గా నిలబెడతానని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే బాధ్యత తనదన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసేవారికి అండగా ఉంటానని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. టీడీపీ ఏపీఅధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు,వర్ల రామయ్య,హోంమంత్రి అనిత, విద్యామంత్రి నారా లోకేశ్‌,కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌,కొనకళ్ల నారాయణ తదితరులుసభలో పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవాలు

### ఆడియో విడుదల చేసిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

### అట్లూరిని ప్రశంసించిన పార్టీ శ్రేణులు

**విశాఖపట్నం, మార్చి 29, ప్రభాత వార్త:** తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం పార్టీ కార్యాలయంలో అట్టహాసంగా జరిగింది. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అట్లూరి నారాయణరావు రూపొందించిన ఆడియో సిడీలను రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అట్లూరి ని పలువురు పార్టీ నాయకులు ప్రశంసలతో



ముంచెత్తారు. పార్టీ ని నాయకుని పైకి ఎదిగిన వారు ఉన్నారు. కానీ పార్టీ అభివృద్ధికి సొంత నిధులు వెచ్చించే వారు అతి కొద్దిమందిలో అట్లూరి అగ్రభాగాన నిలుస్తారని కొనియాడారు. చాలామంది కార్యక్రమాలు జిల్లా స్థాయిలో చేపడతారని, కానీ అట్లూరి మాత్రం పార్టీ కార్యక్రమం ఏదైనా రాష్ట్ర స్థాయిలో చేపడతారని అన్నారు. పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్‌ నుంచి చంద్రబాబు, లోకేష్‌ వరకూ అందరికీ సేవలు అందించిన చరిత్ర అట్లూరి కి ఉంది. నారా లోకేష్‌ చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావడానికి అట్లూరి కృషి చేశారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ ని అంటిపెట్టుకుని ఉండేవారు అతి తక్కువ మంది ఉంటారని, వారిలో అట్లూరి ది ప్రథమ స్థానం అని కొనియాడారు. ఎన్టీఆర్‌ లిటరేచర్‌ కమిటీ కన్వీనర్‌ గా అట్లూరి నారాయణరావు పోషించిన పాత్ర కూడా చిన్నదేమీ కాదని, అందుకే ఆయన అటు నందమూరి కుటుంబానికి ఇటు నారా కుటుంబానికి ఆత్మీయులు కాగలిగారని ప్రశంసించారు.

## వారం - వర్జ్యం

తేది : 30-03-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
పాడ్యమి మ.12.49
రేవతి సా.4.53
వర్జ్యం ఉ.10.14-11.39
దు.సా.4.39-5.28
శుభసమయం : ఉ.8.15-8.50
రాహుకాలం - సా.4.30-6.00

## వారఫలం

**మేషం:** కుటుంబ సభ్యులతో సఖ్యత. ప్రయాణాలు లాభిస్తాయి. కొత్త పనులు చేపడతారు.

**వృషభం:** దూరప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు.ఒక సంఘటన ఆశ్చర్యపరుస్తుంది.ఇంటా బయటా అనుకూలం.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహపరుస్తాయి. ఆరోగ్య సమస్యలు చికాకు పెడతాయి.

**కర్కాటకం:** ఆదాయం పెరుగుతుంది. వ్యవహారాలలో పురోగతి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**సింహం:** కొత్త మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు.

**కన్య:** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**తుల:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సోదరుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు.

**వృశ్చికం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. అనారోగ్యం, ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు:** వాహనయోగం. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది.

**మకరం:** శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** ప్రయాణాలు ముందుకు సాగవు. ఆలోచనలు కలిసి రావు. అనారోగ్యం, ఔషధ సేవనం.

**మీనం:** ఆదాయం కంటే ఖర్చులు అధికంగా ఉంటాయి. ఇంటా బయటా ప్రోత్సాహం. ఇతరుల విషయాలలో జోక్యం వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్‌

# ఉపాధి కూలీల కనీస వేతనం రూ.307

**విజయవాడ మార్చి 29 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులకు హాజరయ్యే కూలీలకు 2025-26 ఆర్థిక సంవత్సరంలో కనీస వేతనం రూ.307 గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024-25 సంవత్సరం కంటే రూ.7 అదనంగా పెంచింది. రాష్ట్రంలో ఏప్రిల్ 1 నుంచి పెంచిన కొత్త వేతనం అమల్లోకి వస్తుందని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఉపాధి పథకంలో కూలీలకు కేంద్రం ఏటా కనీస వేతనం రాష్ట్రాల వారీగా ప్రకటిస్తుంది. ఈ మొత్తాన్ని చేరుకునే కూలీల సంఖ్య వేళ్లపై లెక్కించే పరిస్థితి. 2024-25 లో కనీస వేతనం 300గా ప్రకటించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు సగటున రూ.260 గా ఉంది.

# కరాటం జలాశయంలో ఇద్దరు యువకులు మృతి

**జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త :** కరాటం కృష్ణ మూర్తి జలాశయం కుడి కాలువలో పడి ఇరువురు యువకులు శనివారం మృతి చెందారు. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన కాసర గౌడ వంశీ సుబ్రహ్మణ్యం (25),రామ నారాయణ వంశీకృష్ణ (23) అనే యువకులు స్నానానికి దిగి ప్రమాదవశాత్తు మునిగి పోయారు. సమాచారం తెలుసుకున్న లక్కవరం పోలీసులు యువకుల యొక్క ఆచూకీ తెలుసు కొని కేసు నమోదు చేశారు. సుబ్రహ్మణ్యం మేస్త్రిగా పనిచేస్తుండగా వంశీకృష్ణ ఖాళీగానే ఉంటున్నాడు.కుటుంబాన్ని ఆసరాగా నిలబడే యువకులు చనిపోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరు అయ్యారు.మృతదేహాలను పోస్టుమార్టంకు పంపారు.



# మినీ ట్రక్కు, కారు ఢీ

## - ఇద్దరు మృతి, నలుగురికి గాయాలు

**వరికుంటపాడు (నెల్లూరు), మార్చి 29, ప్రభాతవార్త :** 565 జాతీయ రహదారిపై మినీ ట్రక్కు, కారు కొట్టిన ఘటనలో ఇద్దరు మృతి చెందగా, ఐదుగురికి తీవ్ర గాయాలైన సంఘటన వరికుంటపాడు పోలీసు స్టేషన్ సమీపంలో శనివారం ఉదయం చోటుచేసుకుంది. ఎస్సై రఘునాథ్ తెలిపిన వివరాల మేరకు ప్రకాశం జిల్లా పీసీపల్లి మండలం, బట్టుపల్లి గ్రామానికి చెందిన కుటుంబం, నెల్లూరు జిల్లా కలువాయిలో కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తుండగా, విజయవాడ నుండి కదిరికి బంతిపూల కోసం వెళ్తున్న మినీ ట్రక్కు వరికుంటపాడు పోలీసు స్టేషన్ సమీపంలో ప్రమాదవశాత్తు కారు ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న బట్టే కొండమ్మ(50), బోనం వీరబ్రహ్మం(19) మృతి చెందారు. మిగిలిన 4 మందికి తీవ్ర గాయాలు కాగా 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఉదయగిరి, పామూరు వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# రైల్వే పదోన్నతుల ఎంపికలో అక్రమాలకు చెక్

**గుంతకల్లు రైల్వే,మార్చి 29,ప్రభాతవార్త** భారతీయ రైల్వేలో పనిచేస్తున్న సిబ్బందికి పదోన్నతులు కల్పించే డిపార్ట్‌మెంటల్ పరీక్షల ఎంపికలో అక్రమాలకు చెక్‌పెడుతూ రైల్వేబోర్డు తాజాగా నూతన సంస్కరణలను అమలులోకి తీసుకొచ్చింది. పాత విధానాన్ని స్వస్తిచెప్పి నూతన విధానాన్ని అమలుకు తెచ్చింది. దేశవ్యాప్తంగా రైల్వేలోని అన్ని విభాగాలలో ఇకపై నిర్వహించే డిపార్ట్‌మెంటల్ పదోన్నతుల నియామకాల ఫలితాలను ఆయా రైల్వే జోన్‌లు, ఉత్పత్తి కర్మాగారాలకు చెందిన హెచ్‌ఆర్‌డి ఉన్నతాధికారులు,ఆయా రైల్వే జోన్‌లకు చెందిన ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్‌లు తుది ఫలితాలు వెల్లడించే ముందు పర్సనల్‌గా సంతకం చేసి ఆమోదించాల్సి ఉంటుంది. ఈ మధ్యకాలంలో వివిధ రైల్వేజోన్‌లలోని కొన్ని డివిజన్‌లలో పదోన్నతుల నియామకాల ప్రక్రియలో అవినీతి ఆరోపణలు వస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే. తూర్పు మధ్య రైల్వేజోన్ పరిధిలోని మొగల్ సరాయ్ డివిజన్‌లో సిఎల్ఐల పదోన్నతుల పరీక్షలో అవినీతి, అక్రమాలు జరగడం, బాధ్యులైన ఇద్దరు ఉన్నతాధికారులు, 17మంది లోకో పైలట్లతో సహా 26మందిని సిబిఐ అరెస్టు చేయడంతో, వ్యవహారం కాస్త బట్టబయలు ఆయిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన రైల్వే బోర్డు ఈ ఏడాది మార్చి 4కి ముందు నిర్వహించిన డిపార్ట్‌మెంటల్ పరీక్షలన్నింటిని రద్దు చేసి వాటి నిర్వహణ బాధ్యతలను ఆర్‌ఆర్‌బిల ద్వారా సిబిటి విధానంలో పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. అయితే కార్మిక సంఘాల నుంచి వస్తున్న ఒత్తిడికి తలొగ్గిన రైల్వే బోర్డు దేశవ్యాప్తంగా 17రైల్వే జోన్‌లు,మరో 6ఉత్పత్తి కర్మాగారాలలో పెండింగ్‌లో ఉన్న 266పదోన్నతుల నియామకాల ప్రక్రియను సజావుగా సాగేందుకు ప్రిన్సిపల్ సిపిఓలు అంతిమంగా నిర్ణయం తీసుకొని తది ఫలితాలను తమ స్వీయ సంతకంచేసాకే తదుపరి ప్రక్రియ ముందుకు వెళ్తుంది. ఈ మేరకు ఆయా రైల్వే జోన్‌లో జనరల్ మేనేజర్(పర్సనల్)లకు రైల్వే బోర్డు ఆదేశించింది.



పార్టీ జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్సీ ఎస్‌సివి నాయుడు

# సమాజ సేవే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**శ్రీకాళహస్తి,మార్చి 29 ప్రభాతవార్త** సమాజసేవే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావించిందని మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు అన్నారు.శనివారం ఆయన పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి పూజలు జరిపారు. 1983లో ఎన్‌టిఆర్ రాజకీయాల్లో ప్రభంజనం సృష్టిస్తూ పార్టీని స్థాపించి భారతదేశ రాజకీయ చరిత్రలో సరికొత్త ప్రభంజనం సృష్టించారన్నారు. పార్టీ ఏర్పాటు చేసిన నెలల్లోనే విజయబావుటా ఎగురవేసిన ఘనత ఎన్‌టిఆర్‌ది అన్నారు. మళ్ళీ గత ఏడాది జరిగిన ఎన్నికల్లో రాజకీయ చతురత కల్గిన మేధావి నారాచంద్రబాబు నాయుడు సారధ్యంలో నభూతో అన్నట్లు 175కి 164 స్థానాల్లో విజయం సాధించి రికార్డు సృష్టించారని వివరించారు. ఆది నుంచి తెలుగుదేశం జెండా నిరుపేదలకు అండగా సాగుతుందన్నారు. చంద్రబాబునాయుడు నాయకత్వంలో పార్టీ ప్రజాదరణ పొందుతోందన్నారు. పార్టీకి కార్యకర్తలే వెన్నుముకగా సాగుతుందన్నారు. కూడు,గుడ్డ,గూడు నినాదంతో ప్రజల గుండెల్లో నిలిచిన పార్టీ నేడు యువతకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగిస్తున్నారని వివరించారు. మహోన్నత భావజాలాలు కల్గిన నాయకుడు చంద్రబాబునాయుడు అని నేడు సాంకేతిక పరిజ్ఞానానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తూ చదువుకున్న వారికి ఉపాధి లక్ష్యంగా పరిపాలనను సాగిస్తున్నారని ఆంధ్ర దేశ సర్వతోముఖాభివృద్ధికి పారిశ్రామికీకరణకు ఆయన కంకణం కట్టుకొని పని చేస్తున్నారని వివరించారు. ఇక యువతకు ఆదర్శంగా యువ నాయకుడు నారాలోకేష్ ఆహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఐదేళ్ళు బూజుపట్టించిన విద్యావ్యవస్థను గాడిన పెట్టడానికి ఆయన పడుతున్న శ్రమ ఇంతా అంతా కాదన్నారు. ఇద్దరు నాయకులను ఆదర్శంగా తీసుకొని స్వార్థరహితంగా పార్టీ కోసం సమాజం కోసం పని చేద్దామని ఎస్‌సివి నాయుడు పిలుపు నిచ్చారు.ఎస్‌సివి నాయుడు తో పాటు మరో మాజీ శాసనసభ్యుడు సత్రవాడ మునిరామయ్య, ఎస్‌సివి దిలీప్, నారాయణ యాదవ్, ప్రకాష్ నాయుడు, అంజూరు సుధాకర్, ప్రసాద్‌నాయుడు పాల్గొన్నారు.

# ఢిల్లీలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాలు

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాలను ఆ పార్టీ ఎంపీలు దిల్లీలో ఘనంగా జరుపుకున్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు నివాసంలో నిర్వహించిన వేడుకల్లో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు సహా టీడీపీ ఎంపీలు పాల్గొన్నారు. పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి పరస్పరం తినిపించుకున్నారు. అనంతరం కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు మీడియాతో మాట్లాడుతూ ఖిఖిఎన్టీఆర్ స్ఫూర్తి, చంద్రబాబు దార్శనికత, లోకేశ్ పట్టుదల, కార్యకర్తల కష్టం వల్ల టీడీపీ దేశంలోనే కీలకపాత్ర పోషించే స్థితికి చేరింది. ఎలాంటి కష్టాలు వచ్చినా టీడీపీ తట్టుకొని నిలబడింది. చంద్రబాబు నాయకత్వంలో కలిసికట్టుగా ముందుకెళ్తున్నాం. బడుగు, బలహీన వర్గాలను ఆదుకుంటున్న పార్టీ తెలుగుదేశం. తెలుగుదేశం పార్టీ మాకు కన్నతల్లి వంటిది. ఎన్నో సవాళ్లు, కష్టాలను అధిగమిస్తూ ముందుకెళ్తున్నాం. దేశ రాజకీయాల్లోనే టీడీపీ కీలకపాత్ర పోషిస్తోంది. తెలుగువాళ్లు ఎక్కడున్నా పార్టీ అక్కున చేర్చుకుంటోంది. విజన్ 2047 స్వర్ణాంధ్రతో కొత్త అభివృద్ధికి నాంది పలుకుతున్నాం. 9 నెలల కాలంలో రాష్ట్రానికి కేంద్రం సహకారం అందిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలు కొత్త వెలుగు చూస్తున్నారు. కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటాం. కార్యకర్తలే పార్టీని నడిపించే రథసారథుల అని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు.

# మచిలీపట్నం-ధర్మవరం ఎక్స్‌ప్రెస్ అనంతపురం వరకే

**గుంతకల్లు రైల్వే,మార్చి 29,ప్రభాతవార్త** సీమాంధ్రలో మచిలీపట్నం-ధర్మవరం- మచిలీ పట్నం మధ్య తిరిగే ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ వరకు అనంతపురం-మచిలీపట్నం-అనంతపురం మధ్య మాత్రమే నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లోని ధర్మవరం రైల్వే స్టేషన్‌లో 5వ నెంబర్ ప్లాట్‌ఫామ్‌లో జరుగుతున్న మౌలిక సదుపాయాల కల్పన పనుల కారణంగా మచిలీపట్నం నుంచి ధర్మవరం వెళ్లే నెంబర్ 17215ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 31నుంచి ఏప్రిల్ 30వరకు అలాగే ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17216ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 1నుంచి మే 1వరకు మచిలీ పట్నం-అనంతపురం-మచిలీపట్నం మధ్య మాత్రమే నడుపుతున్నట్లు తెలిపారు.

# పరివారదేవతలకు అభిషేకాలు, శనీశ్వరునికి విశేషాభిషేకాలు

**శ్రీకాళహస్తి, మార్చి 29 ప్రభాతవార్త** శనిగ్రహం కుంభరాశి నుంచి మీనరాశికి ప్రవేశించే సందర్భంగా ఉత్తర భాద్ర నక్షత్రముతో కూడిన శనివారం మరియు అమావాస్య అయినందువల్ల శనీశ్వరునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభిషేక టిక్కెట్లు ఒక్కొక్కటి రూ.300లు తెలిపారు. ఉభిషేకాలు ఉదయం 10 మరియు సాయంత్రం 5గంటలకు నిర్వహించారు. కిట కిట లాడిన శనీశ్వరాలయం ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాక శనివారం సందర్భంగా శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు, అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహు కేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసాక ఒక్క సారిగా శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయు లింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్య భక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది.



# మున్సిపల్ ఉపాధ్యాయుల దీర్ఘకాల సమస్యలను పరిష్కరించాలి

## - విద్యాకమీషనర్‌కు 17న జరిగే ధర్నా నోటీసు అందించిన పిఎంటిఎఫ్

**గుంటూరు విద్య,మార్చి 29,ప్రభాతవార్త :** మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై ప్రత్యక్ష పోరాటానికి సిద్ధపడుతూ శనివారం విద్యాశాఖ కమీషనర్ కి ప్రొగ్రెసివ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పిఎంటిఎఫ్) రాష్ట్ర నాయకత్వం విద్యాశాఖ కమీషనర్‌కు ధర్నా నోటీసును అందజేశారు.ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ పరిధిలో ఉన్న మున్సిపల్ ఉపాధ్యాయుల న్యాయబద్దమైన సమస్యలను ఎన్నో సంవత్సరాలుగా ఎన్నో ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ ప్రభుత్వం సంబంధిత అధికారుల నుండి సరైన స్పందన లేకపోవడంతో న్యాయబద్ధమైన మున్సిపల్ ఉపాధ్యాయుల హక్కుల సాధనకై కమీషనర్ కార్యాలయం, ఆత్మకూరు,విజయవాడ ఎదుట ఏప్రిల్ 17న ధర్నా చేయడానికి ధర్నా నోటీసులను, డిమాండ్‌ల వినతిపత్రాన్ని కమీషనర్‌కు పిఎంటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరావు,సుమంత్‌లు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...1975 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ అమలుచేయాలని,జీవో నెంబర్ 84అమలు జరగాలి,జీవో నెంబర్ 84(24- 06-2022) ప్రకారం మున్సిపల్ ఉపాధ్యాయులకు స్కూల్ ఎడ్యుకేషన్ లోఉన్న అందరూ ఉపాధ్యాయుల మాదిరిగా సమాన పదోన్నతులు మరియు ఇతర సరీ్వసు అవకాశాలు కల్పించాలి. మున్సిపల్ పాఠశాలల అప్ గ్రేడేషన్ అండ్ పోస్టుల మంజూరు చేయాలి, మున్సిపల్ ఉరూ్ధ ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కారం చేయాలి అని కోరారు .మున్సిపల్ పరిధిలోని ఇతర యాజమాన్య పాఠశాలల విలీన ప్రక్రియను పునఃప్రారంభించాలి. మున్సిపల్ ఉపాధ్యాయులకు ప్రదానోపాధ్యాయుల తదుపరి పదోన్నతుల అవకాశాలు కల్పించాలి,మునిసపల్ ఉపాధ్యాయులకు అంతర్ జిల్లా బదిలీలను అమలు చేయాలి, పదోన్నతులల్లో 70:30 నిష్పత్తిని పాటించాలి, మున్సిపల్ టీచర్లకు ఏంఈవో -2 పదోన్నతులు కల్పించాలని కమిషనర్‌ను వినతిపత్రం ద్వారా కోరారు.జిపిఎఫ్ ఖాతాలను ప్రారంభించాలి,వర్క్ అడ్జస్టెమెంట్ పేరుతో మున్సిపల్ టీచర్లను అన్యాయంగా ఇతర యాజమాన్యాలకు వైస్ వెర్సా బదిలీ చేయడాన్ని నిలిపివేయాలని కోరారు.మంత్రులకు ఉన్నతాధి కారులకు గతంలో వినతిపత్రాలు సమస్యల పరిష్కారం పై ఇచ్చామని రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు.



ధర్నాకు సంబంధించి నోటీసును రాష్ట్రపాఠశాల విద్యాశాఖ కమీషనర్‌కు అందజేస్తున్న ప్రొగ్రెసివ్ మున్సిపల్ టీచర్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షు

# 86మందికి కళారత్న,116 మంది ఉగాది పురస్కారాలుననేడు విజయవాడలో ప్రదానం

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం ఆరేళ్ళ తరువాత ఉగాది పురస్కారాలను ప్రకటించింది.2018లో ఏపీ ప్రభుత్వం ఉగాది పురస్కారాలను అందజేసింది.తరువాత సంవత్సరం నుంచి ఈ పురస్కారాలు ఇవ్వలేదు.ఈ పర్యాయం ఉగాది పురస్కారాలు ప్రకటించడంతో పలువురు కవులు,కళాకారులు,చిత్రకారులు,పాత్రికేయులు ఈ అవార్డులపట్ల ఆసక్తి చూపారు.దీనికి తోడుగా సృజనాత్మక,సంస్కృతిక శాఖ గతంలో ఉగాది పురస్కారాలు ఇచ్చిన వారికి ఈ ఏడాది ఇవ్వమని ప్రకటించడంతో పలువురిలో ఈ అవార్డులపై ఆసక్తి పెరిగింది.అయితే ఈ ఎంపిక కమిటీ ఈ నిబంధనను పాటించలేదు.వరుసగా రెండు నుంచి నాలుగు పర్యాయాలు ఈ పురస్కారాలను అందుకున్న వారికే ఇచ్చారు. అయినప్పటికి ఆరేళ్ళ తరువాత పురస్కారాలు ప్రకటించడం సంతోషం కలిగిస్తోందని పలు వ్యాఖ్యానిస్తున్నారు.కళరత్న అవార్డులు పొందిన వారిలో డాక్టర్ కృత్తివెంటి శ్రీనివాసరావు, ఆచార్య శలకా రఘునంద,గుత్తికొండ సుబ్బారావు, నశీర్ అహ్మద్,దాట్ల దేవానంద రాజు,రాగినేని సత్య నారాయణ(రసరాజు)జెఎస్ మూర్తి,ఆముదాల మురళీ,డాక్టర్ వీఆర్ రసని,బోయి హైమవతి, నందివెలుగు ముకంతేశ్వరరావు, మెండపు ప్రసాద్, ఎస్వీరామారావు. డాక్టర్ కంపెల్ల రవిచంద్రన్,డాక్టర్ ఓటేటి పార్వతీశం,మన్నె శ్రీనివాసరావు,బొర్ర గోవర్ధన్, బివి పద్మనాభం, పోపూరి గౌరీనాథ్, డాక్టర్ ద్వారం లక్ష్మి,డాక్టర్: సాదుల మునిరత్నం, పారుపల్లి శ్రీరంగనాథ్, ప్రొపెసర్ కె,సరస్వతి, పాలగుమ్మి రాజగోపాల్, మల్లాది బ్రదర్స్, కుమార సూర్యనారాయణ, పసుమర్తి వెంకటేశ్వరశర్మ, పార్వతి రామచంద్రన్,పిల్లా ఉమా మహేశ్వరపాత్రుడు, డాక్టర్ ఖాజా వెంకట సుబ్రహ్మణ్యం,.శ్రీమతి సాయి సౌజన్య శ్రీనివాస్,,డాక్టర్ ఎస్, ఉషారాణి, వి.మాధవ్ రావు, సుంకర చలపతిరావు, విజయకుమార్ సోమంచి, టీవీ రావు, కాటూరి వెంకటేశ్వరరావు, దోర్నాల హరిబాబు, కావూరి సత్యనారాయణ, పట్టి ఓబులయ్య,సింగంశెట్టు ఆరుణకుమారి తదితర 86 మందికి కళారత్నను ప్రకటించారు. 116మంది ఉగాది పురస్కారాలు ప్రకటించారు. విజయవాడ శ్రీతుమ్మలపల్లి శ్రీక్షేత్రయ్య కళాక్షేత్రంలో ఈ నెల30 మంత్రి కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో ఉత్సవాల్లో సీఎం అందజేస్తారు.

# రాష్ట్రంలో అరాచక పాలన

## - ఉమ్మడి జిల్లాల వైఎస్సార్సీ అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి

**చిత్తూరు, మార్చి 29 ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అరాచక పాలన సాగుతున్నదని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమాన కరుణాకర్‌రెడ్డి ఆరోపించారు. చిత్తూరులో అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు, మద్దతుదారులు వైకాపా నాయకులు మురళీరెడ్డి ఇంటిపై శుక్రవారం రాత్రి దాడి చేసి తీవ్రంగా గాయపరచడంతో మురళీరెడ్డిని పరామర్శించడానికి శనివారం వచ్చిన భూమన కరుణాకర్‌రెడ్డి తెలుగుదేశం ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతున్నదని, అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందన్నారు. జిల్లా కేంద్రం చిత్తూరులో ఇంత జరుగుతున్నప్పటికీ పోలీసులు మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని, దాడి చేసిన వారిని వదలిపెట్టి దాడిలో గాయపడ్డ బాధితులపై కేసులు నమోదు చేస్తున్నారని ధ్వజమెత్తారు. క్రిమినల్ కేసులను 48 గంటల్లో పరిష్కరిస్తున్నామని గొప్పలు చెప్పుకునే పోలీసులు ప్రస్తుతం సిసి కెమెరా ఫుటేజ్‌ల ఆధారంగా దాడి చేసిన వారిని సత్వరం పట్టుకుని అరెస్టు చేయవచ్చునని, అయితే పోలీసులు ఆ పని మాత్రం చేయరన్నారు. శుక్రవారం రాత్రి పోలీసులు వున్న సమయంలోనే అధికార పార్టీకి చెందిన వ్యక్తులు వచ్చి మురళీరెడ్డిపై దాడి చేశారని, వారిని పోలీసులే దాడి అనంతరం అక్కడి నుండి సాగనంపారన్నారు. బాధితులపై కేసులు నమోదు చేయడంను నిరసిస్తూ ప్రజాక్షేత్రంలో పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# నడిరోడ్డుపై చెలరేగిన మంటలు

## - ఆక్సిజన్ ట్యాంకర్‌ను ఢీకొన్న లారీ

**బంగారుపాళ్యం, మార్చి 29 ప్రభాతవార్త:** చెన్నై-బెంగళూరు జాతీయ రహదారి కెజి సత్రం సమీపంలో శనివారం జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో రహదారిపై మంటలు ఎగిసిపడ్డాయి. ముందు వెళ్తున్న ఆక్సిజన్ ట్యాంకర్‌ను అతి వేగంగా లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆక్సిజన్ ట్యాంకర్ నుండి ఆక్సిజన్ వాయువు లీక్ కావడంతో మంటలు చెలరేగాయి. లారీలో వెళ్తున్న కొత్త ఆటోలు రోడ్డుపై పడ్డాయి. సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కత్తి శ్రీనివాసులు వెల్లడించిన వివరాల మేరకు మహారాష్ట్ర బారామతి నుండి తమిళనాడు కాంచీపురంకు నూతనంగా తయారైన ఆటోలను వెళ్తున్న లారీ ముందు వెళ్తున్న ఆక్సిజన్ సిలెండర్ల ట్యాంకర్‌ను అతివేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో బారామతికి చెందిన లారీ డ్రైవర్ జావేద్ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన జావేద్‌ను చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ అతివేగంగా ఆక్సిజన్ సిలెండర్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో గ్యాస్ లీక్ అయి రహదారిపై మంటలు చెలరేగాయి. చిత్తూరు నుండి అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలం చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ మేరకు ఇన్స్‌పెక్టర్ కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

# సీమాంధ్ర మీదుగా నర్సాపూర్, అరిసికెర మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,మార్చి 29,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సీమాంధ్ర మీదుగా నర్సాపూర్-అరిసికెర-నర్సాపూర్ మధ్య వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నర్సాపూర్ నుంచి అరిసికెర వెళ్లే నెంబర్ 07201వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 6,13, 20,27, మేనెలలో 4,11,18,25వ తేదీల్లో ప్రతి ఆదివారం నర్సాపూర్ నుంచి చేరుకుంటుంది.


**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)**
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)

**ప్రకటన**

ఆన్‌లైన్ ప్రతిపాదన నం.: FP/AP/ROAD/514574/2024,
తేది: 18/02/2025

**విషయం:** రాజధాని అమరావతి నగరంలోని E13 ట్రంక్ రహదారిని NH16కి అనుసంధానించే రహదారి నిర్మాణం కోసం గుంటూరు డివిజన్‌లోని తాడేపల్లి రిజర్వ్ ఫారెస్ట్ (RF) లోని కంపార్ట్మెంట్ నం.132లో 9.59 హెక్టార్ల అటవీ భూమి మళ్లింపుకు (కొత్త అటవీ భూభాగం: 9.38 హెక్టార్లు, రీ డైవర్షన్‌కు అవసరమైన భూభాగం: 0.21 హెక్టార్లు) సంబంధించి, విజయవాడలోని కమిషనర్, ఎపిసిఆర్‌డిఏ తరఫున ప్రతిపాదన.

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను సమగ్రంగా పరిశీలించిన అనంతరం ప్రాదేశిక అధికృత కమిటీ ఆమోదం ఆధారంగా పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, ప్రాదేశిక కార్యాలయం, చెన్నైకు అనుబంధంగా విజయవాడలోని ఉప కార్యాలయం, 1980 వన సంరక్షణ ఏవం సంవర్ధన్ అధినియం సెక్షన్‌లోని '2 (1)' ప్రకారం, తాడేపల్లి రిజర్వ్ ఫారెస్ట్‌లోని కంపార్ట్మెంట్ నం.132 లో 9.38 హెక్టార్ల అటవీ భూమిని రహదారి నిర్మాణం కోసం మళ్లింపుకు కమిషనర్, ఎపిసిఆర్డిఏ వారికి ప్రాథమిక అనుమతిని (స్టేజ్-1) మంజూరు చేసింది.
ఈ అనుమతి క్రింది నిబంధనలకు లోబడి మంజూరు చేయబడింది:

**1. సాధారణ షరతులు**

| క్ర.సంఖ్య | షరతులు |
|---|---|
| 1.1 | మార్చబడిన అటవీ భూమి యొక్క చట్టపరమైన స్థితిలో ఎటువంటి మార్పు లేదు. |
| 1.2 | ప్రివైలింగ్ రేటు వద్ద నికర ప్రస్తుత విలువ(ఎన్‌పివి) యొక్క చెల్లింపు సమయానికి గౌరవనీయ భారత అత్యున్నత న్యాయస్థానం యొక్క తుదినిర్ణయం ప్రకారం ఒకవేళ నిర్ణయించబడితే ఎన్‌పివి యొక్క అదనపు మొత్తం చెల్లించుటకు వినియోగదారు ఏజెన్సీ అండర్‌టేకింగ్ ఇతపరచాలి. |
| 1.3 | రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అటవీ భూమిలో ఎటువంటి కార్మికుల క్యాంపులు నిర్వహించకూడదు. |
| 1.4 | వినియోగదారు ఏజెన్సీ, సైట్‌లో పనిచేస్తున్న కార్మికులు మరియు సిబ్బందికి ఇంధనం, సాధ్యమైనంత వరకు ప్రత్యామ్నాయ ఇంధనం అందించాలి. తద్వారా సమీప అటవీ ప్రాంతాలకు ఎటువంటి హాని మరియు ఒత్తిడి రాకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. |
| 1.5 | అటవీ భూమి ప్రతిపాదనలలో ఉద్దేశించిన ప్రాజెక్టులో నిర్దేశించినవి మినహా మరే ఇతర ఉద్దేశ్యాలకు ఉపయోగించకూడదు. |
| 1.6 | ప్రతిపాదించిన లేఅవుట్ ప్లాన్ కేంద్ర ప్రభుత్వం యొక్క ముందస్తు ఆమోదం లేకుండా మార్పు చేయకూడదు. |
| 1.7 | మార్పుటకు ప్రతిపాదించబడిన అటవీ భూమి కేంద్ర ప్రభుత్వం యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఏదేని ఇతర ఏజెన్సీ, శాఖ, లేదా వ్యక్తులకు ఎట్టి పరిస్థితులలోనూ బదలాయించకూడదు. |
| 1.8 | అటవీ భూమి పరిసర ప్రాంతాలలో వృక్ష, జంతుజాలమునకు ఎటువంటి నష్టం కలుగకూడదు. |
| 1.9 | వృక్షాలను నరికే పనిని తప్పనిసరి అయినప్పుడే మాత్రమే చేయాలి మరియు రాష్ట్ర అటవీ శాఖ యొక్క పర్యవేక్షణలో మాత్రమే ఆ పని చేయాలి. |
| 1.10 | ఈ అనుమతిలో పేర్కొన్న భూవినియోగపు కాలం, వినియోగదారు ఏజెన్సీకి మంజూరు చేయబడే లీజు వ్యవధి లేదా ప్రాజెక్ట్ యొక్క జీవనకాలం, ఇందులో ఏది తక్కువగా ఉంటుందో, దాని వరకు మాత్రమే పరిమితం అవుతుంది. |
| 1.11 | ప్రాజెక్టు పని చేపట్టుట కొరకు నిర్మాణ మెటీరియల్స్ యొక్క రవాణా కొరకు అటవీ ఏరియా లోపల ఎటువంటి అదనపు లేదా కొత్త మార్గాలను నిర్మించకూడదు. |
| 1.12 | ప్రాజెక్టు కొరకు ఉపయోగించిన మొత్తం అటవీ ఏరియాలో 9.38 హెక్టార్లకు మించకూడదు. |
| 1.13 | సంబంధిత డివిజనల్ అటవీ అధికారి పరిసర ప్రాంతాలలో అటవీ ప్రాంతంలో ఎటువంటి ప్రభావం పడకుండా నిర్ధారించుటకు అవసరమైన తగిన చర్యలు చేపట్టాలి మరియు పర్యవేక్షించాలి. |
| 1.14 | వినియోగదారు ఏజెన్సీ ప్రతి సంవత్సరం మార్చి చివరన రాష్ట్ర ప్రభుత్వం లేదా ప్రాంతీయ కార్యాలయమునకు పైన తెలిపిన షరతులకు సంబంధించి వార్షిక స్వయం సమన్వయ నివేదికను సమర్పించాలి. |
| 1.15 | వినియోగదారు ఏజెన్సీ ప్రాజెక్టుకు వర్తించే విధంగా సమయానికి అమలులో ఉన్న వాటి కొరకు ఏవేని ఏ ప్రాజెక్టునకు చెందిన ఎన్‌జిటి ఉత్తర్వు(లు) మరియు అన్ని చట్టాల యొక్క నిబంధనలు, నియమావళి, రెగ్యులేషన్స్, మార్గదర్శకాలు గౌరవనీయ న్యాయ స్థాన ఉత్తర్వు(లు) యొక్క అన్నింటిని పాటించాలి |
| 1.16 | వర్కింగ్ పర్మిషన్ జారీ చేయుట మరియు అదేవిధముగా మార్పు చేయుటకు ముందు షెడ్యూలు తెగలు మరియు ఇతర సాంప్రదాయ అటవీ నివాసితులు(అటవీ హక్కుల యొక్క గుర్తింపు) చట్టాలు 2006 కింద రాష్ట్ర ప్రభుత్వం హక్కులను పరిష్కరించాలి. |
| 1.17 | పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు యొక్క మంత్రిత్వ శాఖ వారు ఏదేని ఇతర నిబంధనను అదవులు మరియు వన్యప్రాణుల యొక్క సంరక్షణ, ప్రొటెక్షన్ మరియు అభివృద్ధి యొక్క ఆసక్తితో సమయానుకూలముగా నిర్దేశించవచ్చు. |
| 1.18 | వినియోగదారు ఏజెన్సీ అవసరమైతే, 1986లోని పరిసరాల పరిరక్షణ చట్టం ప్రకారం నిర్ణీత విధానంలో అనుమతి పొందాలి. |
| 1.19 | ఏదైనా షరతులు పాటించుటలో ఉల్లంఘునకు వన(సంరక్షణ్ ఏవం సంవర్ధన్) అధినియం, 1980 చట్టం, నియమావళి మరియు సంబంధిత మార్గదర్శకాల ప్రకారం నిర్దేశించిన విధంగా చర్యలు తీసుకోబడును. |

**2. ప్రామాణిక షరతులు**

| క్ర.సంఖ్య | షరతులు |
|---|---|
| 2.1 | రోడ్డు వెడల్పు వెలుపల ఓవర్ బర్డెన్ వేయకూడదు. మట్టి త్రవ్వకాలలో వచ్చే బురద తగిన స్థలాలలో వేయవలెను మరియు ఎట్టి పరిస్థితులలోనూ బురద/ వ్యర్థాలు గుట్టల ఏటవాలులో దిగువన వేయుటకు అనుమతించబడదు. |
| 2.2 | ఏవేని కల్వర్టులు/బ్రిడ్జిల యొక్క నిర్మాణం సహజ స్ట్రీమ్స్/నదులు/కాలువలలో నీటి యొక్క సహజ విధానాలకు అటంకంలేని పద్ధతిలో చేపట్టాలి. వాటర్ లాగింగ్‌నకు పెంపు చేయకూడదు మరియు వన్యప్రాణుల యొక్క కదలికలకు హాని కూడా తలపెట్టకూడదు. |
| 2.3 | వినియోగదారు ఏజెన్సీ రాష్ట్ర అటవీ శాఖ వారితో సంప్రదింపుల మేరకు ప్రాజెక్టు వ్యయంలో సమగ్ర భూసంరక్షణ చర్యలు చేపట్టాలి. |
| 2.4 | వినియోగదారు ఏజెన్సీ స్లోప్ నిలకడగా చేయుటకు అవసరమైన విధంగా రిటైనింగ్ గోడలు, బ్రెస్ట్ వాల్స్ మరియు డ్రైనేజి ఏర్పాటు చేయాలి. |

**3. నిర్దిష్టమైన షరతులు**

| క్ర.సంఖ్య | షరతులు |
|---|---|
| 3.1 | లెటర్ నెం.5- 3/2011 - ఎఫ్‌సి(వాల్యూమ్-I) తేదీ 06/01/2022లో మంత్రిత్వ శాఖ వారిచే జారీ చేయబడిన మార్గదర్శకాల ప్రకారం ఈ ప్రతిపాదన కింద మార్చబడిన అటవీ భూమి యొక్క నికర ప్రస్తుత విలువ(ఎన్‌పివి) ఆన్‌లైన్‌లో బదలాయించాలి. అవసరమైన నిధులు సంబంధిత రాష్ట్రం యొక్క కాంపా(CAMPA) ఖాతాలోకి ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా బదలాయించాలి. |
| 3.2 | వైఎస్ఆర్ కడప జిల్లాలోని సానిసెట్టిపల్లె, ప్లాట్ నెం./కార్పా నెం.1178, 12.14 హెక్టార్ల విస్తీర్ణంలో గుర్తించబడిన అటవీయేతర భూమి కంపన్సేటరీ అఫారెస్టేషన్ కోసం వినియోగించబడునట్లుగా ఆ యొక్క అటవీ సర్వే భూమిని రాష్ట్ర అటవీ శాఖకు బదిలీ చేయబడి మ్యూటేషన్ చేయబడాలి. |
| 3.3 | రాష్ట్ర అటవీ శాఖకు బదిలీ మ్యూటేట్ చేయబడిన అటవీయేతర భూమిని రాష్ట్ర ప్రభుత్వం..భారత అటవీ చట్టం, 1927 యొక్క సెక్షన్ 29 కింద లేదా స్థానిక అటవీ చట్టం యొక్క సంబంధిత సెక్షన్ కింద రక్షిత అటవీ ప్రాంతంగా ప్రకటించాలి. అటవీ భూమిని వినియోగదారు ఏజెన్సీకి రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసే ముందు ఈ ప్రకటన చేయబడాలి. సంబంధిత నోడల్ అధికారి, ఆ అటవీయేతర భూముల ప్రకటన తర్వాత, ఆ ప్రకటనను పరివేశ్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలి. |
| 3.4 | గుర్తించబడిన అటవీయేతర భూమిలో కంపెన్సేటరీ అఫారెస్టేషన్‌ను నిర్వహించి పటిష్టపరిచేందుకు అవసరమైన వ్యయం, ఆమోదించిన కాంపిటెంట్ అథారిటీ పథకం ప్రకారం వినియోగదారుల ఏజెన్సీ నుండి వసూలు చేయబడుతుంది. |
| 3.5 | ప్రత్యామ్నాయ అటవీ సంరక్షణ పథకం ఆమోదించబడిన విధంగా సంబంధిత అటవీ భూమి మళ్లింపునకు ఆదేశాలు జారీ అయిన తేదీ నుండి రెండు సంవత్సరాలలోపు ప్రాజెక్ట్ వ్యయంతో రాష్ట్ర అటవీ శాఖ ద్వారా అమలు చేయబడుతుంది. |
| 3.6 | నిర్దేశిత రహదారి ప్రణాళిక, ఎయిమ్స్ మధ్య మిగిలిన భూభాగంలో ఆక్రమణలను నివారించేందుకు పట్టణ అటవీకరణ ప్రాంతంగా అభివృద్ధి చేసే పనులను రాష్ట్ర అటవీ శాఖ చేపట్టాలి. దీనికి సంబంధించిన ఖర్చును వినియోగదారు ఏజెన్సీ నుండి వసూలు చేయాలి. |
| 3.7 | అటవీ ప్రాణుల సంరక్షణ ప్రణాళికలో అండర్‌పాస్‌లు/ఇతర కట్టడాల వలన, అదేవిధంగా వీటి యొక్క రూపకల్పనను, మౌలిక సదుపాయాల వల్ల అటవీ ప్రాణుల మరణాన్ని నివారించేందుకు 2021 ఫిబ్రవరి 12న వన్యప్రాణి సంరక్షణ శాఖ వారు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం నిర్దేశించబడిన విధానంలో అమలు చేయాలి. ఈ ప్రణాళికను ప్రధాన వన్యప్రాణి సంరక్షణాధికారి ఆమోదించాలి. అటవీ ప్రాణుల సంరక్షణ ప్రణాళికను అమలు చేసే ఖర్చును వినియోగదారు ఏజెన్సీ నుండి వసూలు చేయాలి. |
| 3.8 | ఈ ప్రాజెక్టు క్రింద వినియోగదారు ఏజెన్సీ నుంచి స్వీకరించిన నిధులు అన్నీ ఇ-పోర్టల్ (https://parivesh.nic.in/) ద్వారా మాత్రమే కాంపా (CAMPA) ఫండ్‌కు బదలాయించాలి /జమచేయాలి. |
| 3.9 | మార్పు చేయనున్న అటవీ ఏరియా మరియు సిఏ ఏరియా యొక్క కెఎంఎల్ ఫైల్ అన్ని అవసరమైన వివరాలతో ఇ-గ్రీన్ వాచ్ పోర్టల్‌లో అవసరమైనటువంటి పూర్తి వివరాలతో అప్‌లోడ్ చేయాలి. |
| 3.10 | ప్రభావిత అటవీ ప్రాంతాన్ని సమీక్షించి గుర్తించేందుకు, సంబంధిత అటవీ అధికారి(DFO) నిర్ణయించిన అనువైన దూరంలో, 4 అడుగుల ఎత్తైన సిమెంట్ కాంక్రీట్ స్తంభాలను సంఖ్యలు సూచిస్తూ ఏర్పాటు చేయాలి. దీనికి సంబంధించిన ఖర్చును వినియోగదారు ఏజెన్సీ భరించాలి. |
| 3.11 | రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత ప్రాజెక్టుకై అవసరమైన 0.21 హెక్టార్ల అటవీ భూమి రీ డైవర్షన్ కొరకు ఒక ప్రత్యేక ప్రతిపాదనను సమర్పించాలి. ఈ భూభాగం గతంలో 0.941 హెక్టార్ల అటవీ భూమిగా మళ్లించబడిన భాగంగా ఈఈ, ఆర్&బీ డివిజన్, గుంటూరు కొరకు తాడేపల్లి రిజర్వ్ ఫారెస్ట్ యొక్క కంపార్ట్మెంట్ నం.132లో, NH 16 నుండి ఎయిమ్స్ స్థలానికి రహదారి నిర్మాణానికి మంజూరు చేయబడింది. ఇది MoEF&CC,GoI,RO, చెన్నై F.No. 4-AP B038/2017-CHN/376, తేది 11.06.2024 ప్రకారం, వన సంరక్షణ ఏవం సమవర్దన్ అధినియం, 1980 కింద జారీ చేసిన నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం అమలు చేయాలి. |

పైన పేర్కొన్న నిబంధనలు అమలైనట్లుగా నివేదిక అందిన అనంతరం, ఈ ప్రతిపాదనను 1980 వనం సంరక్షణ ఏవం సంవర్దన్ అధినియం యొక్క విభాగం 2 (1) ప్రకారం తుది అనుమతికి పరిశీలించబడుతుంది. అదనంగా, ఈ ప్రాథమిక అనుమతి ఈ లేఖ జారీ తేదీ నుండి 2 సంవత్సరాల పాటు మాత్రమే చెల్లుబాటుగా ఉంటుందని గమనించాలి. నిర్దేశించిన 2 సంవత్సరాల్లో పై నిబంధనలను పాటించకపోతే, ఈ ప్రాథమిక అనుమతి దానికదే రద్దయినదిగా పరిగణించబడుతుంది.

సం/- కమిషనర్, ఎపిసిఆర్‌డిఏ, విజయవాడ

# విజయవంతంగా సాగిన తెలంగాణ అసెంబ్లీ

**డాక్టర్ వై.నాగేశ్వర్‌రావు**

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈసారి దద్దరిల్లాయి. అధికార, విపక్షాలు అమీతుమీ అన్నట్లుగానే సభ చర్చల్లో పాల్గొన్నాయి. గతం కంటే మరింత ప్రజాస్వామికంగా సభలు జరిగాయి. విపక్షసభ్యులు ఈసారి సభలోనినాదాలతో, ధర్నాలతో హోరెత్తించకుండా సుదీర్ఘ ప్రసంగాలు చేసేందుకే యత్నించారు. గతపదేళ్ల పాలనపై అధికార పక్షసభ్యులు, మంత్రులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తగా, విపక్ష సభ్యులు కాంగ్రెస్ 15 నెలల పాలన తీరుపై విమర్శలు సంధించారు. ఈసారి సిఎం రేవంత్‌రెడ్డి సభలో రాజకీయ ఆసక్తికరమైన, సుదీర్ఘమైన ప్రసంగాలు రెండు, మూడు దళల్లో చేశారు. విపక్షాలు సంధించిన ప్రశ్నలకు ఆయనే స్వయంగా సమాధానాలు చెప్పేందుకు యత్నించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా ఆ అంశాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఉపఎన్నికలు రావనిసభలో సిఎం రేవంత్ రెడ్డి చెప్పడంతో విపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు. మొత్తంగా ఈసారి సభలు ఆసక్తిగానే సాగాయి. ఈనెల 12న ప్రారంభమైన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈసారి 11రోజుల పాటు కొనసాగాయి. మొత్తం 97గంటల పాటు సమావేశాలు జరిగాయి. 16 స్టార్డ్ కశ్చన్లకు మంత్రులు మౌఖికంగా సమాధానం ఇచ్చారు. 27స్టార్ట్ క్వశ్చన్లకు రాత పూర్వక సమాధానాలు ఇచ్చారు. 79 అన్‌స్టార్డ్ క్వశ్చన్లకు సమాధానాలు ఇచ్చారు. 22 మంది సభ్యులు సప్లిమెంటరీ ప్రశ్నలు వేశారు. సభ్యులు 146 ప్రసంగాలు చేశారు. మొత్తం మూడు తీర్మానాలను అసెంబ్లీ ఆమోదించింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న డిలీమిటేషన్ విధానానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. బంజారాలు, లంబాడాల మాతృభాష 'గోర్‌బోలీ'ని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం అమోదింపజేసినందుకు పలువురు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క, సిఎం రేవంత్‌రెడ్డి ఒకరోజు ఢిల్లీ పర్యటనకు వెళ్లినప్పుడు అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు సభను సమన్వయం చేశారు. అసెంబ్లీ కార్యదర్శి డా.వి.నరసింహాచార్యులు ఉభయ సభల నిర్వహణకు సమన్వయం చేశారు. లంబాడా, బంజారాల చిరకాల ఆకాంక్ష ఆయన 'గోర్‌బోలి' భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్రాన్ని కోరుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు సభలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభఏకగ్రీవంగా ఆమోదించింది. అసెంబ్లీ రికార్డుల ప్రకారం సభలో సభ్యులుగా ఇప్పటి వరకు కాంగ్రెస్ సభ్యులు 65 మంది, బిఆర్‌ఎస్ 38మంది, బిజెపి 8మంది, ఎంఐఎం 7 మంది, సిపిఐ ఒకరు ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర మూడవ శాసనసభ 5వ సమావేశాలు సజావుగా జరగడానికి సహకరించిన శాసనసభ సభ్యులకు, రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రతిపక్షాల



సభ్యులకు, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఉద్యోగులు, పోలీసుశాఖ అధికారులు, సిబ్బంది, శాసనసభ అధికారులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు అసెంబ్లీ స్పీకర్‌గడ్డం ప్రసాద్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చర్చలు అర్థవంతంగా జరిగాయని పేర్కొన్నారు. తమ నియోజకవర్గాలలోని సమస్యలను సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. సమావేశాలు ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రతిఫలించాయని సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈసారి అసెంబ్లీలో 38పద్దులపై సంపూర్ణంగా చర్చలు జరిగాయి, ఒక దశలో 5,6సార్లు రాత్రి పొద్దుపోయేవరకు చర్చలు సాగాయి. సభలో మంత్రులు అన్ని పద్దులపై సమాధానాలు ఇచ్చారు. సభ ప్రారంభం రోజు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించారు. తర్వాత రెండు రోజులపాటు గవర్నర్ ప్రసంగంపై చర్చసాగింది. ధన్యవాద తీర్మానంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సమాధానం ఇచ్చారు. తర్వాత 17,18 తేదీలలో ఒక స్థానిక సంస్థల్లో 42శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు, రెండు విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లులపై చర్చ ఆమోదం జరిగాయి. ఇలా మొత్తం 12బిల్లులను ప్రవేశపెట్టగా, అందులో అవయవమార్పిడి చట్టసవరణ బిల్లు కూడా ఆమోదంపొందింది. ఈసారిప్రశ్నోత్తరాలు రెండుసార్లుమాత్రమే ఉన్నప్పటికీ, జీరో అవర్‌లో దాదాపు 270సార్లు సభ్యులు మాట్లాడారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మూడో రోజు (శనివారం) హాట్ హాట్‌గా జరిగింది. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శనివారం చర్చ జరిగింది. రుణమాఫీ, బకాయిల చెల్లింపు తదితర అంశాలపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్‌ఎస్ మధ్య పోటాపోటీగా మాటల యుద్ధం సాగింది. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గవర్నర్ ప్రసంగ తీర్మానంపై సుదర్ఘీంగా సమాధానమిచ్చారు. తదుపరి తెలంగాణ శాసనసభలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సవరణ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. తెలుగు విశ్వవిద్యాలయం ఇక నుంచి సురవరం ప్రతాప్‌రెడ్డి విశ్వవిద్యాలయంగా మారనుంది. ఉభయసభలు ఆమోదించాయి. శాసనమండలి సభ సమావేశాలు 8రోజులపాటు జరగ్గా, అందులో 51గంటల పాటు 9నిమిషాల పాటు కొనసాగింది. సభ్యులు 130సార్లు ప్రసంగించారు. 12బిల్లులను ఆమోదించింది. డిలిమిటేషన్ వ్యతిరేక తీర్మానాన్ని మండలి ఆమోదించింది. రిటైర్డ్ అయిన 8 మంది ఎమ్మెల్సీలకు, మేలో రిటైర్ కాబోయే మరొక ఎమ్మెల్సీకి సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి సన్మానం చేయించారు. తెలంగాణలో చారిత్రాత్మకమైన బిల్లులు ఆమోదం పొందాయి. బీసీలకు మేలు జరిగే బీసీ రిజర్వేషన్లకు సంబంధించి రెండు బిల్లులకు తెలంగాణ శాసనసభ ఆమోదం లభించింది. బీసీలకు 42 రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లులను శాసనసభ, శాసనమండలి ఆమోదించింది. అలాగే, తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లునుసైతం అసెంబ్లీ ఆమోదంతెలిపింది. 1979లో మండల్ కమిషన్ వేశారని, మండల్ కమిషన్‌తోనే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత ప్రారంభమైందని సీఎంఅన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కేంద్రం నుంచి అంగీకారం కోసం పోరాడుతామని, ప్రధాని మోడీని కలిసేందుకు అన్నిపార్టీల నేతలు ముందుకురావాలని పిలుపు నిచ్చారు. దీనికి సంబంధించి ఏప్రిల్ తొలివారంలో అఖిల పక్షాన్ని వెంటతీసుకుని సిఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లే అవకాశం ఉంది. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించేలా అవసరమైన రాజ్యాంగ సవరణ జరిగేలా అందరం కలిసి పోరాడుదామని, పార్లమెంటులో చట్టంకోసం మోదీ, రాహుల్‌గాంధీని కలుద్దామన్నారు. రాష్ట్రంలో మొత్తం జనాభాలో బలహీనవర్గాలకు చెందిన జనాభా 56.36శాతం ఉన్నట్లు పక్కాగా లెక్కతేలిందని తెలియచేశారు. బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం ప్రకటన చేసినప్పటినుండి, కమిషన్‌ఏర్పాటు, మంత్రివర్గం, శాసనసభ ఆమోదంవరకూ జరిగిన ప్రక్రియను వివరిస్తూ దీనికి గుర్తుగా ఫిబ్రవరి 4వ తేదీన సామాజిక న్యాయదినోత్సవం కింద ప్రకటించినట్లు చెప్పారు. పార్లమెంట్‌లో బిసి రిజర్వేషన్లబిల్లు ప్రస్తావనకువచ్చేలాతమ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీని కూడా కలుస్తామన్నారు. రాహుల్‌గాంధీ అప్పాయింట్‌మెంట్ తీసుకోవాల్సిందిగా టిపిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను కోరుతున్నానని, ప్రధాని మోడీ అప్పాయింట్‌మెంట్ ఇప్పించే బాధ్యత తీసుకోవాలని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, బిజెపి సభాపక్ష నాయకుడిని కోరుతున్నట్లు సభలో ప్రకటించారు. కాగా వారం రోజుల క్రితమే ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ప్రధానికి లేఖ రాశారు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్, బిజెపి, ఎంఐఎం, సిపిఐ నాయకులతో ప్రధానిని కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరుతూ లేఖ రాశారు. స్థానికసంస్థలతో పాటు విద్య, ఉద్యోగ రంగాల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు 42శాతానికి పెంచాలని రెండు బిల్లులను ఏకగ్రీవంగా శాసనసభ అమోదించినట్లుగా ప్రధానికి లేఖలోతెలిపారు. ఈనేపథ్యంలో బిల్లులకు కేంద్ర మద్దతు కోరేందుకు అపాయింట్ మెంట్ఇవ్వాలని ఆ లేఖలో ప్రధానిని కోరారు. ఇదిలా ఉండగా, అపాయింట్‌మెంట్ కోసం ప్రధానికి రాసిన లేఖ కాపీలను కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు సిఎం పంపినట్లు సమాచారం. •

డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తీర్మానాన్ని సీఎం రేవంత్‌రెడ్డి సభలో ప్రవేశపెట్టి ఆమోదింప చేయడంతో అసెంబ్లీ సమావేశాలపై జాతీయ దృష్టి పడింది. డీలిమిటేషన్ వల్ల జనాభా తగ్గించిన రాష్ట్రాలు నష్టపోకూడదని సిఎం అన్నారు. ప్రస్తుతం ఉన్నలోక్‌సభ నియోజకవర్గాలనే కొనసాగించాలని చెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాలను 153కుపెంచాలని సూచించారు. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచాలని తెలిపారు. డీలిమిటేషన్ పై కేంద్రం ఇంకానిర్ణయం తీసుకోలేదని కొందరు అంటున్నారని సీఎంరేవంత్ రెడ్డి చెప్పారు. జనాభా నియంత్రణపైకేంద్రం ఆదేశాలను దక్షిణాది రాష్ట్రాలు పాటించాయని గుర్తు చేశారు. ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను నియంత్రించలేదన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు ప్రస్తుతం లోక్‌సభలో 24 శాతం ప్రాతినిధ్యం ఉందని చెప్పుకొచ్చారు. డీలిమిటేషన్‌జరిగితే లోక్ సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 19 శాతానికి పడిపోతుందని ఆందోళన చెందారు. డీలిమిటేషన్ అనేది దక్షిణాది రాష్ట్రాలను లిమిట్‌లో పెట్టడానికే, దీనిపై అందరూ ఒకేమాటపై ఉండాలని సూచించారు. ప్రభుత్వం పెట్టే తీర్మానానికి పార్టీలకు అతీతంగా మద్దతు ఇవ్వాలని వివరించారు. ఏపీ, తెలంగాణ శాసనసభ నియోజకవర్గాలను పెంచాలని పునర్విభజన చట్టంలోఉందన్నారు. జనాభా లెక్కలతర్వాత నియోజక వర్గాలు పెంచుతామని కేంద్రం చెప్పిందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. 2011జనాభా ప్రకారమే సిక్కిం, జమ్ముకశ్మీర్ నియోజక వర్గాలను పెంచారు. రాజకీయ ప్రయోజనం లేకపోవడంతోనే తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ సీట్లు పెంచలేదు. 24శాతం ప్రాతినిధ్యం ఉన్నదక్షిణాదిరాష్ట్రాలు కేంద్రానికి 36శాతం పన్నులుకడుతున్నాయి. ఆర్థిక ప్రయోజనాలను వదులుకున్నా రాజకీయ ప్రయోజనాలను వదులుకోబోం. డీలిమిటేషన్‌పై ఆనాడు వాజపేయి చేసిన తీర్మానానికి బీజేపీ కట్టుబడి ఉందా? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

# కొత్త 'దళ'పతి!

**ఎ.వి.వి ప్రసాద్**

తమిళనాడు

ఇల్లు అలకాలి. ముగ్గులు పెట్టాలి, పండుగరావాలి. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ 'సమరోత్సాహం' చూస్తుంటే ఇల్లు అలకడం పూర్తికాకుండానే పండుగ వచ్చేసినట్లు భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది. తాను జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలనుకోవడంలో తప్పులేదుకానీ, 'విభజన' రేఖలపై నిలబడి ఆ చక్రాన్ని వేలికి ధరించాలనుకోవడంలోనే కొంత 'అత్యాశ' పేరుకు పోయినట్లుగా కూడా కనిపిస్తోంది. తండ్రి, డిఎంకె పార్టీ వ్యవస్థాపక అధినేత కరుణానిధి కంటే తాను ఒక మెట్టుపైన నిలబడాలనే ధోరణి కూడా స్టాలిన్ వ్యవహారశైలిలో ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా యేడాది వ్యవధి ఉంది. పార్లమెంటుకు ఇంకా నాలుగేళ్ల వ్యవధి ఉంది. ఈ పరిస్థితిలో ఇప్పటి నుంచి రంగం సిద్ధం చేసుకోవడం అవసరమని ఆయన భావించి ఉండవచ్చు. త్రిభాషా సూత్రం, నియోజక వర్గాల పునర్విభజన (డీ లిమిటేషన్) అందుకు మెట్లుగా ఆయన భావించి ఉండవచ్చు. అయితే తానొక్కడే యుద్ధంలోకి దిగకుండా తనతోపాటు మొత్తం దక్షిణాదిని, ఉత్తరాదిలో కూడా భావసా రూప్యతగల ఇద్దరు, ముగ్గురిని కలుపుకొని బరిలోకి దిగడంలోనే ఆయన విస్తృత రాజకీయ వ్యూహం ఏమిటో అర్థమవుతోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలకు అది కాంగ్రెస్ కావచ్చు, బిజెపి కావచ్చు. దక్షిణాది రాష్ట్రాలలోని ప్రాంతీయ పార్టీలు ఎంతోకొంత మద్దతు నివ్వడం, ఫలితంగా అప్పటి వాటి డిమాండ్లు కొంత వరకైనా సాధించుకోవడం ఇప్పటి దాకా జరుగుతోంది. బహుశా ఆ కారణంగానే కేంద్రంతో యుద్ధం ప్రకటించే సాహసం దక్షిణాదిలోని ఏ పార్టీ చేయలేకపోతోంది. కానీ ఇప్పుడున్న కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ మినహా ఇతర ఏ రాష్ట్రం నుంచి మద్దతు లేకపోవడంతో దానిని తాను ఉపయోగించుకోవాలని కూడా స్టాలిన్ భావించి ఉండవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు. దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాలలో రెండు చోట్ల కాంగ్రెస్, ఒకచోట డిఎంకె అధికారంలో ఉన్నాయి. ఈ రెండు పార్టీలు పరస్పరం పొత్తు కొనసాగిస్తున్నవే. ఎపిలోని టిడిపి జనసేన కూటమి ఎన్‌డిఎలో భాగస్వామ్య పక్షాలు గనుక అక్కడి నుండి మినహా మిగిలిన నాలుగు రాష్ట్రాల నుంచి సిఎంలు స్టాలిన్ బాటపట్టడంతో ఇప్పుడు అదో పెద్ద కూటమిగా మారినట్లు కనిపిస్తోంది. కొన్ని దశాబ్దాలుగా డిఎంకె పార్టీ హిందీ వ్యతిరేక విధానాన్నే అనుసరిస్తోంది గనుక ఇప్పుడు ఆ వివాదాన్ని తిరిగి లేవనెత్త డంలో ఆశ్చర్యమేమీ లేదు. అయితే ఆ అంశం లో స్టాలిన్ ఒంటరి వాడు కావచ్చు. మిగిలిన రాష్ట్రాలు త్రిభాషా సూత్రాన్ని ఎక్కువ వ్యతిరేకించకపోవడంతో దానిపై 'ఇతరుల' మద్దతు ఆయనక లభించకపోవచ్చు. అందుకే 'డీలిమిటేషన్' జెండాను అందుకొన్నట్లుగా కనిపిస్తోంది. స్టాలిన్ పిలుపుని వ్వగానే మార్చి 22న చెన్నైలో జరిగిన 'మహాసదస్సు'కు నలుగురు సిఎంలు, ఇద్దరు డిప్యూటీ సిఎంలు,



ఎంకె స్టాలిన్

ఏడు రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరై స్టాలిన్‌కు పూర్తి మద్దతు ప్రకటించారు. ఆ వార్త సహజంగానే జాతీయ రాజకీయాల్లో పెను సంచలనం కలిగించింది. అక్కడితో స్టాలిన్ వ్యూహం చాలావరకు ఫలించి నట్లేనని చెప్పాలి. తెలంగాణ అసెంబ్లీలో గత గురువారం (27,మార్చి) చెన్నై చర్చల డీ లిమిటేషన్ తీర్మానాన్ని ప్రతిపాదించి ఆమోదించడంతో మరోమెట్టు ఎక్కినట్లయింది. వెంటనే స్టాలిన్ తన హర్షాన్ని ప్రకటించారు కూడా. లభించిన మద్దతుతో డీలిమిటేషన్‌తోపాటు మరికొన్ని అంశాలు కూడా స్టాలిన్ బృందం తెరపైకి తెచ్చింది. వాటిలో ప్రధానం రాజకీయంగా దక్షిణాదికి తగిన ప్రాధాన్యం లభించాలనీ, లేకుంటే 'దక్షిణాది జెండా' ఎగరేస్తామనీ పరోక్షంగా హెచ్చరించి నట్లయింది. రాజకీయ ప్రాధాన్యమంటే ప్రధాని, లేదా రాష్ట్రపతి పదవుల్లో ఒకటి ఉత్తరాదికి ఉంటే, రెండోది దక్షిణాదికి లభించాలని. ఈ వాదం కూడా పాతదే అయినా స్టాలిన్ కొత్తగా తలకెత్తుకోవడంతో తర్వాత 'డీలిమిటేషన్' చప్పబడినా, రెండోది ప్రధానంగా 'లైవ్'లో ఉంటుంది. అంటే స్టాలిన్ దక్షిణాది రాజకీయ వ్యూహాలకు కేంద్ర బిందువుగా జాతీయ స్థాయిలో కొనసాగుతారనుకోవాలి. దక్షిణాదిలో ప్రాంతీయ పార్టీల ప్రభావం ఎక్కువ గనుక, ఆ పార్టీలకు ప్రతినిధిగా చెలామణి కావాలని కూడా స్టాలిన్ భావించి ఉండవచ్చు. దేశ జనాభాలో దక్షిణాది వాటా దాదాపు 20శాతంగా ఉండడంతో కేంద్రంలో తగిన రాజకీయ ప్రాతినిధ్యం లభించాలని కోరుకోవడం సబబే అయినా దానికోసం 'విభజన రేఖలు' తెరపైకి తేవడమే ఆశ్చర్యం కలిగిస్తుంది. తమిళనాడును ప్రత్యేక దేశంగా పరిగణించాలనే డిమాండ్లు కూడాగతంలో వచ్చాయి. ఇప్పుడటువంటిది కాకపోయినా, దక్షిణాదికి తగిన ప్రాతినిధ్యం కేంద్రంలో లభించాలన్న డిమాండ్ స్టాలిన్ ప్రభృతుల నుంచి గట్టిగా వినిపిస్తోంది. ఉమ్మడి ఎపి నుంచి పూర్తిస్థాయి రాష్ట్రపతి, ప్రధానిగా గతంలో నీలం సంజీవరెడ్డి, పివి నరసింహారావుకు మాత్రమే అగ్రస్థానం లభించింది. గతంలో ఎమ్జిఆర్, ఎన్టీఆర్, జయలలిత ముఖ్యమంత్రి స్థాయి దాటి ప్రధాని పదవినలంకరించాలని గట్టిగా యత్నించినా రకరకాల కారణాల వల్ల వారు అందుకోలేకపోయారు. ఇప్పుడు స్టాలిన్‌కు ఆ ఆలోచన ఉన్నట్లు గట్టిగా కనిపిస్తోంది. అయితే రాష్ట్రపతి పదవిమీద ఎపి సిఎం చంద్రబాబు కన్నుకూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత దక్షిణాది నేతల కూటమిలోని తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డికి ఆ అవకాశం లేదు. ఎందుకంటే ఆయన పార్టీ అధినేత రాహుల్‌గాంధీ ప్రధాని పదవికి పోటీలో ఉన్నారు గనుక. తాజాగా ఏర్పడిన 'దక్షిణాది కూటమి'లో ప్రస్తుతం తొలి స్థానంలో ఉన్నది స్టాలిన్ గనుక రానున్న ఎన్నికల్లో ఆయన ఆ పాత్రను రక్తి కట్టించగలరనే అనుకోవాలి. ఏదిఏమైనా ఈ కొత్త కూటమి ఇల్లు అలకడం పూర్తి చేస్తోంది. త్వరలో జరిగే బహిరంగ సభతో 'ప్రాసెస్' ముందుకు కదిలి పండుగ ఎప్పటికి వస్తుందో చూడాలి. •

# రాచరికం వైపు!

**గన్ని మోహన్**

నేపాల్

భారత్‌కు సరిహద్దుల్లోనే ఉన్న హిమాలయదేశంలో రాజకీయ సంక్షోభం పెరిగిపోయింది. గణతంత్ర రాజ్యంగా కొనసాగుతున్న నేపాల్‌లో రాచరిక వ్యవస్థకే ప్రజలు మొగ్గు చూపిస్తున్నారు. ఇందుకు తగ్గట్టుగానే ఆందోళనలు పెరిగిపోయాయి. 2008వ సంవత్సరంలో రాచరికపాలనలో అణిచివేతను సహించలేని ప్రజలనుంచి లేచిన నిరసన ఉద్యమంతో రాచరిక వ్యవస్థను రద్దుచేసి నేపాల్‌లో లౌకిక, సమాఖ్య, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యం స్థాపించారు. అప్పటి ప్రధానమంత్రి మాజీ తిరుగుబాటు కమాండర్ పుష్పకమల్‌దహాల్ నేతృత్వంలో రాజ్యాంగసభను ఏర్పాటుచేసారు. 48 నెలల్లోపు కొత్తరాజ్యాంగం రూపొందించే పని అప్పగించినా అది పూర్తికాలేదు. 2015లో సంభవించిన భూకంపంలో తొమ్మిదివేలమంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. అప్పటి నుంచి పునర్నిర్మాణ కార్యాచరణ అంతంతమాత్రంగానే ఉంది. దివంగత ప్రధాని సుశీల్‌కొయిరాలా ఆధ్వర్యంలో రాజ్యాంగం ఎట్టకేలకు ఆమోదించారు. కానీ ఇప్పటికీ కొత్తరాజ్యాంగం అమలుకు రాలేదు. అప్పటినుంచి ప్రజల జీవన స్థితిగతుల్లో పెద్దగా మార్పులేమీ రాలేదు. రాజకీయంగా అవినీతి, ఆర్థికఅస్థిరత, తరచూ ప్రభుత్వాలు మారుతుండటం, కొన్ని పార్టీలు చైనావైపు, మెజార్టీ భారత్‌వైపు మొగ్గుచూపించడం వంటి పరిస్థితుల్లో మళ్లీ రాజరిక వ్యవస్థవైపే ప్రజలు మొగ్గు చూపిస్తున్నారు. సుమారు 17ఏళ్ల తర్వాత నేపాల రాజు ఖాట్మండు అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చినప్పుడు ఆయనకు ఎదురైన స్వాగతమే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనంగా మారడంతో నేపాల్ రాజకీయ పార్టీల్లో గుబులు బయల్దేరింది. గత నెల 19వ తేదీ ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా మాజీ రాజు జ్ఞానేంద్రషా ప్రజలనుంచి మద్దతుకోరారు. ఇది ఉద్యమానికి బీజంవేసింది. దేశవ్యాప్తంగా రాజరికవ్యవస్థకు మద్దతు పలుకుతూ ప్రస్తుత పాలకులపై నిరసనలు పెల్లుబుకుతున్నాయి. ఈ పరి స్థితిని అణిచివేసేందుకు ప్రస్తుత ప్రభుత్వం ఏకంగా జ్ఞానేంద్రషాపైనే ఫోకస్‌పెట్టింది. ఇప్పటి పరిస్థితులన్నింటికీ ఆయనే కారణమని పేర్కొంటూ ఆయన్ను అరెస్టుచేసేందుకు ఉప్రకమిస్తోంది అందుకు సంబంధించి న్యాయపరంగాను, రాజ్యాంగపరంగాను నిపుణుల సలహాలు తీసుకున్న హోంశాఖ నేపాల్ రాజును అరెస్టు చేయాలని నిర్ణయించింది. ఖాట్మండులో ఉవ్వెత్తున ఎగిసిపడిన ఆందోళనల్లో రాచరిక మద్దతుదారులు, భద్రతా దళాలమధ్య హింసాత్మక ఘర్షణలు పెరిగిపోయాయి. నిరసనకారులు బారికేడ్లు బద్దలుకొట్టి దూసుకువచ్చారు. దీనితో భద్రతాదళాలు భాష్పవాయుగోళాలను ప్రయోగించడంతో ఆందోళన కారులు మరింత రెచ్చిపోయారు. ప్రముఖ రాజకీయ పార్టీ కేంద్ర కార్యాలయంతోపాటు ఒక వాణిజ్య కాంప్లెక్స్, మీడియాహౌస్ భవనాలకు నిప్పుపెట్టారు. ఈ ఘటనల్లో 12 మందికిపైగా పోలీసులు గాయపడ్డారు.



జ్ఞానేంద్రషా

నేపాల్ ప్రధాని కెపిశర్మ ఓలి ఈపరిస్థితిని సమీక్షించేందుకు అత్యవసర కేబినెట్ సమావేశంఏర్పాటు చేసారు. ఈ పరిస్థితికి అంతటికీ మాజీ రాజు జ్ఞానేంద్రషాయే బాధ్యుడని ఆయన్ను అరెస్టుచేస్తే ఆందోళన సర్దుకుంటుందని నిర్ణయించారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో నేపాల్ మాజీరాజు పారిపోకుండా ఉండేందుకు త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కూడా తాత్కాలికంగా మూసివేసారంటే ఇకరాజు అరెస్టు ఒక్కటే తరువాయి అన్నట్లుగా పరిస్థితులున్నాయి. వాస్తవానికి 17ఏళ్లక్రితం 2008 మే 28న నేపాల్ రాజు జ్ఞానేంద్రషా ఆధ్వర్యంలో ఉన్న హిందూ రాచరిక వ్యవస్థను రద్దుచేసారు. 239 సంవత్సరాలుగా ఉన్న రాచరికపాలనకు ఆనాటితో ముగింపు పలికారు. దశాబ్దకాలంగా జరిగిన అంతర్యుద్ధంలో 16వేలమందికిపైగా ప్రాణాలు బలిగొన్న రాచరిక వ్యవస్థ వద్దంటూ ఆనాడుపెద్ద ఉద్యమమే నడిచింది. అయితే రానురాను 13 ప్రభుత్వాలు మారినా దేశంలో ఏమాత్రం అభివృద్ధిలేకపోవడంతో ప్రజలు అసహనంతో రగిలిపోతున్నారు. అందువల్లనే మాజీ రాజు ఇచ్చిన పిలుపుమేరకు రాజా దేశాన్ని రక్షించండి అనే నినాదంతో ఇప్పుడుఆయన మద్దతుదారులు దేశవ్యాప్త ఉద్యమంతో మళ్లీ రాచరిక వ్యవస్థకు మద్దతును కూడగడుతున్నారు. 2005లో షా అధికార పగ్గాలు చేపట్టాక రాచరిక వ్యవస్థకు క్షీణదశ మొదలైంది. రాచరికంలో అణిచివేత పతాకస్థాయికి చేరడంతో జ్ఞానేంద్రషా శకముగిసేందుకు దారి తీసింది. అంతకుముందు నేపాల్ రాజును ప్రజలు ఆరాధ్యదైవంగా భావించేవారు 2020లో మళ్లీ దిరికార్డ్ నేపాల్ రాచరిక వాదులు, హిందూ సమూహాల సామూహిక ప్రదర్శనలతో రాజరిక వ్యవస్థకు మద్దతుగా ప్రదర్శనలు జరిగాయి. ఈ ఆందోళనల్లో అత్యధిక శాతం అతిపెద్ద హిందూజాతీయ వాద సంస్థ రాష్ట్రీయ ప్రజాతంత్రపార్టీ ఆధ్వర్యంలోనే జరుగుతోంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ గణాంకాల ప్రకారం కొన్ని సంవత్సరాలుగా ఆర్థికవృద్ధి అడుగంటింది. వాస్తవ జిడిపి 2015 లో తొమ్మిదిశాతం గరిష్టానికి చేరింది. గత సంవత్సరం ఐదుశాతం కంటే తక్కువకు పడిపోయింది. రిటైల్ ద్రవ్యోల్బణం గతఏడాదిలో 4.6శాతంగా ఉంది. మౌలిక వనరుల కల్పన లేనేలేదు. కేవలం పర్యాటకమే ఆధారంగా నడిచే ఈ హిమాలయ దేశంలో సొంతరాజ్యాంగం కూడా అమలుకు రాలేదు. అందువల్లనే ఇప్పుడు ప్రజలు తిరగబడుతున్నారు. నేతల అసమర్థ పాలనకు చెక్‌పెడుతున్నారు. అయితే మళ్లీ మాజీ రాజు జ్ఞానేంద్రషాయే వస్తారా లేక మరెవ్వరయినా రాజవంశీకులు వస్తారా అన్నది నిర్ధారణ కావాల్సిఉంది. ఇటీవలి కాలంలో ఖాట్మండుతో సహా కొన్ని ప్రాంతాల్లో మాజీ రాజుజ్ఞానేంద్రషా విస్తృతంగా పర్యటనలు చేసారు. దీన్ని బట్టిచూస్తే మళ్లీ ఆయన సింహాసనం అధిరోహించాలన్న పట్టుదలతో ఉన్నారని తెలుస్తోంది. అందుకే ఇప్పటి ప్రభుత్వం నేపాల్ రాజును అరెస్టు చేసేందుకు ఉపక్రమిస్తోంది. ఆయన అరెస్టుతో మొత్తం సర్దుకుంటుందని ప్రగాఢ విశ్వాసంతో ఉంది. •

# తరుగుతున్న నీటి వనరులు, పెరుగుతున్న అవసరాలు

**సుంకవల్లి సత్తిరాజు**

ఒకప్పుడు భారతీయ సమాజంలో చెరువులకు, చెట్లకు అధిక ప్రాధాన్యత నిచ్చేవారు. నదులను దైవంగా భావించే వారు. ఇప్పటికీ నదులకు పుష్కరాలు జరుపుతూ నదుల ప్రాధాన్యత చాటి చెబుతున్నారు. మన విశ్వాసాలు ఎలా ఉన్నా, ఎవరు నమ్మినా, నమ్మకపోయినా మన సంస్కృతీ సాంప్రదాయాల్లో దాగి ఉన్న నిగూఢమైన సందేశాన్ని కాదనలేం. పంచభూతాల్లో పరమాత్మను పూజించడం, వనాలు, వృక్షాలు, నదులను దేవతలుగా భావించడంవలన వాటి పరిరక్షించడంలో అధిక శ్రద్ధ చూపడం జరిగింది. గతంలో భూగర్భ జలాలు సమృద్ధిగా ఉండేవి. జనాభా పరిమితంగా ఉండడం వలన ఉన్న జనాభాకు సరిపడా పంటలు పండించడానికి నీరు సమృద్ధిగా లభించేది. చెరువుల క్రింద ఎన్నో ఆయకట్టు భూములుండేవి. వాటికి చెరువుల నుండి నీరు మళ్లించి పంటలను పండించి, భూములను సస్యశ్యామలం చేసేవారు. కేవలం కొన్ని అడుగుల లోతులో నీరు లభ్యమయ్యేది. నాటి కాలంలో బావుల తవ్వకం మానవ శక్తితో ముడిపడిఉండేది. రోజుల తరబడి వర్షంకురిసినా ఇప్పటి మాదిరిగా పరిస్థితులు ఉండేవికావు. కురిసిన ప్రతీ చినుకు నేలలోకి ఇంకిపోవడం వలన భూగర్భజలాలు పుష్కలంగా ఉండేవి. కాలక్రమంలో అనేక మార్పులొచ్చాయి. బావులు మాయమైపోయాయి. బావులను పూడ్చి, డ్రిల్లింగ్ మెషీన్ల సహాయంతో బోర్‌వెల్స్‌ను తవ్వి సబ్‌మెర్సిబుల్ మోటార్లు అమర్చి వందల అడుగుల లోతుల్లో నిక్షిప్తమైన జలరాశులను వెలికితీసి, వ్యవసాయం చేస్తున్నారు. అయితే ఇదే సందర్భంలో వ్యవసాయానికి నీటిని విచ్చలవిడిగా వినియోగించడం వలన భూగర్భ జలాలు తరిగిపోతున్నాయి. భవిష్యత్తులో భూగ్రహం మీద జీవరాశుల మనుగడ దుర్భరంగా మారే ప్రమాదం పొంచి ఉన్న దృష్ట్యా ఇతర గ్రహాలపై స్థిరపడడానికి శాస్త్రవేత్తలు తమ కృషిని ముమ్మరం చేసారు. అంతరిక్ష పరిశోధనలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. నివాసయోగ్యం కాని గ్రహాలపై పరిశోధనలు చేయడం కంటే, భూగ్రహాన్ని సంరక్షించుకోవడంపై దృష్టిసారించడమే ఉత్తమోత్తమం. సకల జీవరాశుల మనుగడకు నీరు అత్యంత ఆవశ్యకం. భూవాతావరణ పరిరక్షణకు పచ్చదనం అవసరం. అలాంటి పచ్చదనం పరిఢవిల్లాలంటే నీరు అవసరం. భారతదేశంలో నదులు, సరస్సులు, చెరువులు వంటి నీటివనరులతో పాటు, భూగర్భజలాల లభ్యత కూడా ఉంది. భూగర్భ జలాలు అత్యంత సహజసిద్ధమైన నీటివనరులు. బోరు బావుల ద్వారా అధిక మొత్తం భూగర్భజలాలను వెలికితీసి వ్యవసాయానికి, త్రాగు నీటికి, ఇంటి పనులకు, పశువులకు, ఇతర అవసరాలకు భూగర్భజలాలను ఉపయోగిస్తున్నాం. సౌదీఅరేబియా వంటి కొన్ని దేశాల్లో నీటి లభ్యత అతిస్వల్పం. కేవలం మూడు శాతంకంటేతక్కువ వర్షపాతంగల ఈ దేశంలోసముద్ర జలాల్లోని ఉప్పును నిర్లవణీకరణ ప్రక్రియ ద్వారా తొలగించి ఉప్పు నీటిని మంచినీరుగా మారుస్తున్నారు. ఎడారి దేశాలైన సౌదీ అరేబియా, ఖతార్‌లు తమ నీటి అవసరాల కోసం ఉప్పునీటిని మంచి నీటిగా మార్చే డీశాలినేషన్ ప్రక్రియను ఎన్నుకోవడం ప్రశంసనీయం. కువైట్ కూడా ఇదే విధమైన పరిజ్ఞానంతో మంచినీటిని సమకూర్చుకుంటున్నది. నదులు, చెరువులు అంతరించిపోయి, భూగర్భజలాలు అడుగంటిపోతున్న నేపథ్యంలో తీవ్రమైన నీటిసమస్యను అధిగమించడానికి నీటికొరత గల దేశాలన్నీ డీశాలినేషన్ టెక్నాలజీ అనుసరించక తప్పదేమో. అయితే ఇందుకు గల అవకాశాలను, సాధ్యాసాధ్యాలను మన దేశం కూడా పరిశీలించాలి. కేంద్ర పాలిత ప్రాంతమైన లక్షదీవుల్లో ఇప్పటికే ఇలాంటి ప్రక్రియ ప్రారంభమైనది. ప్రపంచంలో సహజసిద్ధమైన నీటివనరులు తగ్గిపోతున్నాయి. ప్రపంచంలో అత్యధిక నీటికొరతను ఎదుర్కొనే నగరాల్లో లండన్ కూడా ఉంది. జపాన్ లోని టోక్యో నగరం ప్రపంచంలో అత్యధిక నీటి కొరతగల నగరంగా పేర్కొనబడుతున్నది. భవిష్యత్తులో ప్రజల మధ్య, ప్రాంతాల మధ్య జలజగడాలు హోరెత్తి, భయనక పరిస్థితులు ఏర్పడబోతున్నాయి. సమీప భవిష్యత్తులో నీటికొరత వలన స్నానాలు కూడా చేయలేని పరిస్థితులు దాపురిస్తున్నాయి. అంతరిక్షంలో వ్యోమగాముల తరహాలోనే మానవ జీవితం మారే అవకాశం ఉంది. పారిశ్రామిక, సాంకేతిక ప్రగతితో ముందుకు



దూసుకుపోతూ, అంతరిక్షంలో విహరించాలని ఊహలు కంటూ, భూగోళాన్ని వదలి ఖగోళం వైపు దృష్టి సారించిన మానవ జీవులపై ప్రకృతి ప్రకోపించబోతున్నది. మానవతప్పిదాలే మారణహోమాలై, మానవాళిని మింగేయడానికి సంసిద్ధంగా ఉన్నాయి. జీవించడానికి అనుకూలమైన భూగ్రహాన్ని నీరు లేకుండా చేసి నిర్జీవంగా మార్చే చర్యలతో యావత్ మానవ ప్రపంచం మూల్యం చెల్లించక తప్పని పరిస్థితులు భూమిపై తాండవిస్తున్నాయి. జనానికి జీవనాధారమైన జలాన్ని మాయం చేసి, భవిష్యత్తును శాసించాలని చేసే ప్రయత్నాలు భీతి గొల్పుతున్నాయి. ఈ సమస్త సృష్టి జలం అనే ఇంధనంతో ముడిపడి ఉంది. సకల జీవరాశుల మనుగడకు వివిధ రూపాల్లో నీరు అవసరం. ప్రపంచంలో సగటున ప్రతీవ్యక్తి వివిధ అవసరాల కోసం 300లీటర్ల వరకు నీటిని వినియోగిస్తున్నాడు. భారతదేశంలో సగటున ఒకవ్యక్తివివిధ అవసరాల కోసం రోజుకి 135లీటర్ల నీటిని వినియోగిస్తున్నాడు. నీటిని శుద్ధి చేయడానికి మనం వాడే ఆర్వో ప్యూరిఫైయర్ల ద్వారా 75శాతం నీరు వృథా అవుతుంది. 800కోట్ల జనాభాగల ప్రపంచంలో సుమారు 400కోట్ల జనాభా ప్రతీ ఏటా కనీసం ఒకనెలలో తీవ్ర నీటికొరతను ఎదుర్కొంటున్నారు. నీరు లేకుండా ఈప్రపంచంలో మానవ అవసరాలు తీరవు. పెరుగుతున్న పారిశ్రామీకరణ, అర్బనైజేషన్ వలన ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురౌతున్నారు. పరిశుభ్రమైన నీటిని వినియోగించేవారు ప్రపంచంలో అధికంగా ఉన్నారు. ప్రపంచంలో చైనా, అమెరికా, బ్రెజిల్, రష్యా, మెక్సికో, భారత్, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాలు ప్రతిఏటా 878ట్రిలియన్ గ్యాలన్ల నీటిని ఉపయోగిస్తూ అధిక నీటిని ఉపయోగించే దేశాల జాబితాలో ఉన్నాయి. చైనా, అమెరికా దేశాలు రెండూ 673 ట్రిలియన్ గ్యాలన్ల నీటిని ఉపయోగిస్తున్నాయి. ఇండియా ప్రతీ ఏటా 30 ట్రిలియన్ గ్యాలన్ల నీటిని వినియోగిస్తూ నీటి వినియోగంలో ఆరవ స్థానంలో ఉంది. ప్రపంచం మొత్తం మీద ప్రతీఏటా సుమారు 4 ట్రిలియన్ క్యూబిక్ మీటర్ల స్వచ్ఛమైన నీటిని వినియోగిస్తున్నారు. గత వందసంవత్సరాల్లో నీటి వినియోగం విపరీతంగా పెరిగింది. జనాభా పెరుగుదల, పారిశ్రామీకరణ, వ్యవసాయం, పశుపోషణ వంటి వివిధ రంగాలతో పాటు అనేక రంగాలకు నీటి అవసరం ఏర్పడింది. ప్రపంచంలో ప్రతీవ్యక్తికి సగటున ప్రతీ రోజు 5 లీటర్ల నీరు అవసరం. అయితే కొన్నిదేశాల ప్రజలు విచ్చలవిడిగా త్రాగు నీటిని వినియోగిస్తున్నారు. మన దేశంలో బెంగళూరు, ఢిల్లీ, జైపూర్, చెన్నై, ఇండోర్, ముంబై, హైదరాబాద్, లక్నో వంటి భారతీయ నగరాలు నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. యమునా నది కలుషితం కావడం వలన ఢిల్లీ నగరవాసులు నీటికోసం భూగర్భ జలాలపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇటీవల జరిగిన ఢిల్లీఅసెంబ్లీ ఎన్నికల్లో యమునా నదీజలాలు కలుషితం కావడం కూడా ఆమ్ ఆద్మీ పార్టీ అపజయానికి చాలావరకు కారణభూతమైన విషయాన్ని కాదనలేం. దేశవ్యాప్తంగా ఒకప్పటిచెరువులు, నాలాలు చరిత్రలో ముగిసిన అధ్యాయంగా మిగిలిపోతున్నాయి. ఇప్పుడు నగరాలు కాంక్రీటు అరణ్యాల్లా మారిపోయాయి. నీరుపోయేమార్గం లేక జనావాసాలు మునిగిపోతున్నాయి. వర్షపు నీరు వృథాగా మారి, భూగర్భ జలాలు స్థాయి పెరగడం లేదు. నీటి వాడకం విపరీతంగాపెరిగింది. సాగునీటికి, త్రాగునీటికి భూగర్భజలాలపై ఆధారపడడం, వందల అడుగుల లోతునుండి నీటిని తోడడం వలన భూగర్భ జలాలన్నీ అడుగంటిపోతున్నాయి. నీటివాడకం విపరీతంగా పెరిగిపోయింది. నదులన్నీ వరదలొస్తే పొంగిపొర్లుతున్నాయి. వరదొస్తే జలమయం, కరువొస్తే అయోమయం. ఇదీ మన నీటి నిర్వహణా సామర్థ్యంలో తొంగి చూస్తున్న లోపభూయిష్టమైన విధానం. చెరువుల ఆక్రమణ అరికట్టాలి. చెరువుల్లో పూడికతీయాలి. చెరువులను నీటితో నిండే పరిస్థితులను సృష్టించాలి. వర్షపు నీరురోడ్లపై ప్రవహించకుండా భూమిలో ఇంకిపోయేలా చేయాలి. నదీజలాలు వృథాకాకుండా ఆనకట్టలు నిర్మించాలి. వేసవికాలంలో నీటి కొరత లేకుండా రిజర్వాయర్లలోనీరునిల్వ ఉండేలా చూడాలి. నీటిని విచ్చలవిడిగా వినియోగించకుండా, పొదుపు చర్యలు పాటించాలి. పటిష్టమైన నీటి నిర్వహణా సామర్థ్యాన్ని పెంచాలి. నదుల అనుసంధానం వలన జల సమస్యలను పరిష్కరించవచ్చు. ప్రకృతిని పరిరక్షించడం ద్వారా వాతావరణంలోని అవాంఛనీయ పరిణామాలను అరికట్టవచ్చు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నీటి యాజమాన్య పద్ధతులు చేపట్టాలి. •

# డబ్బు ప్యాకెట్ కేసులో హైకోర్టు మాజీ జడ్జి నిర్దోషి..



## ప్రత్యేక సిబిఐ కోర్టు తీర్పు

**చండీగఢ్, మార్చి 29:** జడ్జి ఇంటివద్దకు డబ్బు ప్యాకెట్ చేరవేత కేసులో పంజాబ్ హర్యానా హైకోర్టు మాజీ న్యాయమూర్తి నిర్మల్ యాదవ్ నిర్దోషిగా తేలారు. చండీగఢ్‌లోని ప్రత్యేక సిబిఐ కోర్టు శనివారం తీర్పునిస్తూ నిర్మల్ యాదవ్‌ను నిర్దోషిగా వెల్లడించింది. మరో ముగ్గురు నిందితులు కూడా నిర్దోషులేనని తేల్చింది. మరొక నిందితుడు సంజీవ్‌బన్సాల్ కేసు విచారణ సమయంలోనే మరణించాడు. 17 ఏళ్లనాటి అవినీతికేసుపై సిబిఐ ప్రత్యేక కోర్టు అదనపు సెషన్స్ జడ్జి జస్టిస్ అల్కామాలిక్ ఈమేరకు ఉత్తర్వులు జారీచేసారు. 2008 ఆగస్టు 13న నాటి పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిర్మల్‌జిత్‌కౌర్ నివాసానికి ప్రకాశ్‌రామ్ అనే వ్యక్తి వచ్చాడు. ఢిల్లీనుంచి వచ్చినపత్రాలు ఉన్నాయంటూ ఒక ప్యాకెట్ ఇచ్చాడు. కాగా ఆప్యాకెట్‌ను తెరిచి చూడాలని తన ప్యూన్‌కు జస్టిస్ నిర్మల్‌జీత్‌కౌర్‌చెప్పారు. దానిని తెరిచి చూడదా రూ.15 లక్షల నోట్లకట్టలు బయట పడ్డాయి. జస్టిస్ నిర్మల్‌యాదవ్‌నివాసానికి బదులు జస్టిస్ నిర్మల్ జిత్‌కౌర్ ఇంటికి ఆ డబ్బుప్యాకెట్ చేరినట్లు తెలిసింది. దీనితో ప్రకాశ్‌రామ్‌ను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. కేసు నమోదుచేసారు. నాటి గవర్నర్‌ఎస్‌ఎఫ్ రోడ్రిగ్స్‌పాలనాయంత్రాంగం ఈకేసు దర్యాప్తును సిబిఐకి అప్పగించింది. మరోవైపు హర్యానా మాజీ అదనపు అడ్వకేట్ జనరల్ సంజీవ్‌బన్సాల్ తన ప్యూన్‌ప్రకాశ్‌రామ్ ద్వారా రూ.15లక్షల సొమ్మును జస్టిస్ నిర్మల్ యాదవ్‌కు పంపినట్లు దర్యాప్తులో తేలింది. అనంతరం ఉత్తరాఖండ్ హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ నిర్మల్ యాదవ్ పదవీ విరమణ రోజయిన 2011 మార్చి 4న సిబిఐ ఛార్జిషీటు దాఖలుచేసింది. డబ్బుచేరవేసిన న్యాయవాది సంజీవ్ బన్సాల్,రూ.15 లక్షలు పంపించిన ఢిల్లీ వ్యాపారి రవీందర్‌సింగ్, ఆయన వ్యాపారభాగస్వామి రాజీవ్‌గుప్తా డబ్బుప్యాకెట్ డెలివరీచేసిన మరో వ్యక్తి నిర్మల్ సింగ్‌పై అభియోగాలు మోపింది. జస్టిస్‌నిర్మల్ యాదవ్ అవినీతికి పాల్పడినట్లు సిబిఐ కోర్టు ఆరోపించింది. అవినీతి నిరోధక చట్టం ఐపిసి లోని పలు సెక్షన్లకింద నిందితులపై అభియోగాలునమోదుచేయాలని కోర్టు ఆదేశించింది. జస్టిస్ నిర్మల్‌యాదవ్ ఈఆరోపణలను ఖండించారు. న్యాయవ్యవస్థలోని సహచరులు తనను టార్గెట్‌చేసి ఈ కుట్రకు పాల్పడ్డారని ఆరోపించారు. తనపై జరుగుతున్న సిబిఐ విచారణను హైకోర్టులో సవాల్‌చేసారు. 84 మంది సాక్షుల్లో 69 మందిని సిబిఐ విచారించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో 10 మంది సాక్షులను నాలుగు వారాల్లోగా మళ్లీ విచారించేందుకు సిబిఐకి హైకోర్టు అనుమతినిచ్చింది అలాగే అనవసరంగా వాయిదాలు వేయవద్దని ట్రయల్ కోర్టుకు సూచనలు జారీ చేసింది. ఈక్రమంలోనే ఈకేసులోని నిందితులందరినీ నిర్దోషులుగా సిబిఐ ప్రత్యేక కోర్టు ప్రకటించింది.

# బ్రిటన్ ప్రభుత్వం భారత్‌కు క్షమాపణలు చెప్పాల్సిందే..

## జలియన్ వాలాబాగ్ మారణహోమంపై బ్రిటన్ ఎంపి బాబ్ బ్లాక్‌మాన్

**లండన్, మార్చి 29:** భారత్‌లో శతాబ్దం కిందట చోటుచేసుకున్న జలియన్‌వాలాబాద్ ఊచకోత ఉదంతం ఎప్పటికీ మరిచిపోలేని సంఘటన. భారతీయులపై నాటి బ్రిటిష్ పాలకులు జరిపిన మారణహోమాన్ని ఆదేశ ఎంపి బాబ్ బ్లాక్‌మన్ బ్రిటన్‌పార్లమెంటులో గుర్తుచేసారు. 1919 ఏప్రిల్ 13న జరిగిన ఆ దారుణఘటనను పార్ల




మెంటులో లేవనెత్తిన విపక్ష కన్సర్వేటివ్ పార్టీ ఎంపి భారత ప్రభుత్వానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసారు. ఆరోజు జరిగిన కాల్పుల్లో వేలాదిమంది అమాయక పౌరులు చనిపోయారని పలువురు గాయపడ్డారని ఎంపి విచారం వ్యక్తంచేసారు. 1919 ఏప్రిల్ 13న జలియన్ వాలాబాద్ వద్దశాంతియుత సమావేశంపై జనరల్ డయ్యర్ బ్రిటిష్ బలగాలను ఆదేశించడంతో బలగాలు తమ వద్ద ఉన్న బుల్లెట్లు పూర్తయ్యేవరకూ కాల్పులు జరిపారన్నారు. 1500మందికిపైగా ప్రాణాలు కోల్పోయారన్నారు. మరో 1200 మంది గాయపడ్డారని తెలిపారు. జనరల్ డయ్యర్ చర్య బ్రిటిష్ సామ్రాజ్యంపై మాయని మచ్చగా మిగిలిపోయిందని, 2019లో అప్పటి ప్రధాని థెరిసా మే ఈ ఘటన ఓ మచ్చగా అభివర్ణించారని గుర్తుచేసారు. ఆసమయంలో ప్రభుత్వం ప్రకటన చేయలేదని, మళ్లీ ఏప్రిల్ 13 రాబోతోందని, దానికంటేముందు ప్రస్తుత ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని కోరారు. భారతప్రజలకు బ్రిటన్ ప్రభుత్వం అధికారికంగా క్షమాపణలు చెప్పాలని ఎంపి బాబ్ బ్లాక్‌మాన్ డిమాండ్ చేసారు.




# ప్రధాని మోడీ ఒక గొప్పనేత

## నాకు మంచి మిత్రుడు: ట్రంప్

**వాషింగ్టన్, మార్చి 29:** భారత ప్రధాని నరేంద్ర మోడీ ఒక గొప్ప ప్రధానమంత్రి అని తనకు మంచి స్నేహితుడని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ కితాబునిచ్చారు. ఆయన చాలా తెలివైన వ్యక్తి అని తనకు అత్యంత మిత్రుడని అన్నారు. మోడీ ఇటీవలే అమెరికాలో పర్యటించారు. ఆయన చాలా తెలివైన వ్యక్తి. మేమిద్దరం మంచి స్నేహితులం. మా మధ్య మంచి చర్చలు జరిగాయి. అవి ఇరుదేశాలకు ఉపయోగకరమైనవిగా భావిస్తున్నానన్నారు. భారత ప్రజలకు గొప్ప ప్రధానమంత్రి ఉన్నారని, ఆదేశంతో నాకు మంచి సంబంధాలున్నాయి. కానీ ఆదేశంతో నాకున్న ఏకైక సమస్య సుంకాలు. ప్రపంచం లోనే అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్‌కూడా ఉంది. వారు బహుశా వాటిని గణ నీయంగా తగ్గించబోతున్నారని తాను విశ్వసిస్తు న్నానన్నారు. ఏప్రిల్ 2న వారు మన దిగుమతులపై ఎంతసుంకాలు వసూలుచేస్తే నేను కూడా వారినుంచి అంతే వసూలుచేస్తానని ట్రంప్ అన్నారు. మోడీ తన అమెరికా పర్య టనలో సుంకాలు, వసలు, ఇరుదేశాల వ్యూహా త్మక అంశాలపై ప్రధానంగా ఇరువురునేతలు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ట్యారిఫ్‌ల విషయంలో ఎవరికీ మినహాయింపులేదని మోడీతో స్వయంగా చెప్పానన్నారు. ఇరు దేశాలకు ఉపయోగకరంగా ఉండేలా వాణిజ్య ఒప్పందంచేసుకోవాలని నిర్ణయించుకున్నామన్నారు. భారత్ అమెరికా ట్రేడ్ అండ్ ట్యారిఫ్ చర్చల్లో భారత్ ధృఢవైఖరిని ప్రదర్శించింది. కొన్ని వస్తువులపై ట్యారిఫ్ కోతలకు అంగీకరించినప్పటికీ దేశప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యం ఇస్తోంది. సుంకాలు తగ్గించినంత మాత్రాన అమెరికా ఒత్తిడికి లొంగినట్లు కాదని కేంద్ర ప్రభుత్వ అధికారి ఒకరు వెల్లడించిన సంగతి తెలిసిందే.

# పాకిస్థాన్ ఇప్పటికైనా ఉగ్రవాదాన్ని వదులుకోవాలి..

## జమ్మూకాశ్మీర్ డిప్యూటీ సిఎం సురీందర్ చౌధరి

**జమ్మూకశ్మీర్, మార్చి 29:** సరిహద్దు అవతల పన్నుతున్న కుట్రల వల్ల తమ పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారని జమ్మూకశ్మీర్ డిప్యూటీ సిఎం సురీందర్ చౌధరి ఆవేదన వ్యక్తం చేశారు. హింసతో ఏమీ సాధించలేమనే విషయాన్ని తెలుసుకుని పాకిస్థాన్ ఇప్పటికైనా ఉగ్రవాదాన్ని వదులుకోవాలని హితవు పలికారు. మూడు దశాబ్దాలుగా అక్కడ ఉన్న ఉగ్రవాదం అంతమై మంచి పరిస్థితులు రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కేంద్ర, ప్రభుత్వం కానీ, జమ్ముకశ్మీర్ ప్రభుత్వం కానీ మన పిల్లల బలిదానాలను ఎప్పటికీ కోరుకోవు. సరిహద్దు అవతల పనుతున్న కుట్రల కారణంగానే వారు ప్రాణాలు కోల్పోతున్నారు. గత 30 ఏళ్లుగా మనపై దాడులుచేస్తున్నా వారు ఏమీ సాధించలేదని ఉగ్రచర్యలకు భారత్ లొంగదని పాకిస్తాన్ గుర్తుపెట్టుకోవాలి. ఆ దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం వల్ల తనకు తానుగా ప్రమాదాన్ని తెచ్చిపెట్టుకుంటోంది అని సురీందర్ చౌధరి అన్నారు. కథువా జిల్లాలోని సఫియాన్ అడవిలో ఉగ్రవాదులతో రెండు రోజులపాటు జరిగిన ఎన్‌కౌంటర్‌లో పాకిస్థాన్‌కు చెందిన ఉగ్ర సంస్థ జైష్ ఎ మొహమ్మద్‌తో సంబంధం ఉన్న ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా బలగాలు హతమార్చాయి. ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు పోలీసులు ప్రాణాలు కోల్పోగా, ఒక డిఎస్పీతో పాటు నలుగురు సైనికులు గాయపడ్డారు. ఈ ఆపరేషన్ ఇప్పటికీ కొనసాగుతోంది. మృతిచెందిన పోలీసులకు నివాళులర్పించిన అనంతరం సురీందర్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కథువా జిల్లాలోని అడవుల్లో టెర్రరిస్టులు ఉన్నారన్న సమాచారంతో నేషనల్ సెక్యూరిటీ గార్డ్, బిఎస్‌ఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్, సెంట్రల్



రిజర్వ్ పోలీస్ బృందాలు గత అయిదు రోజులుగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఇంకా ముగ్గురునలుగురు ఉగ్రవాదులు స్థానికంగా నక్కి ఉన్నట్లు సమాచారం. ఆర్మీ దుస్తుల్లో ఉన్న ఉగ్రవాదులుతమను మంచినీళ్లు అడిగారని స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో అప్రమత్తమైన భద్రతా బలగాలు వారికోసం వేట కొనసాగిస్తున్నాయి.

# కార్నీతో మాట్లాడా..ఇరువురం చర్చించుకున్నాం

## ఫోన్‌-చాట్ తర్వాత డొనాల్డ్‌ట్రంప్ వెల్లడి



**టొరంటో, మార్చి 29:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ పొరుగుదేశం కెనడాతో సుం కాల పేరుతోకయ్యానికి కాలుదువ్వుతున్నారు. ఈక్రమంలోనే కెనడా ప్రధాని మార్క్ కార్నీ ట్రంప్‌లు ఫోన్‌లో సంభాషించుకన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ తన సోషల్‌మీడియా వేదిక ట్రూత్‌లో స్వయంగా వెల్లడించారు. తాను కార్నీతో మాట్లాడానని మామద్య మంచి సంభాషణ జరిగిందన్నారు. చాలా విషయాలపై ఒక అంగీకారానికి వచ్చామని కెనడా ఎన్నికలు ముగిసిన అనంతరం భేటీ అవుతామన్నారు. వాణిజనయం, రాజకీయం వంటి పలు అంశాలపై చర్చిస్తామన్నారు. అది ఇరుదేశాలను గొప్పగా చేస్తోందని ట్రంప్ అన్నారు. అయితే కెనడా ప్రధాని కార్యాలయం మాత్రం స్పందించలేదు. ఏప్రిల్ 28న ఆదేశంలో ఎన్నికలు జరుగుతున్నాయి. ట్రంప్ ఇప్పటికే కెనడా దిగుమతులపై భారీగా ట్యారిఫ్‌లు విదించగా ఇటీవల వాహనదిగుమతులపైనా 25శాతం సుంకం ప్రకటించారు. ఈ కార్యాచరణపై కార్నీ తీవ్రంగా స్పందించారు. ట్రంప్ ట్యారిఫ్ ప్రకటన అనంతరం కార్నీ ఎన్నికల ప్రచారాన్ని అర్థంతరంగా ముగించుకుని కేబినెట్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. వాణిజ్య యుద్ధంలో అనుసరించే వ్యూహాలపై చర్చించారు. అమెరికా సుంకాల విధింపు అన్యాయమని ఇరుదేశాలమధ్య ఉన్న స్నేహబంధం నేటితో ముగుస్తోందన్నారు. సుంకాలుప్రతీకార వాణిజ్యచర్యలతోనే ఎదుర్కొంటామన్నారు. వచ్చేనెల 2నుంచి అమెరికాకు దిగుమతిఅయ్యే వాహనాలపై 25శాతంసుంకాలు అమలులోకి వస్తాయని ట్రంప్‌ప్రకటించారు. ఈ నిర్ణయం కెనడా ఆటోపరిశ్రమకు విఘాతం వంటిదని కెనడాపారిశ్రామికవేత్తలు పేర్కొంటున్నారు. సుమారు ఐదు లక్షల ఉద్యోగాలపై ప్రతికూల ప్రభావంపడుతుందని అంచనావేసారు.

# పార్లమెంటులో చర్చలను అడ్డుకొనేందుకు కేంద్రం వ్యూహం: ప్రియాంకా గాంధీ



**న్యూఢిల్లీ, మార్చి 29:** పార్ల మెంటులో సరైన చర్చలు జరగకుండా బిజెపి అడ్డుకుంటోందని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా విమర్శించారు. చర్చలను ఎలాగైనా నివా రించేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ వ్యూహాలు పన్నుతోందన్నారు. పార్లమెంటు బయట మీడియాతో మాట్లాడిన ప్రియాంక ప్రజాస్వామ్య ప్రక్రియను కేంద్రం చిన్నచూపు చూస్తోందని దుయ్యబట్టారు. గత కొన్ని పార్లమెంటు సమావేశాలను గమనిస్తున్నా ఏ విధంగానైనా చర్చలను అడ్డుకోవడమే వారి విధానంగా కనిపి స్తోందని ప్రియాంకా గాంధీ వాద్రా పేర్కొన్నారు.

# వియత్నాంలో ఉన్న రాహుల్ సభలో ఎలా మాట్లాడతారు?




## అమిత్‌షా ప్రశ్న

**న్యూఢిల్లీ, మార్చి 29:** లోక్‌సభలో తనకు మాట్లాడేందుకు సమయం ఇవ్వడంలేదని విపక్షనేత రాహుల్‌గాంధీ ఆరోపించిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. సభలో మాట్లాడే సమయంలో ఆయన వియత్నాంలో ఉన్నారని వ్యాఖ్యానించారు. సభలో మాట్లాడటానికి నియమాలు ఉన్నాయనే సంగతి బహుశా ప్రతిపక్ష నాయకుడికి తెలియకపోవచ్చు. సభలను ఇష్టానుసారం నడపలేము. బడ్జెట్‌పై చర్చల్లో మొత్తం సమయంలో 42 శాతం సమయం ఆయనకు ఇచ్చారు. పార్లమెంటులో చర్చ జరుగుతున్నప్పుడు ఆయన వియత్నాంలో ఉన్నారు. తిరిగి వచ్చి మాట్లాడతానని పట్టుబట్టారు. పార్లమెంటు అన్నది వారి పార్టీలా కాకుండా, నిబంధనలకు అనుగుణంగా నడుస్తోంది. వారు సభా నియమాలు, నిబంధనలు పాటించాలి అని షా పేర్కొన్నారు. ఇక, దేశంలో ఎమర్జెన్సీ లాంటి పరిస్థితి నెలకొందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల గురించి రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు షా బదులిస్తూ నిజంగా ఎమర్జెన్సీ ఉంటే కాంగ్రెస్ నేతలు జైల్లో ఉండేవారన్నారు. కర్ణాటక ప్రభుత్వం కాంట్రాక్టుల్లో ముస్లింలకు 4 శాతం కోటా ప్రకటించడాన్ని షా తప్పుబట్టారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం హస్తం పార్టీ మతం ప్రాతిపదికన కాంట్రాక్టులు ఇవ్వడం సమంజసం కాదన్నారు. ఈ సందర్భంగా తమిళనాడులో జరిగే ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందన్నారు.

# చైనా ఒక మంచి మిత్రుడే..

## బంగ్లా కేర్‌టేకర్ చీఫ్ మహ్మద్ యూనస్


**బీజింగ్, మార్చి 29:** చైనాను ఒక మంచి మిత్రుడిగా చూడటం తమ దేశానికి ఎంతో ముఖ్యమని బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహ్మద్‌యూనస్ అన్నారు. బంగ్లాదేశ్,చైనాల మధ్యసంబంధాలు కొత్తదశలోకి ప్రవేశిస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా మా బంధం బలంగా ఉంది. ఇరుదేశాలమధ్య వ్యాపారం ఇంకా బలంగా ఉంది.చైనా సహకారం వల్ల మేం చాలాప్రయోజనం పొందుతున్నామని అన్నారు. నాలుగురోజుల పర్యటనలో భాగంగా బుధవారం చైనాకువెళ్లిన యూనస్ పర్యటన ముగించుకుని బిమ్స్ టెక్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు థాయిలాండ్‌కు వెళ్లనున్నారు. పర్యటనలో భాగంగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశం అయిన యూనస్ బంగ్లాదేశ్ ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణకోసం చైనానుంచి పెట్టుబడులు పెంచాలని కోరారు. తీస్తానది సమగ్ర నిర్వహణ, పునరుద్ధరణ ప్రాజెక్టులో పాల్గొనేందుకు చైనా కంపెనీలను బంగ్లాదేశ్



ఆహ్వానించింది. చైనా ఇస్తున్న రుణాలకు వడ్డీలను తగ్గించాలని ఆదేశ నిధులు అందుతున్న ప్రాజెక్టులకు కమిట్‌మెంట్ ఫీజును మాఫీ చేయాలని యూనస్ కోరారు. అలాగే పలు అభివృద్ధిపనులకు మద్దతు ఇవ్వాలన్నారు. షేక్ హాసీనా పదవిని కోల్పోయిన తర్వాత తాత్కాలికసారథి నేతృత్వంలోని బంగ్లాదేశ్ విదేశాంగ విధానంలో మార్పులు వచ్చా యి. భారత వ్యతిరేక దేశాలయిన పాకిస్థాన్, చైనాలకు బంగ్లాదేశ్ దగ్గరవుతూ వస్తోంది ఆదేశాలతో వాణిజ్యసంబంధాలు బలోపేతం చేస్తోంది. దానిలో భాగంగానే 53 ఏళ్లలో తొలిసారి ఇటీవల పాక్ నుంచి నేరుగా బంగ్లాకు కార్గోషిప్, సరకు రవాణానౌకలు చేరుకున్నాయి. ప్రస్తుతం చైనాతో వాణిజ్యసంబంధాలు బలోపేతం చేసుకోడానికి యూనస్ ఎంతో ఆసక్తితో ఉన్నారు.

# మూసివేత దిశగా 'యుఎస్ ఎయిడ్'!

**వాషింగ్టన్, మార్చి 29:** ప్రపంచంలో అతిపెద్ద సహాయ సంస్థ అయిన అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ మూసివేస్తానని ముందే ప్రకటించిన అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్‌అన్నంత పని చేశారు. ఇప్పటికే అందులోని వేలమంది సిబ్బందిని తొలగించిన అమెరికా అధ్యక్షుడు తాజాగా సంస్థలో మిగిలిన అన్ని ఉద్యోగాలను తొలగిస్తామని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న యుఎస్ ఎయిడ్ మిషన్లను మూసివేస్తామని ప్రకటించారు. కాగా వినాశకరమైన భూకంపం సంభవించిన మయన్మార్‌కు తమ తరఫున సహాయం అందిస్తామని అన్నారు. మయన్మార్‌కు సహాయక సామగ్రి అందచేస్తామని ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలోనే ఈ నిర్ణయాన్ని వెలువరించారు. చట్టం ప్రకారం అవసరంలేని పద




వులను జులై, సెప్టెంబర్‌లలో తొలగిస్తామని ఏజెన్సీ ఉద్యోగులకు మెయిల్స్ అందాయని అధికారిక వర్గాలు పేర్కొన్నట్లు తెలుస్తోంది. దాదాపు 120 దేశాలకు మానవతా దృక్పథంతో సహాయం చేయడానికి, ఆ దేశాల అభివృద్ధికి, భద్రతకు నిధులు సమకూర్చడానికి యుఎస్ ఎయిడ్‌ను నెలకొల్పారు. ఆయా దేశాలకు ఈ సంస్థ వందల కోట్ల డాలర్లను సహాయంగా అందిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 60 సంవత్సరాలకు పైగా సేవలందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన ఏజెన్సీని మూసివేస్తే ఎన్నో దేశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని మానవతా సహాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యుఎస్‌ఎయిడ్‌లోని 83 శాతం కార్యక్రమాలకు అధికారికంగా ముగింపు పలుకుతున్నామని విదేశాంగ మంత్రి మార్కో రుబియో ఇటీవల పేర్కొన్నారు. '5200 కాంట్రాక్టులను రద్దు చేశాం. ఇప్పటివరకు వేలాది కోట్లడాలర్లు ఖర్చు పెట్టినా ఫలితమివ్వకపోగా కొన్ని సందర్భాల్లో ప్రతికూల ఫలితాలు ఇచ్చాయి. ఏదేమైనా అమెరికా జాతీయ ప్రయోజనాలే ముఖ్యం. ఈ సం స్కరణల కోసం తీవ్రంగా శ్రమించిన డోజ్ సిబ్బంది ధన్యవాదాలు అని ఆయన తెలిపారు.

# వివాదాల సుడిలో పెంటగాన్ చీఫ్ పీట్ హెగ్సెత్




**వాషింగ్టన్, మార్చి 29:** అమెరికా బలగాలు ఇటీవల యెమెన్‌పై భీకర దాడులు చేయ డానికి సంబంధించిన ప్రణాళికలు ముందుగానే ఓ పాత్రికేయుడికి తెలియడం అమెరికాలో కలకలం సృష్టిస్తోంది. దీనిపై విచారణకు అధికారులు ఆదేశించారు. ఈ ఆరోపణల వేళ మరో వివాదం తెరపైకి వచ్చింది. సమాచారం లీక్ విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న యుఎస్ రక్షణ శాఖ మంత్రి పీట్ హెగ్సెత్ తన భార్యతో కలిసి పలు కీలక విదేశీ సమావేశాలకు హాజరవడం ఆరోపణలకు దారితీసింది. రెండు ముఖ్యమైన సమావేశాలకు రక్షణమంత్రి భార్య జెన్నీఫర్ హాజరైనట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. అందులో ఒకటి మార్చి 6న బ్రిటన్ రక్షణమంత్రి జాన్ హీలేతో జరిగిన సమావేశం కావడం గమనార్హం. దేశానికి సంబంధించిన సున్నితమైన అంశాలను చర్చించిన ఆ సమావేశాల్లో జెన్నీఫర్ పాల్గొన్నట్లు సమాచారం. యుకె సాయుధ దళాల అధిపతి అడ్మి రల్ టోనీ రాడాకిన్ కూడా ఇందులో పాల్గొని ఇరుదేశాల మధ్య భవిష్యత్ సైనిక సహ కారంపై చర్చించినట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఉక్రెయిన్‌తో సైనిక నిఘా భాగస్వామ్యాన్ని నిలిపివేసినట్లు అమెరికా ప్రకటించిన ఒకరోజు తర్వాత ఈ సమావేశం జరిగినట్లు తెలిపాయి. గత నెలలో బ్రెస్సెల్స్‌లోని నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (నాటో) ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశానికి కూడా హెగ్సెత్ సతీమణి హాజరైనట్లు తెలుస్తోంది. ఆ సమావేశంలో నాటో దేశాలు ఉక్రెయిన్ యుద్ధం, కీవ్‌కు మద్దతు, ఇతర విషయాల గురించి చర్చించారు. విదేశీ నేతలతో సమావేశం అయ్యే సమయంలో ప్రతినిధులు తమ కుటుంబసభ్యులను వెంట తీసుకెళ్లే అవకాశం ఉంటుంది. అయితే చర్చల స్థాయి, రహస్యం, సున్నితత్వం ఆధారంగా కుటుంబసభ్యులు అందులో పాల్గొనాలా, లేదా అనే విషయం ఆధారపడి ఉంటుంది. అధికారుల కుటుంబసభ్యులు జాతీయ భద్రతా చర్చల్లో పాల్గొనడం చాలా అరుదు. హెగ్సెత్ భార్య జెన్నీఫర్ గతంలో ఫాక్స్‌న్యూస్ ప్రొడ్యూసర్‌గా పనిచేశారు. అదే సమయంలో ఆయనను కలిశారు. 2019లో వీరు వివాహబంధంతో ఒక్కటయ్యారు. అనంతరం కొద్దికాలంపాటు ఆమె ఫాక్స్‌నేషనల్ వైస్‌ప్రెసిడెంట్‌గా వ్యవహరించారు.

# కొత్త పన్ను రేట్లు ఏప్రిల్1 నుంచి అమలు

## యుపిఐ చెల్లింపుల వ్యవస్థలోనూ మార్పులు

**న్యూఢిల్లీ, మార్చి 29:** కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి అమలుకు వస్తోంది. బడ్జెట్‌లోపొందుపరిచిన కొత్త పన్ను శ్లాబ్‌రేట్లు అమలవుతాయి. వీటితోపాటు యుపిఐ చెల్లింపుల వ్యవస్థలోకూడా మార్పులు వస్తున్నాయి. అలాగే యునిఫైడ్ పింఛన్ స్కీం వంటి కొత్త స్కీంలు కూడా అమలుకు రాబోతున్నాయి. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో కొత్తశ్లాబ్‌లను పన్నురేట్లను ప్రకటించిన సంగతి తెలిసిందే. వ్యక్తులు ఎవ్వరైనా 12 లక్షల వరకూ సాలీనా ఆదాయం పొందుతున్నవారిని పన్ను చెల్లింపుల వ్యవస్థనుంచి మినహాయించారు. ఇక వేతన జీవులు మాత్రం ప్రామాణిక తగ్గింపు 75 వేలవరకూ అనుమతులు వచ్చాయి. దీన్నిబట్టిచూస్తే ఎవరైతే సాలీనా 12.75 లక్షల జీతం పొందుతున్నారో వారు ఆదాయపు పన్నునుంచి మినహాయింపు పొందుతారు. ఆదాయపు పన్నులపరంగా నాలుగు లక్షలవరకూ ఎలాంటి పన్నులేదు. నాలుగు నుంచి 8 లక్షలవరకూ ఐదుశాతం,




ఎనిమిదినుంచి 12 లక్షల వరకూ పదిశా తం,12 నుంచి 16 లక్షలవరకూ 15శా తం, 16 నుంచి 20 లక్షలవరకూ 20శా తం, 20 నుంచి 24 లక్షలవరకూ 25శా తం, 24 లక్షలకు మించి ఆదాయం ఉన్న వారు 30శాతం చొప్పున పన్నులు చెల్లించే నిబంధనలు అమలుకు వస్తున్నాయి. గత ఏడాది ఆగస్టులోనే యూనిఫైడ్ పెన్షన్‌స్కీంను కేంద్రం ప్రారంభించింది. అయితే ఏప్రిల్ 2025నుంచి అమలుచేస్తామని ప్రకటించింది. ఈ వ్యవస్థ 23 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకుమేలుచేస్తుందని వెల్లడించింది. 25 ఏళ్ల కనీస సర్వీసు ఉన్న వ్యక్తులు 12నెలల సగటు జీతంలో 50శాతం పదవీవిరమణ అనంతరం పింఛన్‌గా వస్తుంది. మరింత భద్రత, సామర్థ్యంతోకూడినయుపిఐ చెల్లింపులు వ్యవస్థను ఎన్‌పిసిఐ ప్రకటించింది. ఇవన్నీ కూడా ఏప్రిల్ ఒకటినుంచే అమలుకు వస్తున్నాయి. థర్డ్‌పార్టీయుపిఐ ప్రొవైడర్లు అంటే ఫోన్‌పే, గూగుల్‌పే వంటివి ఎన్పీసీఐ నిబంధనలు ఖచ్చితంగా అమలుచేయాలి. అలాగే చెల్లుబాటులోలేని ఫోన్‌నెంబర్లను తొలగించాలన్న ఆదేశాలు అమలుచేస్తాయి. ఇన్ యాక్టివ్ నంబర్లను తొలగించాలని ఆదేశించింది. బ్యాంకులు, పిఎస్‌పి యాప్ మేర మొబైల్‌నంబర్ రద్దు, డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్‌లు వారి డేటాబేస్‌ను ఎన్పీసీఐ నిబంధనలక అనుగుణంగా అప్‌డేట్‌చేయాలని ఆదేశించింది. సుదీర్ఘకాలంగా ఇనాక్టివ్‌గా ఉన్న నంబర్లన్నింటినీ థర్డ్‌పార్టీ యాప్‌లు కూడా తమ డేటాబేస్‌నుంచి తొలగించాలి. ఇక కొత్త ఆర్థికసంవత్సరంలో జిఎస్టీ వ్యవస్థ కూడా ప్రక్షాళనకు వస్తోంది. పన్ను చెల్లింపుదారులకు మరింతభద్రత కల్పించేందుకు జిఎస్టీపోర్టల్‌లోమల్టీ ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ ప్రవేశపెడుతోంది. ఈవేబిల్లులు 180 రోజులకు మించకుండా జారీ అవుతాయి. మూలవనరులవద్ద పన్ను తగ్గింపునకు సంబంధించి జీఎస్టీఆర్ 7 దాఖలు ద్వారా నెలలతరబడి వేచి ఉండాల్సిన అవసరం లేదు. ప్రమోటర్లు, డైరెక్టర్లు జిఎస్టీ సువిధా కేంద్రానికి వెళ్లి బయోమెట్రిక్ ఆథెంటికేషన్ చేసుకోవచ్చు.

# బంగ్లా మాజీ పిఎం షేక్ హాసీనాపై సిఐడి కేసు

**ఢాకా, మార్చి 29:** దేశం విడిచి పారిపోయిన బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హాసీనాపై అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. మహ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కుట్ర పన్నుతున్నారనే అభియోగంపై హాసీనాతోపాటు మరో 72 మందిపై కేసులు నమోదైనట్లు అక్కడి ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. 'కుట్ర వ్యవహారంలో షేక్ హాసీనాపై ఢాకా మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో కేసు నమోదైంది. కోర్టు ఆదేశాల మేరకు దీనిపై క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సిఐడి) విచారణ ప్రారంభించింది' అని పోలీసు ఉన్నతాధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు. గతేడాది డిసెంబరు 19న షేక్ హాసీనా ఆన్‌లైన్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సిఐడికి స్పష్టమైన సమాచారం ఉంది. 'జాయ్ బంగ్లా బ్రిగేడ్' పేరుతో వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా బంగ్లాలో మళ్లీ హాసీనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్నది ఆ సమావేశం ముఖ్య ఉద్దేశం. ఈ నేపథ్యంలో ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు హాసీనా కుట్ర పన్నుతున్నారంటూ



సిఐడి ఆమెపై కేసు నమోదు చేసింది. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటు చేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో గతేడాది ఆగస్టు 5న దేశం వీడిన షేక్ హాసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి విదితమే. ఈ క్రమంలో హాసీనాతోపాటు ఆమె మంత్రివర్గంలో ఉన్న నేతలు, సలహాదారులు, సైనికాధికారులపైనా నేరారోపణలు నమోదయ్యాయి. ఈ క్రమంలో ఢాకా కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ క్రైమ్స్‌ట్రైబ్యునల్ (ఐసిటి) ఇప్పటికే ఆమెకు అరెస్టు వారెంట్ జారీ చేసింది.



# ఇంద్రకీలాద్రిలో అమ్మవారికి పుష్పార్చన

**ఇంద్రకీలాద్రి, మార్చి 29, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో 30 నుండి ఏప్రిల్ 7 వరకు వసంత నవ రాత్రోత్సవాలు నిర్వహిస్తామని ఈవో కె రామచంద్రమోహన్ శనివారం తెలిపారు. మార్చి 30న ఉగాది పర్వదినం రోజున ప్రారంభమయ్యే ఈ వసంత నవరాత్రోత్సవాల్లో వర్ణమయ పుష్పాలతో కొండపై కొలువైన కనకదుర్గమ్మకు ప్రత్యేక పుష్పార్చన నిర్వహిస్తామన్నారు. ఉగాది రోజున ఉదయం 3 గంటలకు శ్రీ అమ్మవారికి ఉపాలయాలలోని దేవతామూర్తులకు స్నప నాభిషేకం, అలంకారం, అర్చన, నివేదన, హారతి నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఉగాది పర్వదినాన ఉదయం 9 గంటలకు శ్రీ అమ్మవారి దర్శనం ప్రారంభమవు తుందన్నారు. ఉగాది పర్వదినం ఒక్కరోజు మాత్రం శ్రీ అమ్మవారి ఆర్జిత సేవలు ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతాయన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు నటరాజస్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన పూజా మండపంలో దేవస్థానం ఆస్థాన సిద్ధాంతి బ్రహ్మశ్రీ చల్లా శ్రీనివాస శర్మ పంచాంగం శ్రవణం చేస్తారని, మధ్యాహ్నం 4 గంటలకు మండప పూజ, అగ్ని ప్రతిష్టాపన, రుద్రహోమం (యాగశాలలో), సాయంత్రం 6 గంటలకు వెండి రథోత్సవం ( శ్రీ మల్లిఖార్జున మండపం నుండి ప్రారంభం) జరుగుతాయన్నారు. ఏప్రిల్ 5, చైత్రమాస శుద్ధ అష్టమి రోజున ఉదయం 6 గంటలకు ఇంద్రకీలాద్రి స్థిత క్షేత్రపాలక హనుమకు, ఘాట్‌రోడ్డు శ్రీ అభయాంజనేయ స్వామివార్లకు అభిషేకం, నాగవల్లీ దళార్చన (తమలపాకు అర్చన), ఏప్రిల్ 6న శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా ఉదయం 10 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు. ఏప్రిల్ 7న ఉదయం 9 గంటలకు పూర్ణాహుతి, ఉదయం 10.30 గంటలకు శ్రీరాముల వారి పట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తామన్నారు. పుష్పార్చన టికెట్లు భక్తులు ఆన్‌లైన్లో, దేవస్థానం ఆర్జిత సేవా టికెట్ల కౌంటర్లో పొందవచ్చన్నారు.

## బియ్యం కార్డుదారుల ఇకెవైసి నమోదుకు ఏప్రిల్ 30 వరకు గడువు పొడిగింపు

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** బియ్యం కార్డుదారుల ఈకేవైసీ నమోదుకు ఏప్రిల్ 30 పౌరసరఫరాలశాఖ వరకు గడువు పొడిగించింది. తొలుత ఈ నెల 31 వరకే సమయం ఉందని అధికారులు చెప్పినా గుంటూరు జిల్లాలో ఇంకా 1.50 లక్షల మంది మిగిలిపోయారు. చాలామందిలో సందేహాలు ఉండడం, ప్రస్తుతం పరీక్షల కారణంగా పిల్లలు అందుబాటులో లేకపోవడంతో ఇది అనివార్యమైంది. రేషన్ లబ్ధిదారులు ఈకేవైసీ నమోదు చేయించాలని కేంద్ర ప్రభుత్వం, సుప్రీం కోర్టు తీర్పుల ద్వారా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఎవరెవరు చేయించుకోవాల్సి ఉందో ఆ వివరాలను అధికారులు డీలర్లు, సచివాలయాల సిబ్బందికి పంపించారు. ప్రతీ సచివాలయం పరిధిలో కార్డుదారులను మ్యాపింగ్ చేశారు. ఒక దుకాణం పరిధిలో ఉన్నవారిని వేరే దుకాణానికి మార్చారు. పౌరసరఫరాల శాఖ అధికారులు మాత్రం లబ్ధిదారులు ఆయా సచివాలయాల పరిధిలోనే ఉంటారని భావించారు. తీరా చాలామంది వేరే ప్రాంతాలకు వెళ్లడం, ఫోన్ నంబర్లు లేకపోవడంతో ఈకేవైసీ పూర్తి కాలేదు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఈ ప్రక్రియను పట్టించుకోలేదు. చిన్నారుల వేలిముద్రలు అప్‌డేట్‌కాక : బియ్యం కార్డులోని వారంతా ఈకేవైసీ నమోదు చేసుకోవాలని చెప్పటంతో కార్డుదారులు పిల్లలను డీలరు వద్దకో, సచివాలయానికో తీసుకెళ్తున్నారు. ఐదేళ్ల లోపు చిన్నపిల్లలకు గతంలో తల్లిదండ్రుల వేలిముద్రలతో ఆధార్ విశిష్ట గుర్తింపు సంఖ్యను కేటాయించారు. ఇందులో చాలామంది ఐదేళ్ల తర్వాత వారు పిల్లల వేలిముద్రలను అప్‌డేట్ చేయలేదు. దీంతో వీరు ఆధార్ కేంద్రాలకు వెళ్లాల్సి వస్తోంది.

# నేషనల్ క్రికెట్ అకాడమీకి ఎంపికైన జగ్గయ్యపేట యువకులు

### - అభినందించిన కేశినేని చిన్ని, నెట్టెం రఘురామ్, శ్రీరాం రాజగోపాల్



వరుణ్ సాత్విక్, రాజేష్‌లను అభినందిస్తున్న విజయవాడ ఎంపి కేశినేని చిన్ని, నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, మార్చి 29, ప్రభాతవార్త :** నేషనల్ క్రికెట్ అకాడమికి (ఎన్‌సిఏ) ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన ఇరువురు యువకులు టి వరుణ్ సాత్విక్, ఎన్ రాజేష్ ఎంపికయ్యారు. ఈసందర్భంగా శనివారం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, విజయవాడ ఎంపి కేశినేని చిన్ని, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అభినందించారు. అండర్ 19 ఆల్ ఇండియా స్థాయి కుచ్ బెహర్ ట్రోఫీలో ఆంధ్ర రాష్ట్ర జట్టు నుండి ఉత్తమ ప్రతిభ కనపర్చిన ఆరుగురు క్రీడాకారులను ఎన్‌సిఏ ఎంపికచేసింది. వీరిలో ఇరువరు సాత్విక్, రాజేష్ జగ్గయ్యపేటకు చెందినవారు. వరుణ్‌సాత్విక్ ఆరు మ్యాచ్‌లలో 470 అత్యధిక పరుగులు చేశాడు. రాజేష్ స్పిన్ బౌలర్‌గా రాణించి ఆరు మ్యాచ్‌లలో అత్యధికంగా 34 వికెట్లు తీయటం ద్వారా ఎన్‌సిఏకి ఎంపికయ్యారు. కాగా ఈకార్య క్రమంలో కోచ్ రాజేంద్రప్రసాద్, బివి సుధీర్, కుంచపు హరి తదితరులు పాల్గొన్నారు జగ్గయ్యపేట పట్టణం లోని అమ్మాణి కళాశాలలో శనివారం ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కేంద్రంను ప్రారంభించారు. ఈకార్యక్రమం లో ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, మాజీ వైస్‌చైర్మన్ నూకల కుమారరాజ, యాజమాన్య ప్రతినిధులు కొత్తమాసు మల్లిఖార్జునరావు, రంగాపురం రాఘవేంద్ర, పెనుగొండ సతీష్, జూటూరి అబ్బులు, కెఎన్ రమేష్, జె తిరుపతిరావు, సుధీర్‌బాబు, రాజు, రామతులసి పాల్గొన్నారు. తెలుగు ప్రజల రుణం తీర్చు కునేందుకు తెలుగుదేశం పార్టీ అవిర్భవిం చిందని పలువురు టిడిపి నాయకులు అన్నారు. పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమాల్లో ప్రధాన నాయకులు రాజగోపాల్, రాఘవేంద్ర, శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## మానవసేవే మాధవ సేవ స్ఫూర్తితో ఎన్టీఆర్ స్మారక ట్రస్ట్

### - సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి



కుప్పంలో ట్రస్ట్ తరపున శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందిస్తున్న నారా భువనేశ్వరి

**కుప్పం, మార్చి 29 ప్రభాతవార్త** మానవసేవే మాధవసేవ అని దివంగత ఎన్టీఆర్ స్ఫూర్తితో ఎన్టీఆర్ స్మారక ట్రస్ట్ పనిచేస్తోందని సిఎం చంద్రబాబునాయుడు సతీ మణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజి ంగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా శనివారం కుప్పం టిటిడి కళ్యాణ మండపంలో చిరువ్యాపారులకు తోపుడుబళ్లు, కుట్టుశిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్లు, పలు వురు దివ్యాం గులకు ట్రైసైకిళ్లను ఆమె ట్రస్ట్ తరపున పంపిణీ చేశారు. ఈసందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ 28 ఏళ్ల క్రితం సిఎం చంద్రబాబు నాయుడు ఆలోచనలు, సహకారంతో ఎన్టీఆర్ ట్రస్ట్ స్థాపించామన్నారు. అప్పటినుంచి పేదలకు, ప్రజలకు ట్రస్ట్ తరపున ఇతోధికసాయంతో పాటు సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఎంతోమంది దాతలు ట్రస్ట్‌కు సహకారం అందిస్తున్నారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు రక్తదాన శిబిరాలు సైతం నిర్వహిస్తున్నామన్నారు. రక్తదానం ఎంతో గొప్పదన్నారు. రక్తదానం చేసేవారు ఎంతోమంది జీవితాలను వెలిగించవచ్చన్నారు. ట్రస్ట్ తరపున అర్థరాత్రి అయినా ఆపదలో ఉన్న వారికి తమ వాలంటీర్లు రక్తాన్ని ఉచితంగా సరఫరా చేస్తున్నారన్నారు. ట్రస్ట్ ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటుచేసి ఇప్పటిదాకా 7531మందికి శిక్షణ ఇపి ్పంచగా 2500మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య క్లినిక్‌ల ద్వారా 1.60లక్షల మందికి ఉచిత వైద్య సేవలు అందించామన్నారు. ఇందుకై 4.2కోట్లు ఖర్చు చేశామన్నారు. ట్రస్ట్ ద్వారా 14056వైద్య శిబిరాలు నిర్వహించగా 20లక్షలమందికి ప్రయోజనం కలిగిందన్నారు. ఇందుకు 22.43కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్‌చే గండిపేటలో స్కూల్, మహిళా డిగ్రీ కాలేజ్, చల్లపల్లిలో పాఠశాల నిర్వహిస్తున్నట్లు చెప్పారు.



## పాస్టర్ ప్రవీణ్ సెల్ఫ్ యాక్సిడెంట్

### ఐ.జి అశోక్ కుమార్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో మార్చి 29, ప్రభాతవార్త** ప్రముఖ క్రైస్తవ మత ప్రచారకుడు పగడాల ప్రవీణ్ కుమార్ సెల్ఫ్ యాక్సిడెంట్ వలన మృతి చెంది ఉంటాడని ఐ.జి. అశోక్ కుమార్ తెలిపారు. దీనిపై జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ నర్సింహ కిషోర్ కలిసి ఐజి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. దీనిలో ఐజి మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ కుమార్ 24 హైదరాబాద్‌లో బయలుదేరి విజయవాడ నుండి రాజమహేంద్రవరం రావడా నికి మధ్య మూడు గంటలు ఏమి జరిగింది పూర్తి దర్యాప్తు జరుపుతుందన్నారు. ఆయన మృతదేహంపై రాపిడి గాయాలు ఉన్నట్లుగా పోస్ట్ మార్టం చేసిన వైద్యులు గుర్తించారని చెప్పారు. పోస్ట్ మార్టం వీడియో రికార్డింగ్ చేశామన్నారు. దీనిపై సామాజిక మధ్యమలలో రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ కుమార్ ప్రయాణం ప్రారంభం నుండి ప్రతి టోల్ ప్లాజా లో సీసీటీవీ ఫుటేజ్ లు తీసుకున్నామన్నారు. అయితే ఆయన ముందు వెనుక వెలుతున్న నాలుగు కార్లు వెతికే పనిలో ఉన్నాయని దీనితో పాటు ఇంకా పోస్టుమార్టం సంబంధించి పూర్తి నివేదిక రావాల్సి ఉందని వచ్చిన వెంటనే పూర్తి వివరాలు వస్తాయని చెప్పారు.

## రాష్ట్ర వ్యాప్తంగా కరువు ప్రభావిత మండలాలుగా ప్రకటించేందుకు సూత్రప్రాయ నిర్ణయం

### రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా



**సిసోడియావిజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్ర వ్యాప్తంగా కరువు ప్రభావిత మండలాలుగా ప్రకటించేందుకు సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నామని రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా వెల్లడించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ కార్యాలయంలో శుక్రవారం హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహించిన కరువు ప్రభావ కమిటీ సమావేశంలో ఆయన ఈ ప్రకటన చేశారు. కరువు మండలాలకు సంబంధించి అధికారిక ఉత్తర్వులు రెండు మూడు రోజుల్లో వెలువడనున్నాయన్నారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ.. జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖలు సమర్పించిన నివేదికలను కమిటీ నిశితంగా పరిశీలించిందన్నారు. ప్రభుత్వం ఎండల తీవ్రత ప్రభావిత మండలాల కోసం అవసరమైన చర్యలను తీసుకోవడానికి కట్టుబడి ఉందన్నారు. ఈ సమావేశం పరిస్థితులను సమగ్రంగా అంచనా వేసి, సాంకేతిక పరిశీలన ఆధారంగా నిర్ణయం తీసుకునేందుకు కీలకంగా నిలిచిందన్నారు. అదనంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన నివేదికలను తాము దృష్టిలో ఉంచుకుని, వర్షపాతం లోటు, పంటల నష్టం, భూగర్భ జలాల స్థాయి, వ్యవసాయ స్థితిగతులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. "డ్రౌట్ మేనేజ్‌మెంట్ మాన్యువల్ ప్రకారం, రైతులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం వేసవి తీవ్రతను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తోందని, ఒకసారి అధికారిక ప్రకటన వెలువడిన వెంటనే ప్రభుత్వం తగిన విధంగా సహాయ చర్యలు చేపడుతుందన్నారు. అవసరమైన నిధులు, సబ్సిడీలు, సహాయక కార్యక్రమాలను అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## కేంద్ర కార్యాలయానికి చేరిన తిరువూరు టిడిపి పోరు

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తపతినిధి:** తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ వ్యవహారశైలిపై తెలుగుదేశం అధిష్టానం తీవ్ర అసహనం ఉంది. తిరువూరు నియోజకవర్గంలో కొలికపూడి సొంత పార్టీలోనే తీవ్ర అసంతృప్తి ఉంది. ఈ క్రమంలో 48 గంటల్లో ఏఎంసీ మాజీ ఛైర్మన్ రమేశ్‌రెడ్డిపై చర్యలు తీసుకోకపోతే తాను పార్టీకి రాజీనామా చేస్తానని కొలికపూడి అల్టిమేటం జారీ చేయడాన్ని అధినాయకత్వం తీవ్రంగా పరిగణించింది. గత 10 నెలలుగా తిరువూరులో చోటుచేసుకున్న ఘటనలు, క్షేత్రస్థాయి పరిస్థితులు, కొలికపూడి వ్యవహారశైలిపై నివేదిక ఇవ్వాల్సిందిగా మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, ఎంపీ కేశినేని శివనాథ్, పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త మంతెన సత్యనారాయణరాజుల్ని అధిష్ఠానం ఆదేశించింది. తిరువూరులో జరుగుతున్న వ్యవహారాలు, పార్టీ కార్యకర్తల అభిప్రాయాలు, కొలికపూడిపై వస్తున్న ఆరోపణలు, తరచూ వివాదాల్లో చిక్కుకుంటున్న ఆయన తీరుపై పార్టీ ఇప్పటికే వివిధ మార్గాల ద్వారా నివేదిక తీసుకున్నట్లు తెలుస్తోంది.

## పార్టీల ఫిరాయింపులు సమకాలీన రాజకీయాల్లో అలవాటుగా మారాయి:మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీల ఫిరాయింపులు సమకాలీన రాజకీయాల్లో ఓ అలవాటు,అభిరుచులుగా మారాయని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో రాజకీయ పార్టీల నేతలు వారి అజెండా ప్రాతిపదికన ఎన్నికలకు వెళ్లేవారని అన్నారు. ఇప్పుడు కేవలం కొంతమంది నాయకుల పేర్లతో వెళ్తున్నారని చెప్పారు. అధికారంలోకి వస్తే ఈ పనులు చేస్తామని చెప్పేవాళ్లు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. ఇప్పుడు పార్టీలు మారడం బాగా అలవాటుగా మారిందన్నారు. పార్టీ ఫిరాయింపులు అనేవి ప్రజాస్వామ్య విరుద్ధం.. ఇటీవల మంచినీళ్లు తాగినంత ఈజీగా పార్టీ మారిపోతున్నారని వెంకయ్యానాయుడు షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆ పార్టీలో వారు ఇటు.. ఈ పార్టీలో వారు అటు.. రావడం పరిపాటిగా మారిందని వెంకయ్యానాయుడు ఆరోపించారు. పార్టీ ఫిరాయింపులను నిషేధిస్తూ... చట్టం తేవాలని కోరారు. ప్రస్తుతం ఉన్న చట్టాల్లో లొసుగులు ఉండటంతో.. వాటిని చూసుకుని మారిపోతున్నారని విమర్శించారు. పార్టీ మారినా పదవులు తీసుకోకుండా ఉంటే... అది ఉల్లంఘన కింద రాదంట అని చెప్పారు. ఎంతమంది పార్టీలు మారినా... ఆ పదవికి రాజీనామా చేయాలనే విధంగా చట్టం చేయాలని అన్నారు.

# తిరుమల సమాచారం

## వెంకన్న సన్నిధిలో నేడే 'విశ్వావసు' ఉగాది వేడుకలు - విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు




**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగునూతన సంవత్సరం "విశ్వావసునామ" ఉగాది పర్వదినం వేడుకలు తిరుమల ఆలయంలో ఘనంగా జరగనున్నాయి. ఆదివారం ఉగాది ఆస్థానం శాస్త్రోక్తంగా ఆలయ అర్చకుల నిర్వహించనున్నారు. శీనివాసుడు కొలువైన ఆనందనిలయంలోపల బంగారు వాకిలిలో నేటి తెల్లవారుజామున 3గంటలకు సుప్రభాతం అనంతరం ఆలయ శుద్ధి చేస్తారు. ఉదయం 6గంటలకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారికి ,విశ్వక్సేనుల వారికి విశేష సమర్పణ జరుగుతుంది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు విమానప్రా కారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశిస్తారు. ఆ తరువాత వెంకన్న మూలవిరాట్టుకు ,ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపజేస్తారు. ఆ తరువాత పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలివద్ద ఆగమపండితులు, అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. నేడు ఆలయంలో స్వామివారికి జరిగే ఆర్జితసేవలు కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం టిటిడి రద్దు చేసింది. ఉగాది పర్వదినం పురస్కరించుకుని నేటి ఉదయం విఐపి బ్రేక్ దర్శనాలు టిటిడి రద్దు చేసింది.

దర్శనాలకు సంబంధించి సిఫార్సు లేఖలు స్వీకరించలేదు. కేవలం ప్రోటోకాల్ పరిధిలోని విఐపిలను మాత్రమే అనుతిస్తారు. దేవలోకంలో వైకుంఠాన్ని తలపించేలా కలియుగక్షేత్రం తిరుమలను టిటిడి అధికారులు అద్భుతంగా ఫల,పుష్ప అలం కరణలు, విద్యుద్దీపకాంతులతో ఆలయాన్ని చక్కగా తీర్చిదిద్దారు. అన్నిటికంటే మించి తిరుమల ఆలయం ఎదురుగా శ్రీరామచంద్ర మూర్తిని, గజరాజులు, గోమాత వంటి పుష్పాలతో అద్భుతంగా అలంకరిం చారు. ఆలయంలోపల, వెలుపల సువాసనల పుష్పాలతో బంగారువాకిలి, ఆనందనిలయం, వెండివాకిలి, ధ్వజస్తంభం, బలిపీఠం, మహద్వారం ,గోపురం ప్రాంతాలను ఆధ్యా త్మిక అనుభూతి కలిగించేలా తీర్చిదిద్దారు.

## స్వామివారి అనుగ్రహంతో శుభాలు కలగాలి



**తిరుమల,మార్చి 29ప్రభాత వార ప్రతినిధి:** కలియుగప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని శాసనమండలి ఛైర్మన్ మోషన్‌రాజు ఆకాంక్షించారు. శనివారం ఉదయం ఆయన విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో సినీనటి ఈషారెబ్బ



**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటి ఈసారెబ్బ,సినీ దర్శకుడు తరుణ్‌భాస్కర్ శనివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.తెలుగు నూతన సంవత్సరంలో అంతా శుభాలు కలగలని వేడుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయం వద్దకు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన ఆమెను చూడటానికి అభిమానులు ఉత్సాహం చూపారు.


## వేదాంత గురుకుల మహావిద్యాలయంలో వేదవిద్యకు దరఖాస్తులు

**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** శృంగేరి శారదాపీఠం ఆధ్వర్యంలో పల్నాడు జిల్లాలోని మాదిపాడు గ్రామంలో వేదవేదాంత గురుకుల మహావిద్యాలయంలో వేదవిద్యనభ్యసించడానికి ఆసక్తి గల వారినుండి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు ధర్మాధికారి ఆచార్య డివిఆర్ శేషాద్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల్లోని తెలుగు విద్యార్థులకు ఇది ఓ సువర్ణ అవకాశమన్నారు. శనివారం తిరుపతిలో మీడియాప్రతినిధుల సమావేశంలో శేషాద్రి మాట్లాడారు. మహావిద్యాలయంలో వేద విద్యకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, వేదవిద్యఅభ్యసించదలచిన విద్యార్థులు 9963057025నంబర్‌కు వాట్సాప్ సందేశం పంపి మరింత సమాచారం పొందవచ్చని తెలిపారు. దరఖాస్తులను కూడా ఈ వాట్సాప్ ద్వారా విద్యార్థులు నమోదు చేసుకోవచ్చన్నారు. వివిధ శాఖల బోధన అవదుబాటులో ఉంటుందని, పరిశోధన కీలకంగా కొన సాగుతుందన్నారు. కృష్ణ యజుర్వేదం-తైత్తిరీయంశాఖ, శుక్లయజుర్వేదం-కాణ్వశాఖ, రుగ్వేదం-పాకలశాఖ వంటి వేదాలకు సంబంధించిన పూర్తిస్థాయి విద్య అందు బాటులో ఉంటుందన్నారు. ఏడాదికి ఇద్దరు ఘనాపాఠీలు, ముగ్గురు క్రమపాఠులు ఉత్తీర్ణ లవుతారని తెలిపారు. వేదవిద్యవికాసానికి 1993లో శృంగేరి శారదపీఠం ఆశీస్సులతో స్థాపించబడిందన్నారు. ఈ గురుకుల మహా విద్యాలయం వేదజ్ఞానం, సనాతనధర్మ పరిరక్షణ, అభ్యసన లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. గిరిజన విద్యార్థులకు ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేయనున్నామని ఆచార్య శేషాద్రి తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు హరితవనం, వేదవిద్యార్థులకు ప్రత్యేక వసతులు మహా విద్యాలయంలో కల్పించబడు తాయన్నారు. 2035 నాటికి ప్రపంచస్థాయి విద్యాసంస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా శృంగేరి జగద్గురువు సంకల్పిం చారన్నారు. నిజాయితీ, జవాబుదా రీతనం, కరుణ,పర్యావరణ పరిరక్షణ విలువలను పాటిస్తూ వేదవిద్యను ప్రచారం చేయడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

## గ్రీన్ ఎనర్జీ కారిడార్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహాయం అవసరం

### - విద్యుత్ శాఖ మంత్రుల సమావేశంలో కేంద్రాన్ని కోరిన మంత్రి గొట్టిపాటి



కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ అధ్యక్షతన వివిధ రాష్ట్రాలకు చెందిన ఇంధన శాఖ మంత్రులు సమావేశంలో మంత్రి

**విజయవాడ,మార్చి29.ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే గ్రీన్ ఎనర్జీ కారిడార్ కు కేంద్రం సహాయం చేయాలని కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ కు మంత్రి గొట్టిపాటి రవికుమార్ విజ్ఞప్తి చేశారు. ఇంధన శాఖ కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ అధ్యక్షతన వివిధ రాష్ట్రాలకు చెందిన ఇంధన శాఖ మంత్రులు లక్నోలో శనివారం సమావేశం అయ్యారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో డిస్కంలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి., డిస్కంలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం తీసుకుంటున్న చర్యల్ని కేంద్ర సహాయ మంత్రికి వివరించారు. గడిచిన ఐదేళ్లలో ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ రంగం సర్వనాశనం అయ్యిందని గొట్టిపాటి కేంద్రానికి వివరించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ.50,000 కోట్ల అప్పుల భారం డిస్కంలపై పడినట్లు తెలిపారు. జగన్ ప్రభుత్వంలో డిస్కంలకు రావాల్సిన సబ్సిడీలను కూడా సకాలంలో చెల్లించలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 11,352 కోట్లు డిస్కంలకు చెల్లించి వాటికి పునర్జీవం పోసినట్లు మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. అంతే కాకుండా ఈ ఏడాది ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో కూడా రూ.13,000 కోట్లకు పైగా విద్యుత్ రంగానికి కేటాయించామని తెలిపారు. డిస్కంలను అప్పుల ఊబిలో నుంచి బయట పడేసేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు.రాయలసీమ జిల్లాల్లో ఏర్పాట వుతున్న పునరుత్పాదక ఇంధన యూనిట్లలో ఉత్పత్తి అయిన విద్యుత్ ను ఉత్తరాంధ్ర వరకు వాడుకునేలా సరఫరా చేసేందుకు.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు, బ్యాటరీ స్టోరేజ్ విద్యుత్ ప్రాజెక్ట్ లకూ ఆర్థిక సహాయం చేయాలని కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ ను ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి కోరారు. అదే విధంగా ఇంటర్ స్టేట్ ట్రాన్స్ మిషన్ ఛార్జీలను తగ్గించాలన్నారు. ఈగివి ఛార్జీల తగ్గింపుతో ట్రాన్స్ కో బలోపేతం అవుతుందని తద్వారా రాష్ట్ర ఇంధన రంగానికి పునర్వైభవం వస్తుందని గొట్టిపాటి తెలిపారు.

## హైటెక్ సిటీ, ఎయిర్ పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణాలు విజనరీ లీడర్ బాబు చలువే

### టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యురాలు, హోంమంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ, మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీకి బలం, బలగం కార్యకర్తలేనని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు, హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. అవమానాలు, సంక్షోభాలెన్నొచ్చినా పసుపుజెండా రెపరెపలా డుతూనే ఉంటుందని ఆమె స్పష్టవ చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో 43వ టీడీపీ ఆవిర్భావ వేడుకలకు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు అనిత హాజరయ్యారు. అనంతరం ఆమె ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రజలకు 2047 నాటికి ఏం కావాలి.. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రాభివృద్ధి ఎలా జరగాలి అని ప్రణాళికలు వేసుకుంటూ ప్రతి ఒక్కరి భవిష్యత్ మార్చే దిశగా శ్రద్ధగా రాసుకుంటున్నవ్యక్తి చంద్రబాబు అన్నారు. మనకు ఏం కావాలో ఆలోచిస్తూ ఏజ్ ఈజ్ జస్ట్ ఏ నంబర్ అంటూ నడిపిస్తున్న నాయకుడు చంద్రబాబు అని చెప్పారు. "నేను కమ్యూనిస్టునో.. సోషలిస్టునో.. క్యాపిటలిస్టునో కాను.. ప్రజల మేలు కోరే హ్యూమనిస్టును" అని ఆనాడు ఎన్టీఆర్ చెబితే..ఆ మాటలను తూచా తప్పకుండా పాటిస్తూ.. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న చంద్రబాబు తనకి తండ్రి సమానులన్నారు. అమెరికాలోని ఇల్లినాయిస్ గవర్నర్ జిమ్ ఎడ్గార్ చంద్రబాబు దార్శనికతకు నిదర్శనంగా "నాయుడు డే"ని ప్రకటించిన విషయాన్ని హోంమంత్రి గుర్తుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ 2020 అన్నప్పుడు నవ్వారు.. ఇప్పుడు ఫలాలను కళ్లారా చూస్తున్నారన్నారు. హైటెక్ సిటీ,ఎయిర్ పోర్ట్,ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణాలు సహా హైదరాబాద్ అభివృద్ధి విజనరీ లీడర్ బాబు చలువేనన్నారు. పేదరిక నిర్మూలన , తలసరి ఆదాయం పెంపు లక్ష్యంగా పీ4 విధానాన్ని ఉగాది సందర్భంగా ప్రారంభించబోతున్నారని హోంమంత్రి పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 కు అమరావతి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలవడం ఖాయమని తెలిపారు. తరాలు మారినా చరిత్రలో అమరావతి పేరు వినగానే చంద్రబాబే గుర్తొచ్చేలా అభివృద్ధి చేసి చూపుతారన్నారు. 2020 విజన్ గురించి మాట్లాడుకునే సమయానికి తానొక సాధారణ స్టూడెంట్ అని.. ఆ కల తీరే సమయానికి మహిళా అధ్యక్షురాలిగా చంద్రబాబు పక్కన కూర్చునే స్థాయికి ఎదిగానన్నారు.

# మట్టి పాత్రలు వాడండి.. ఆరోగ్యాన్ని రక్షించుకోండి

**గవర్నర్, సిఎం, మంత్రులకు మట్టి పాత్రలను పంపిణీ చేసిన బిసి సంక్షేమ శాఖ**

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రజలు మట్టి పాత్రలను వాడి ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మట్టిపాత్రలను ఉపయోగించి కుల వృత్తులను కాపా డాలని పిలుపునిచ్చారు. విశ్వావసు నామ ఉగాది పండగ సందర్భంగా శాలి వాహన కుమ్మరి సంఘం, బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతోపాటు మంత్రులు ఇతర ముఖ్యనేతలకు ఉగాది పండగకు ఉపయోగపడే కుండ, మట్టి పాత్రలను మంత్రి పంపిణీ చేశారు. మట్టిపాత్రల్లో.. మట్టికుండ, వాటర్ బాటిల్, జగ్, కప్పు ఉన్నాయి. ప్రతి ఒక్కరూ ఈ ఉగాది నుండి మట్టి పాత్రలను వాడాలని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కులవృత్తులను ప్రోత్స హించాలని సూచించారు.

**తెలుగు ప్రజలందరికీ విశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలు: మంత్రి పొన్నం ప్రభాకర్**

తెలుగు ప్రజలందరికీ బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలను తెలిపారు. ఈ విశ్వావసు నామ ఉగాది పండగ సందర్భంగా.. అందరికీ శుభం జరగాలని తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ఆశీర్వాదం కోరుతున్నానని తెలిపారు. ప్రజాపాలనలో తీసుకున్న అనేక కార్యక్రమాలు ప్రజల బాగుకొరకు, ప్రజలకు మంచి జరగాలని భవిష్యత్ పునాది ఉగాది పండగ ఉండాలన్నారు. ఉగాది పండగ పూట సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభిస్తున్నామని.. ప్రజాపాలన ప్రభుత్వంలో అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. సంక్షేమం-అభివృద్ధి జోడెద్దు లలాగా కార్యక్రమాలు జరుగుతున్నాయని.. ప్రజలంతా పాడి పంటలతో, సమృద్ధి వర్షాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజలందరికీ వృత్తిపరంగా, వ్యవహారపరంగా తెలంగాణ.. రైజింగ్ తెలంగాణగా ముందుకు కొనసాగాలని.. ఉగాది పండగ మన అందరికీ శుభం కలగాలని ఈ విశ్వావసు నామ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.



ఏర్పాట్లను పర్యవేక్షి స్తున్న జిల్లా ఎస్పీ నరసింహ

# నేడు హుజూర్‌నగర్‌కు సిఎం రేవంత్‌రెడ్డి రాక

**1500 మంది పోలీసు బలగాలతో పహారా**

**హుజూర్‌నగర్ (గరిడేపల్లి), మార్చి 29, ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ పట్టణానికి ఆదివారం ఉగాది పండుగ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తుండటంతో అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేశారు..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. దీనికోసం ప్రభుత్వ యంత్రాంగం అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అంతా సిద్ధం చేశారు. సభా ప్రాంగణాన్ని రాజీవ్ ప్రాంగణంగా నామకరణం చేశారు. రెండు రోజులుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్నగర్ లో ముఖ్యమంత్రి కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు. గత మూడు రోజులుగా జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ తో పాటు జిల్లా ఎస్పీ నరసింహ, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి హుజూర్నగర్ సి ఐ చరమందరాజు పట్టణంలోనే మకాం వేసి ఎప్పటికప్పుడు అన్ని కార్యక్రమాలను అవసరమైన ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కే నరసింహ శనివారం మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ అన్ని రక్షణ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను, మార్గాలను, సభా ప్రాంగణాన్ని, పార్కింగ్ ప్రదేశాలను, హెలిపాడ్ ప్రదేశాన్ని పరిశీలించినట్లు తెలిపారు. 1500 పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఇతర శాఖల సిబ్బందితో సమన్వయంగా పనిచేసే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సభకు వచ్చే వాహనాల తో ఎలాంటి ఇబ్బంది కలగకుండా

# లైసెన్స్ పునరుద్ధరణకు లంచం

**అడ్డంగా దొరికిన మార్కెట్ కమిటీ సెక్రటరీ**

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** పండ్ల వ్యాపారం లైసెన్స్ పునరుద్ధరణ కోసం లంచం డిమాండ్ చేసిన వ్యవసాయ మార్కెట్ సెక్రెటరీ అవినీతి నిరోధక శాఖ అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. ఔట్సోర్సింగ్ ఉద్యోగి సెక్యూరిటీ గార్డ్ ద్వారా వ్యాపారి నుండి 60000 నగదు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కరీంనగర్ వ్యవసాయ మార్కెట్లో రెండేళ్లుగా ఫ్రూట్ మార్కెట్ కూడా నిర్వహిస్తున్నారు. వ్యాపార నిర్వహణ కోసం లైసెన్స్ కలిగిన వ్యాపారి తిరిగి పునరుద్ధరించుకునేందుకు మార్కెట్ కమిటీ సెక్రటరీ సంప్రదించగా డబ్బులు డిమాండ్ చేశారు. వ్యాపారం చేసుకోవడానికి లైసెన్సు తప్పనిసరి కావడంతో చేసేది లేక ఆ వ్యాపారి డబ్బులు ఇచ్చేందుకు అంగీకరించి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు శనివారం వ్యాపారి వద్ద నుంచి లంచం డబ్బులు తీసుకుం టుండగా దాడులు నిర్వహించి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వ్యవసాయ మార్కెట్ సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ పురుషోత్తం, మార్కెట్ కమిటీ సెక్యూరిటీ గార్డ్ కరివేద శ్రీనివాస్ రెడ్డి ద్వారా డబ్బులు తీసుకుంటుండగా పట్టుకొని రసాయనిక పరీక్షలు నిర్వహించారు. లంచం తీసుకున్నట్లు నిర్ధారణ కావడంతో ఇద్దరినీ అదుపులోకి తీసుకొని ఎసిబి కార్యాలయానికి తరలించారు. పూర్తి విచారణ అనంతరం నిందితులిద్దరిని కరీంనగర్ ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నట్లు డిఎస్పీ రమణమూర్తి తెలిపారు.




# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సకాలంలో పరిష్కరించాలి

**రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చెర్మన్ బక్కి వెంకటయ్య**

**సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సమీక్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సకాలంలో పరిష్కరించాలని, ఫిర్యాదులపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి సంబంధిత నిందితులను అరెస్టు చేయాల్సి ఉంటుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చెర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, డిసిపి, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కే.లక్ష్మీ ్మనారాయణ, కుత్రం నీలాదేవి, రేణిగుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్‌లతో కలిసి జిల్లా అధికారులతో కలిసి ఆయన సమీక్ష చేశారు. పెద్దపల్లి జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్సీవర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను అదనపు కలెక్టర్ వివరించారు. చెర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, జిల్లాలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.




# కవిత లెక్క తప్పింది.. అందుకే నిజామాబాద్‌లో ఓడించారు

**మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవర్తి**

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** తెలంగాణ అప్పు సిఎం తప్పు చెబుతున్నారు అని కవిత అంటున్నారని, అయితే కవిత లెక్క తప్పింది కాబట్టే నిజామాబాద్ లో ఓడించారని మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవర్తి అనిల్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాటవ్లాడారు. తెలంగాణ అప్పు నాలుగున్నర లక్షల కోట్లు అని కవిత చెబుతుందని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు తర్వాతా 90వేల కోట్లుగా ఉందని, ఎఫ్ఆర్‌బిఎం 78వేల కోట్లు ఎస్‌పివి 11 వేల కోట్లు, కార్పొరేషన్ లోన్లు 5వేల కోట్లుగా పేర్కొంటున్నారు. రాష్ట్రాన్ని మీకు అప్పగిస్తే 7లక్షల 28వేల కోట్ల అప్పు పదేళ్లలో చేశారన్నారు. కార్పొరేషన్‌లోన్లు ఒక లక్ష 27వేల కోట్లుగా ఉందన్నారు. కార్పొరేషన్లకు ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందన్నారు. అవేకాక ఇతర అప్పులు కూడా కార్పొరేషన్‌లు చేశాయన్నారు. గతంలో ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ పదవి విరమణ రోజునే వచ్చేదని, కానీ బిఆర్ఎస్ హయంలో అలా చేయలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, పెండింగ్ బిల్లులు, అగ్రికల్చర్ ఉచిత కరెంట్ చెల్లించాల్సింది లక్ష కోట్లుగా ఉందన్నారు. పదేళ్లలో మీరు చేసిన అప్పు 8లక్షల 19 వేల ఒక వంద 58 కోట్లుగా ఉందని మండిపడ్డారు.

# అధికారులంతా జవాబుదారీతనంతో పనిచేయాలి

**నేటి నుండి రేషన్‌కార్డుదారులకు ఉచితంగా సన్నబియ్యం**

**ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు**



శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు

**మంథని, ప్రభాతవార్త:** చట్టానికి లోబడి అధికారులంతా జవాబుదారీతనంతో పని చేయాలని ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లా డుతూ ప్రజలకు ఉపయోగపడే కార్యా లయాల నిర్మాణ పనులను ప్రజా ప్రభు త్వం చేపడుతుందని మంత్రి తెలిపారు. మంథని డివిజన్ కేంద్రంలో సమీకృత అధికారుల సముదాయం, నూతన ఆర్డిఒ కార్యాలయ నిర్మాణం చేపట్టామని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశంతో మాత్రమే ప్రభుత్వ కార్యా లయాలను నిర్మిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. అధికా రుల్లో జవాబుదారీతనం తీసుకుని రావ డానికి చర్యలు చేపట్టామని అన్నారు. చట్టానికి లోబడే అధికారులంతా పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. మండల కేంద్రాలలో కూడా కార్యాలయాలు అంతా ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా అనువైన స్థలాలను ఎంపిక చేయాలని మంత్రి కలెక్టర్‌కు సూచించారు. కమాన్‌పూర్ మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కార్యాచరణ చేపడతామని, దీనికి ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మంత్రి కోరారు. షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు ప్రతిపాదనలు పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. పాఠకుల కోసం ఆధునిక సౌకర్యాలతో గ్రంథాల యం నిర్మిస్తామని అందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని మంత్రి సూచించారు. ఉగాది నుండి రేషన్‌కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేయనున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ కమాన్‌పూర్ మండలంతో పాటు రామగిరి, ముత్తారం మండలాల్లో కూడా నూతన తహశీల్దార్ కార్యాలయాల భవనాలను నిర్మిస్తు న్నామని, మంథనిలో డివిజన్‌కు సంబంధించిన అన్ని కార్యాలయాలు ఒకేచోట ఉండే విధంగా సమీకృత కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నామని అన్నారు. మంథని రెవెన్యూ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

# 6, 7 తరగతుల బాలురకు ఇక ప్యాంట్లు

**నిక్కర్లకు బదులుగా ఇవ్వాలని విద్యా శాఖ నిర్ణయం**

**19,91,986 మందికి ఉచిత యూనిఫామ్స్ పంపిణీ**

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదివే 6, 7 తరగతి విద్యార్థులకు పాఠశాల విద్య శాఖ శుభవార్త చెప్పింది. ఇప్పటి వరకు వారికి పంపిణీ చేస్తున్న ఉచిత యూనిఫామ్స్‌లో నిక్కర్లకి బదులుగా ప్యాంట్లను పంపిణీ చేయాలని నిర్ణ యించింది. ఇందుకు సంబంధించిన ఇండెంట్‌ను ఇవ్వాలని పాఠశాల విద్య శాఖ అధికారులు టెస్కోకి లేఖ రాశారు.

రాష్ట్రంలో 6వ తరగతి చదివే విద్యార్థులు 92,448 మంది, 7వ తరగతి విద్యార్థులు 92,448 మంది ఉంటారని లెక్కలు వేసి వారికి ఇప్పటి వరకు నిక్కర్లను పంపిణీ చేసే వారమని.. ఇకపై వారికి ప్యాంట్లను ఇవ్వనున్న నేపథ్యంలో అందుకు అవసరమైన క్లాత్(గుడ్డ)ను సరఫరా చేయాలని లేఖలో పేర్కొంది.

అందుకు అవసరమైన మేజర్‌మెంట్లను కూడా వారికి పాఠశాల విద్య శాఖ లేఖలో పంపించింది. రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థలు, ఎయిడెడ్, ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్, మోడల్ స్కూల్స్, కస్తూర్బాగాంధీ బాలికా విద్యా లయాలు(కెజిబివి), అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్(యుఆర్ఎస్)లలో 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్స్‌ను సరఫరా చేస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలో వివిధ యాజ మాన్యాల పరిధిలో చదివే మొత్తం 19,91,986 మంది విద్యార్థులకు ఉచితంగా రెండు జతల యూనిఫామ్స్‌ను ప్రభుత్వం సరఫరా చేస్తున్న విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలోనే గత ఏడాది వరకు రాష్ట్రంలోని 6, 7 తరగతుల వారికి నిక్కర్లను 8 నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు ప్యాంట్లను పంపిణీ చేసే వారు. అయితే గత రెండు, మూడు సంవత్సరాలుగా 6, 7 తరగతులు చదివే బాలురకు కూడా నిక్కర్లకు బదులుగా ప్యాంట్లను సరఫరా చేయాలని అటు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాలు కూడా కోరుతున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది 2025-26లో 6, 7 తరగతులకు చెందిన బాలురకు నిక్కర్లకు బదులుగా .. ప్యాంట్లను పంపిణీ చేయాలని పాఠశాల విద్య శాఖ నిర్ణయించింది.

# విపక్షాలపై వివక్ష చూపొద్దు

**లోకసభ స్పీకర్ ఓంబిర్లాకు ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి లేఖ**




**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** పార్లమెంటరీ విధానాలు, ప్రజాస్వామ్య నిర్దిష్ట ప్రమాణాల అమలులో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తుందని, ఈ నేపథ్యంలో తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రస్తుత అధికార ప్రభుత్వం పార్లమెంట్ లోపల అనుసరిస్తున్న విధానాలు, స్థిరమైన ప్రజాస్వామ్య ప్రమాణాలను అమలు చేయడంలో విఫలమౌతుందని భువనగిరి ఎంపి చామలకిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు లోకసభ స్పీకర్ ఓం బిర్లాకు ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి లేఖ రాసారు. ప్రస్తుతం ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయంటూ లేఖలో పేర్కొన్నారు. దేశప్రజలకు ప్రాతినిధ్యం వహించే పార్లమెంట్ సభ్యులుగా తమరి దృష్టికి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యం విలువలను కాపాడేవిధంగా సమర్థంగా పనిచేయాల్సిన పార్లమెంట్‌లో పార్టీలకతీతంగా అందరు సభ్యులకు వివిధ అంశాలను సభ దృష్టికి తీసుకువస్తూ వాటిపై సమగ్రంగా చర్చించడానికి, మాట్లాడడానికి రాజ్యాంగబద్ధంగా సమాన అవకాశాన్ని కల్పించాల్సి ఉండగా సభలో ఇటీవల కొన్ని ఆందోళనకరమైన పరిణామాలు పార్లమెంటు పవిత్రతను నీరుగార్చేలా ఉన్నాయంటూ లేఖలో పేర్కొన్నారు. విపక్ష పార్టీలపై వివక్ష చూపకుండా పలు అంశాలను తమరి దృష్టికి తీసుకువస్తూ తక్షణ చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

లోక్‌సభలో ఉపసభాపతి నియామకం జరగకపోవడం.. 2019 నుండి ఉపసభాపతి పదవి ఖాళీగా ఉంది. రాజ్యాంగంలోని 93వ అధికరణం ప్రకారం ఎన్నిక జరగాల్సి ఉండగా ఉపసభాపతి లేకపోవడం ఒక ప్రమాదకరమైన దృష్టాంతాన్ని ఏర్పరుస్తోంది, ఇది సభ నిష్పక్షపాతతను మరియు పనితీరును ప్రభావితం చేస్తోందన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రధాన ప్రతిపక్ష నేత వేదికపై నిలబడినప్పుడు వారికి మాట్లాడే అవకాశాన్ని ఇవ్వాల్సిన సంప్రదాయాన్ని పదేపదే పట్టించుకోవడం లేదు. ఇది గత పార్లమెంటరీ ప్రవర్తనలకు భిన్నంగా ఉండటమే కాకుండా, సభలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని తగ్గిస్తుంది. ప్రతిపక్ష ఎంపిలు పాయింట్ ఆఫ్ ఆర్డర్ తీసుకురాగానే వారి మైక్రోఫోన్లు ఆఫ్ చేయడం ఒక సాధారణ ఘటనగా మారిపోయింది, అయితే అధికార పక్ష సభ్యులు మాత్రం స్వేచ్ఛగా మాట్లాడే అవకాశాన్ని పొందుతున్నారు. ఈ విధానం ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల గొంతు నొక్కడమే అవుతుందన్నారు.

# రిజర్వేషన్ల అంశంపై బిసి కుల సంఘాలతో సిఎం చర్చించాలి

**బిసి సంఘాల ప్రతినిధుల డిమాండ్**



బిసి సంఘాల ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్న ఆర్. కృష్ణయ్య, మధుసూదనాచారి, ఎల్.రమణ, వకుళాభరణం కృష్ణమోహన్, విజిఆర్ నారగోని, గుజ్జ సత్యం తదితరులు

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** బిసి రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకోవాలని చూడడం సరికాదని తెలంగాణ రాష్ట్ర బిసి సంఘాల అగ్రనేతలు పేర్కొన్నారు. శనివారం నగరంలో 96 బిసి కుల సంఘాలు, 30 బిసి సంఘాల సమావేశానికి జాతీయ బి.సి సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, బిసి సంఘం అధ్యక్షులు రాజారాం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ గురించి విస్తృతంగా చర్చించారు. అనంతరం ఆయా బిసి సంఘాల ప్రతినిధుల నుద్దేశించి బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్. కృష్ణయ్య, బిఆర్ఎస్ మండలి పక్షనాయకుడు మధుసూదనాచారి, ఎమ్మెల్సీ ఎల్.రమణ, బిసి కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్, బిసి సంఘం నేత వి.జి.ఆర్.నారగోని తదితరులు మాట్లాడారు. బిసి బిల్లు అమలు కోసం న్యాయ నిపుణులతో చర్చించి బీసీ బిల్లు అమలు చేయడంతో భిన్నా భిప్రా యాలు వ్యక్తం అవుతు న్నందున లోతుగా చర్చించి అమలు కోసం పగడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ఈ బిల్లులను కేంద్రానికి పంపి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకోవాలని చూడడం సరికాదు. బిసి కుల సంఘా లతో సిఎం రేవంత్‌రెడ్డి చర్చలు జరపాలన్నారు. బిహార్, తమిళనాడు ప్రభుత్వాలు గతంలో అను సరించిన విధాన ప్రక్రియను ఇక్కడ కూడా పాటించాలని కోరారు. ఈ ధపా సుప్రీం కోర్టుకు ఎవరైనా వెళ్లినా బీసీల కేసు గెలిచే అవ కాశం ఉంది. దీనిపై ఇంకా చర్చించాలి. పకడ్బంది చర్చలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఏప్రిల్ 4న జాతీయ విద్యావిధానంపై సదస్సు

**విద్యావేత్తలతో సెమినార్ నిర్వహించనున్న తెలంగాణ విద్యాకమిషన్**

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి)-2020ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ(బిజెపి).. దేశంలో కొత్త విద్యా విధానాన్ని తీసుకురావాలని భావించి.. 2020లో జాతీయ విద్యా విధానం-2020 పేరుతో ప్రతిపాదనలు చేసింది. ఎన్ఈపిని గత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కేంద్రం ఆమోదించింది కూడా. అయితే దేశంలోని చాలా రాష్ట్రాలు ఎన్ఈపిని అమలు చేయడం లేదు. తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలు అయితే ఏకంగా తాము ఎన్ఈపిని అమలు చేయబోమని కేంద్రానికి స్పష్టం చేశాయి. విద్యారంగంలో పలు సంస్కరణలతో ఎన్ఈపిని రూపొందించారు. ఎన్ఈపి తెలంగాణ రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ అమలు చేయలేదు. 2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇప్పటి వరకు ఎన్ఈపి అమలుపై స్పష్టత ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 4న ఎన్ఈపి-2020పై తెలంగాణ విద్యా కమిషన్ ప్రత్యేకంగా సదస్సును నిర్వహించనుంది. జాతీయ విద్యా విధానం-2020పై పలువురు విద్యావేత్తలు, సామాజిక వేత్తలు, విద్యారంగ నిపుణులతో ప్రత్యేక సెమినార్‌ను నిర్వహించాలని తెలంగాణ విద్యా కమిషన్ నిర్ణయించింది. సెమినార్‌లో ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ శాంతా సిన్హా, ప్రొఫెసర్ రమా మేల్కోటే, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మనన ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, అగ్రికల్చర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, టిజిపిఎస్‌సి కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ అమీర్ ఉల్లాఖాన్ వంటి ప్రొఫెసర్లతోపాటు పలువురు విద్యారంగ నిపుణులతో సెమినార్‌ను తెలంగాణ విద్యా కమిషన్ నిర్వహించనుంది. సెమినార్‌లో వక్తలు చెప్పిన అభిప్రాయాల మేరకు తెలంగాణ విద్యా కమిషన్ ప్రభుత్వానికి నివేదికను సమర్పించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. తద్వారా రాష్ట్రంలో ఎన్ఈపి అమలుపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.




సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్

# 'ఆపరేషన్ కగార్' హత్యాకాండలను ఆపాలి

**ఎన్‌కౌంటర్లపై సుప్రీంకోర్టు జడ్జిచే న్యాయవిచారణ జరిపించాలి: తెలంగాణ పౌర హక్కుల సంఘం డిమాండ్**

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 29, ప్రభాతవార్త:** మధ్యభారతంలో ఆపరేషన్ కగార్ పేరుతో కొనసాగిస్తున్న ప్రభుత్వ హత్యాకాండలను తక్షణమే ఆపాలని, 7 లక్షల మంది పారామిలట్రీ బలగాలను వెనక్కి పంపించాలని, ఎన్‌కౌంటర్ హత్యాకాండలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయవిచారణ జరిపించాలని తెలంగాణ పౌర హక్కుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు మాట్లాడుతూ సుక్మా జిల్లా గోందోడు ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ హత్యాకాండలో 20 మంది బలయ్యారని, 14 నెలల కగార్ హత్యాకాండలో 470 మంది చనిపోయారని, ఎన్‌కౌంటర్లన్ని ప్రభుత్వ హత్యలేనని, ఎన్‌కౌంటర్‌లో పాల్గొం టున్న పోలీసులందరిపై 302 హత్యానేరం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే ఈ బూటకపు ఎన్‌కౌంటర్లను ఆపాలని వారు డిమాండ్ చేశారు.

# త్రిశంకు స్వర్గంలో విఆర్వోలు

# జిఓ 129 వల్ల విఆర్వోలకు నష్టం

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** జిఒ నెంబరు 129 కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినట్టుగా లేదని, టిఆర్ఎస్ ప్రభుత్వ వారసులు జారీ చేసినట్టుగా ఉందని విఆర్ఓ జెఏసి చైర్మన్ గొల్కొండ సతీష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము శనివారం జారీ చేసిన జిఒ నెంబర్ 129 వలన రద్దయిన విఆర్వోల భవిష్యత్తును త్రిశంకుస్వర్గంలో నెట్టేశారని అన్నారు. స్పష్టత లేని జిఒల వలన ఎన్నో ఏళ్ల నుండి రెవెన్యూ శాఖలో ప్రజల సేవ చేస్తూ ప్రభుత్వ పథకాలను అద్భుతంగా అమలు చేస్తున్నటువంటి రద్దయిన విఆర్ఓల భవిష్యత్తును తుంగలోకి తొక్కేశారన్నారు.

గత సర్వీసుని పరిగణలోకి తీసుకోకుండా జిఓలో నిర్ధారించడం మా ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినట్టుగా తాము భావిస్తున్నామన్నారు. క్వాలిఫికేషన్‌లో పేరుతో ఎగ్జామ్ పేరుతో ఆత్మగౌరవం దెబ్బతీస్తూ విఆర్ఓలు తలెత్తి బతకకుండా అవమానపరుస్తూ కొంతమంది అధికారులు చేస్తున్న కుట్రలో భాగంగానే ఈ విధంగా ప్రభుత్వం ద్వారా ఉత్తర్వులు జారీ అవుతున్నాయన్నారు. జిఒలో తెలిపినటువంటి సర్వీసు జాబ్‌చార్ట్ మేటర్‌లో విలేజ్ అకౌంట్స్ లేని విధానాన్ని మళ్లీ జిఒలో అమలుపరచడం జిఒని తప్పుల తడకగా రూపొందించడం ప్రభుత్వానికి అవమానకరంగా ఉందన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకొని జిఒలో ఉన్నటువంటి తప్పిదాలను సరిదిద్ది ఎన్నో ఏళ్ల నుండి సర్వే చేస్తున్నటువంటి రద్దయిన విఆర్ఓలను పూర్తిస్థాయి సర్వీసులు కామన్ సీనియారిటీతో నియమించే విధంగా చర్య తీసుకోవాలన్నారు.

జిఒనెంబర్ 129 సవరణ చేసి ఎలాంటి ఎగ్జామ్స్ లేకుండా పూర్తిస్థాయి సర్వీస్‌తో పాటు రద్దయిన ప్రతి విఆర్ఓను గ్రామ రెవెన్యూ వ్యవస్థలో తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాము.

కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి రావాలని అహర్నిశలు కష్టపడి రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల శ్రమదానం చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురాగలిగాము ఏ ప్రభుత్వమైతే అధికారంలోకి తీసుకురాగలిగాము ఆ ప్రభుత్వం ద్వారానే అన్యాయానికి గురిగాక తప్పులేదు.. ఒకవేళ ప్రభుత్వం జిఓని సవరణ చేయకుండా అనాలోచిత విధానంతో అవగాహన లేని అధికారుల మాటలు నమ్మి ఇంకా విఆర్ఓలకు నష్టం చేయాలనుకుంటే ఉద్యమ బాట తప్పదన్నారు.

ఈ మేరకు చైర్మన్ గొల్కొండ సతీష్, జనరల్ సెక్రటరీ హరాలే సుధాకరరావు, అదనపు సెక్రటరీ పల్లెపాటు నరేష్ జనరల్ కాందారి బిక్షపతి వైస్ చైర్మన్, ఎస్కే మౌలాన వైస్ చైర్మన్, సర్వేశ్వర్ వైస్ చైర్మన్ ప్రతిభ, చింతల మురళి వైస్ చైర్మన్. వెంకట్ రెడ్డి వైస్ చైర్మన్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# 'రాబిన్‌హుడ్' సక్సెస్ మీట్

హీరో నితిన్ సమ్మర్ క్లీన్ ఫ్యామిలీ బ్లాక్ బస్టర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై బడ్జెట్‌తో నిర్మించారు. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక అతిథి పాత్రలో నటించారు. మార్చి 28న విడుదలైన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా బ్లాక్ బస్టర్ రెస్పాన్స్‌తో హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో సక్సెస్ ఫుల్ రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్‌మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్‌లో డైరెక్టర్ వెంకీ కుడుముల మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. రిలీజ్ అయిన మా రాబిన్ హుడ్ సినిమాకి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. మేము రెండు థియేటర్స్‌ని విజిట్ చేశాము. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. నితిన్ పెర్ఫార్మెన్స్‌తో పాటు వెన్నెల కిషోర్ రాజేంద్రప్రసాద్ ట్రాక్‌ని హిలేరియస్‌గా ఎంజాయ్ చేస్తున్నారు. అలాగే క్లైమాక్స్‌లో వచ్చే ఎమోషన్, ట్విస్ట్ ల గురించి గొప్పగా మాట్లాడుతున్నారు. ఆడియన్స్ రియాక్షన్ చూస్తున్నప్పుడు చాలా హ్యాపీగా అనిపించింది. సినిమాని చిన్నపిల్లలు కూడా చాలా ఎంజాయ్ చేస్తున్నారు. వార్నర్ క్యామియోకి కూడా చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఆయన ఎంట్రీకి థియేటర్ అదిరిపోయింది. ఇది ఫ్యామిలీ అందరికీ నచ్చే సినిమా. ఈ ఉగాదికి చాలా మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ అవుతుంది. అందరూ థియేటర్స్‌కి వెళ్లి సినిమా చూడండి. ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు అన్నారు. నిర్మాత వై రవిశంకర్ మాట్లాడుతూ, రిలీజ్ అయిన మా రాబిన్ హుడ్ సినిమాకి ప్రేక్షకులనుంచి అద్భుతమైనటువంటి రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా ఉంది. మేము సినిమాని థియేటర్స్‌లో చూసి వచ్చాం. ఆడియన్స్ అందరూ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. ఇదిఆడిటోరియంలో సూపర్‌హిట్ సినిమా. థియేటర్స్‌లో అందరూ ఎంజాయ్ చేసే క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్. ఫ్యామిలీయూత్ అందరూ వెళ్లి ఎంజాయ్ చేసే సినిమా. ఇందులో మంచి కథతో పాటు బ్యూటిఫుల్ సాంగ్స్ ఎంటర్టైన్మెంట్ ఫైట్స్ అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. ఈ సినిమా సమ్మర్‌కి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా నిలుస్తుందని నమ్ముతున్నాం. గ్రాడ్యుల్‌గా ఈ సినిమా పెరుగుతూ వెళ్తుందని గట్టిగా నమ్ముతున్నాం. డిస్ట్రిబ్యూటర్స్ అందరు కాల్ చేసి చాలా బాగుందని చెప్పారు. ప్రతి షోకి కలెక్షన్స్ ఇంప్రూవ్ అవుతున్నాయి. సినిమా ఖచ్చితంగా విన్నర్ అవుతుందని నమ్ముతున్నాం.



# అల్లు అర్జున్ 22యేళ్ల నటప్రస్థానం పూర్తి

విసుగును వీడి..విజయంకోరి.. విరామం ఎరుగక పనిచేయలోయ్.. అసాధ్యమనేది అసలే లేదని, చరిత్ర నేర్పెను పవిత్ర పాఠం అన్న కవి మాటలు లక్ష్యం దిశగా పయనం సాగించే ప్రతి వ్యక్తి విషయంలో అక్షర సత్యాలు. విజయ మనేది ఏ ఒక్కర్ని రాత్రికి రాత్రే వరించదు. తన బలము, బలహీనతలను బేరిజు వేసుకుని, జయపజయాలను సమానంగా స్వీకరిస్తూ, ఉన్నత లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదలతో శ్రమించే వ్యక్తులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు. ఆత్మ విశ్వాసంతో, సంకల్పంతో సాధించలేనిది ఏమీ లేదు అని నిరూపిస్తారు. సరిగ్గా పైన చెప్పిన విషయాలు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ విషయంలో అక్షర సత్యాలు. ఈ రోజు ఆయనకు ఐకాన్ స్టార్ అనే కిరీటం, ప్రపంచ స్థాయి గుర్తింపు, ఉత్తమ నటుడిగా నేషనల్‌అవార్డు.. ఇవన్నీ రాత్రికి రాత్రే వరించలేదు.. దీని వెనుక 22ఏళ్ల పట్టుదల, ఆత్మవిశ్వాసం, అనుకున్నది సాధించాలనే తపన అతన్ని కార్యో న్ముఖుడిని చేసింది. గంగోత్రిసమయంలో ఆయన ఓసాధారణ హీరో.. ఇప్పుడు ప్రపంచస్థాయి గుర్తింపు, భారతదేశంలో అత్యున్నత స్థానంలో ఉన్న హీరోల్లో ఒకరిగా నిలిచాడు. పుష్ప2 చిత్రంతో భారతదేశంలోనే అత్యధిక వసూళ్లు సాధించిన తొలిచిత్రంగా సరికొత్త రికార్డును నెలకొల్పి విజయపథంలో దూసుకెళ్లిన ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ తొలి చిత్రం గంగోత్రి విడుదలై నేటికి 22 ఏళ్లు అంటే నటుడిగా ఐకాన్‌స్టార్ 22 ఏళ్లు పూర్తిచేసుకున్నాడు. గంగోత్రి సినిమాతో తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన అల్లు అర్జున్, తనపై వచ్చిన విమర్శలను సవాల్‌గా తీసు కున్నాడు.. మలి చిత్రం ఆర్యలో తన మేకోవర్‌తో అందర్ని ఆశ్చర్య పరిచాడు. ఆ చిత్రంలో వన్‌సైడ్ లవర్ ఆర్యగా ఆయన నటనకు వచ్చిన ప్రశంసలు అన్నీ ఇన్నీ కావు. ఇక ఈ చిత్రమే ఆయన కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ నిలిచింది. ఇక సినిమా సినిమాకు ఇంతింతయు, నటుడింతయి అన్న చందాన తన స్టార్‌డమ్‌ను పెంచుకుంటూ ఎవరూ ఊహించని ఉన్నతస్థానంలో నిలిచాడు. ఈ రోజు ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ అంటే క్రేజీ పాన్ ఇండియా స్టార్, ఆయన డేట్స్ కోసం బాలీవుడ్‌లో కూడా ప్రముఖ నిర్మాణ సంస్థలు, దర్శకులు వెయిట్ చేస్తున్నారంటే ఆయన క్రేజ్ ఎలాంటిదో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇక అల్లు అర్జున్ ఆర్య2, పరుగు, బన్నీ, హ్యాపీ, వంటి కమర్షియల్ సినిమాల మధ్యలో వేదం వంటి కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సినిమాలో నటించి నటుడిగా మరో మెట్టు ఎదిగాడు. అంతేకాదు తెలుగు సినీ పరిశ్రమలో మొట్టమొదటి సారి సిక్స్ ప్యాక్ బాడీ చూపించిన హీరోగా దేశ ముదురులో కనిపించి అందరిని సంభ్రమాశ్చర్యాలకు గురి చేశాడు. అప్పట్లో ఆయన సిక్స్ ప్యాక్ హాట్ టాపిక్‌గా మారింది.



# 'అర్జున్ S/O వైజయంతి' ఫస్ట్ సింగిల్

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్‌ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ప్రదీప్ చిలుకూరిదర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఇటివలే రిలీజ్ చేసిన టీజర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ట్ చేయబోతున్నారు. ఈ సినిమా ఫస్ట్ సింగిల్ నయాల్ది సాంగ్‌ని మార్చి 31న రిలీజ్ చేస్తున్నారు. కళ్యాణ్ రామ్ స్టన్నింగ్ క్లాస్ లుక్‌లో, ఉగ్రూతలూగించే మాస్ డ్యాన్స్ చేస్తూ కనిపించిన పోస్టర్ అదిరిపోయింది. బ్యాక్ డ్రాప్ లో కార్నివాల్ వాతావరణం, డ్యాన్స్ ట్రూప్ పండుగ వైబ్ ని పెంచుతోంది. నాయల్ది మాస్ డ్యాన్స్ నంబర్ అని పోస్టర్ సూచిస్తోంది. ఈ సినిమా కోసం అజనీష్ లోక్‌నాథ్ బ్లాక్ బస్టర్ ఆల్బమ్ కంపోజ్ చేశారు. ఈ చిత్రంలో సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి రామ్ ప్రసాద్ సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు. ఎడిటింగ్ తమ్మిరాజు నిర్వహించగా, స్క్రీన్‌ప్లేను శ్రీకాంత్ విస్సా రాశారు. ఈ సినిమా రిలీజ్ డేట్ ని మేకర్స్ త్వరలో అనౌన్స్ చేస్తారు.

నటీనటులు: నందమూరి కళ్యాణ్ రామ్, విజయశాంతి, సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ప్రదీప్ చిలుకూరి, నిర్మాతలు: అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్ డీవోపీ: రామ్ ప్రసాద్, బ్యానర్లు: అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్, ఎడిటర్: తమ్మిరాజు, సమర్పణ: ముప్పా వెంకయ్య చౌదరి, స్క్రీన్ ప్లే: శ్రీకాంత్ విస్సా.






గౌరీ జి. కిషన్ నయా లుక్

# 'కథాసుధ' మీట్ ది ప్రెస్

కొత్త వారిని తయారు చేయడంలో ఆనందం వేరు. మంచి కథలకు, కొత్త టాలెంట్‌ని ఎంకరేజ్ చేయడానికి కథాసుధ గొప్ప వేదికఅన్నారు దర్శకేంద్రుడు కే రాఘవేంద్రరావు. కథాసుధకి సంబంధించిన టైటిల్, ప్రోమో లాంచ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ఈ ఈవెంట్‌లో బ్లాక్ బస్టర్ డైరక్టర్ అనిల్ రావిపూడి, డైరెక్టర్ సతీష్ వేగ్నేశ, బివిఎస్ రవి, తనికెళ్ళభరణితో పాటు కథాసుధ టీం అంతా పాల్గొన్నారు. ప్రెస్‌మీట్‌లో దర్శ కేంద్రుడు కే రాఘవేంద్రరావు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. బిగినింగ్ డేస్‌లో దర్శకుడు కావాలని అవకాశాల కోసం చాలా ఇబ్బంది పడతాం. ఎన్నో సక్సెస్ఫుల్ సినిమాలు తీసిన తర్వాత నాకు ఒక ఆలోచన వచ్చింది. పాత నీరు వెళ్లి కొత్త నీరు రావడం సహజం. మనం ఫ్యూచర్ లో ఏం చేయాలి అని ఆలోచిస్తున్నప్పుడు అప్పుడే ఈటీవీ కూడా స్టార్ట్ అయింది. ఈటీవీ ద్వారా రామోజీరావు, బాపినీడు, అజయ్ శాంతి అందరం కలిసి శాంతినివాసం సీరియల్ స్టార్ట్ చేశాం. కొత్త దర్శకుల్ని రచయితల్ని నటీనటుల్ని పరిచయం చేయొచ్చు అనే ఉద్దేశంతో చేసిన కార్యక్రమం ఇది. శాంతి నివాసం ద్వారా రాజమౌళిని పరిచయచేసి తర్వాత దర్శకుడిగా స్టూడెంట్ నెంబర్ వన్ సినిమాని చేయడం జరిగింది. దానికి బహుమతిగా రాజమౌళి బాహుబలి సినిమాని ఇచ్చారు. శాంతి నివాసం నుంచి ఇప్పుడు కలిసుందాం రా వరకు ఈటీవీకి నాకు ఆ అనుబంధం కొనసాగుతూనే ఉంది. యూట్యూబ్లో చాలా అద్భుతమైనటువంటి ప్రతిభావంతులు ఉన్నారు. ఇందులో నాలుగు ముప్పై నిమిషాల నిడివి గల సినిమాలు 17 రోజుల్లో తీశాం. కొత్త టాలెంట్‌ని ఎంకరేజ్ చేయడానికి కథా సుధా గొప్ప వేదిక. కొత్త దర్శకులు రచయితలు నటీనటులు దీంతో పరిచయం కావడం చాలా ఆనందంగా వుంది అన్నారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ప్రారంభమైన యాడాదిలోనే ఈటీవీ విన్ తనకంటూ ఒక డిఫరెంట్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. కుటుంబం అంతా కలిసి చూడదగ్గ హెల్దీ కంటెంట్ తో ఆకట్టుకుంటుంది. కథాసుధ చాలా గొప్ప ఆలోచన. మంచి కథలు, కొత్త ప్రతిభను తీసుకురావడానికి ఇది మంచి వేదిక. స్మాల్ స్క్రీన్ నుంచి బిగ్ స్క్రీన్‌కి వెళ్లాలని డ్రీమ్ అందరికీ ఉంటుంది. కానీ బిగ్ స్క్రీన్‌లో అద్భుతమైనటువంటి మరపురాని చిత్రాలను తీసిన దర్శ కేంద్రుడు రాఘవేంద్రరావు కొత్త ప్రతి పని ప్రోత్సహించడానికి ముందుకు రావడం నాకు చాలా ఇన్స్పైరింగ్‌గా అనిపించింది. ఆయన్ని చూసి చాలా నేర్చుకోవాలి. ఆయన తపనకి హ్యాట్సాఫ్.




# తెలుగు సినిమా అభివృద్ధిలో నా వంతు కృషి

కథా బలమున్న చిత్రాల్లో నటిస్తూ తెలుగు సినిమా అభివృద్ధిలో ఒక స్టార్ హీరోగా తన వంతు కృషి చేస్తానని అన్నారు హీరో విజయ్ దేవరకొండ. టీవీ9 ఢిల్లీలో నిర్వహించిన వాట్ ఇండియా థింక్స్ టుడే కార్యక్రమంలో గెస్ట్‌గా పాల్గొన్నారు విజయ్ దేవరకొండ. హీరోగా తన సక్సెస్, గ్లోబల్‌గా తెచ్చుకున్న గుర్తింపు, పాన్ ఇండియా ట్రెండ్‌లో టాలీవుడ్ క్రియేట్ చేస్తున్న సెన్సేషన్ వంటి అంశాలతో పాటు తన కొత్త సినిమా "కింగ్ డమ్" విశేషాలు ఈ కార్యక్రమంలో తెలిపారు విజయ్ దేవరకొండ. హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, హీరోగా గ్లోబల్ గుర్తింపు తెచ్చుకోవడం, ఇంతమంది అభిమానం పొందడం మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. ఎంతోమంది ప్రతిభావంతులు ఉన్నా, ఏ కొద్ది మందికో దక్కే అవకాశమిది. మనం అన్నిసార్లూ సక్సెస్ ఫుల్ సినిమాలు చేయకపోవచ్చు. కానీ ప్రతి సందర్భంలో ప్రేమించే ఫ్యాన్స్ ఉండటం నా అదృష్టం. స్టార్‌గా ఎదిగిన తర్వాత నాలో కలిగిన ఫీలింగ్ ఒక రిలీఫ్ లాంటిది. మనం సాధించాల్సింది సాధించిన తర్వాత దక్కే సంతృప్తి అది. ఇప్పుడున్న టెక్నాలజీలో ప్రపంచం చాలా చిన్నదైంది. మనం రీ డ్రామాస్ చూస్తున్నాం, కొరియన్ బీటీఎస్‌ను ఇష్టపడుతున్నాం. అలాంటప్పుడు సౌత్ సినిమాను నార్త్ ప్రేక్షకులు అభిమానించడంలో ఆశ్చర్యం లేదు. సక్సెస్, ట్రెండ్ అనేది ఒక సర్కిల్ అయితే అందులో ఇప్పుడు టాలీవుడ్ వంతు వచ్చింది. రేపు మరో ఇండస్ట్రీ లీడ్ తీసుకోవచ్చు. మనదగ్గర ప్రతిభావంతులైన దర్శకులు ఉన్నారు. నేను ప్రతి ఒక్కరితో వర్క్ చేయాలని అనుకుంటున్నా. దర్శకులు నాగ్ అశ్విన్, తరుణ్ భాస్కర్, సందీప్ రెడ్డి వంగా తమ మొదటి సినిమా నాతో చేశారు. ఇవాళ నేనిక్కడ ఉన్నానంటే వారి కాంట్రిబ్యూషన్ ఎంతో ఉంది. రాజమౌళి బాహుబలి తీసినప్పుడు అదొక పెద్ద రిస్క్. దాని ఫలితం ఎలా ఉంటుందో తెలియదు కానీ సాహసం చేశారు. ప్రతి ఇండస్ట్రీ ఇలాంటి స్ట్రగుల్ పడాలి. అప్పుడే ట్రెండ్ క్రియేట్ చేయగలదు. నా కొత్త సినిమా "కింగ్ డమ్" టీజర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. తెలుగులో తారక్ అన్న, తమిళంలో సూర్య, హిందీలో రణ్ బీర్‌కపూర్ తమ వాయిస్‌లతో మా టీజర్‌ను మరింత ఎఫెక్టివ్‌గా చేశారు. వారి వాయిస్ వల్ల మా టీజర్ ఇంకా బాగా ఆడియెన్స్‌కు రీచ్ అయ్యింది. టాలీవుడ్ సక్సెస్‌లో నా వంతు కృషి చేయాలని ప్రయత్నిస్తున్నా అన్నారు.



# యూనిక్ స్టోరీ, స్క్రీన్ ప్లేతో వస్తున్న మూవీ '$28^0$సి'

పొలిమేర చిత్రం విజయంతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు డా. అనిల్ విశ్వనాథ్. ఆయన దర్శకత్వం వహించిన మొదటి సినిమా "$28^0$ది" ఏప్రిల్ 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఎమోషనల్‌గా సాగే అద్భుతమైన ప్రేమ కథతో తెరకెక్కిన ఈ చిత్రంలో నవీన్ చంద్ర హీరోగా నటించగా.. షాలినీ వడ్నికట్టి హీరోయిన్‌గా కనిపించనుంది. "$28^0$ది" చిత్రాన్ని వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రొడ్యూసర్ సాయి అభిషేక్ నిర్మిస్తున్నారు. జరిగిన ఇంటర్వ్యూలో ఈ మూవీ హైలైట్స్ తెలిపారు డైరెక్టర్ డా.అనిల్ విశ్వనాథ్. "$28^0$ది" సినిమాతో నాకు ఎమోషనల్ కనెక్షన్ ఉంది. ఇది మొదటి సినిమా. స్క్రిప్ట్‌ను బాగా లవ్ చేశాను. 2017లో స్టార్ట్ చేశాం. క్వాలిటీ పరంగా రాజీ పడకపోవడంతో బడ్జెట్ పెరిగింది. 2020 మేలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేశాం. మార్చిలో లాక్ డౌన్ వచ్చింది. ఆ తర్వాత సినిమాల రిలీజ్‌ల పరిస్థితి ఎలా మారిందో మీకు తెలుసు. ఓటీటీకి ఆఫర్స్ వచ్చాయి గానీ మేము సినిమాకు పెట్టిన ఖర్చుకు వారు ఆడిగిన రేట్ కు సంబంధం లేదు. అందుకే మూవీని ఓటీటీకి ఇవ్వలేదు. పైగా మా సినిమాను థియేటర్స్‌లో రిలీజ్ చేసుకోవాలనే కోరిక ఉండేది. ఏది జరిగినా మన మంచికే అనుకుంటా. "$28^0$ది" సినిమా ఇప్పుడు రిలీజ్ కావడం వల్ల మంచే జరిగిందని భావిస్తా, ఇద్దరు మెడికల్ స్టూడెంట్స్ మధ్య జరిగే ప్రేమ కథ ఇది. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, సూపర్ న్యాచురల్ షేడ్స్ ఉంటాయి. మెడికల్‌గా "$28^0$ది" అనే అంశాన్ని కథలో మిక్స్ చేశాం. బ్రెయిన్ డ్యామేజీ అయిన వారు ఎక్కువ వేడి, చల్లదనం తట్టుకోలేరు. అది థియరీగా ఉంది. ఈ అంశాన్ని సినిమా కోసం ఎఫెక్టివ్‌గా ఉపయోగించాం. టైటిల్ కనిపించే ప్రశ్నార్థకం మిమ్మల్ని సినిమా చివరి వరకు క్యూరియాసిటికి గురిచేస్తుంది. ఈ సినిమాను మొదట అడివి శేష్ కోసం అనుకున్నాం. అయితే శేష్ క్షణం తర్వాత బిజీ అవడం వల్ల కుదరలేదు. నవీన్ చంద్రకు స్క్రిప్ట్ చెబితే ఆయనకు బాగా నచ్చి చేసేందుకు ముందుకొచ్చారు. జార్జియాలో 25 డేస్ షూటింగ్ చేశాం. ఆ షెడ్యూల్ కోసం మేము పడిన కష్టం మాటల్లో చెప్పలేను. అనివార్య కారణాలతో రెండుసార్లు జార్జియాకు వెళ్లకుండా అధికారులు తిరిగి పంపేశారు. థర్డ్ టైమ్ మేము అక్కడికి వెళ్లి షూట్ చేయగలిగాం. మూడోసారి కెమెరా కిట్స్ ఉన్నబ్యాగులు మిస్ అయ్యాయి. జార్జియాలో షాపింగ్ చేసి వాటిని కొని షూటింగ్ చేశాం. ఇలాంటి ఎక్స్పీరియన్స్‌లు చాలా ఉన్నాయి కాబట్టే "$28^0$ది" సినిమా అనుభవాలతో పుస్తకం రాయాలని అనుకున్నా. "$28^0$ది" రిలీజ్ ఆగిపోయినప్పుడు నా పర్సనల్, ప్రొఫెషనల్ కెరీర్ ప్రశ్నార్థకంలో పడింది. ఈ మూవీలో నేను కూడా ఇన్వెస్ట్ చేసి ఉన్నాను. సినిమా రిలీజ్ ఆగిపోయి నెక్స్ట్ ఏంటి అనే డైలమాలో ఉండేవాడిని.



డా.అనిల్ విశ్వనాథ్


# టీనేజ్ లవ్ స్టోరీ 'మధురం'

యంగ్ హీరో ఉదయ్ రాజ్, వైష్ణవి సింగ్ జంటగా శ్రీ వెంకటేశ్వర ఎంటర్ టైన్మెంట్ పతాకంపై రాజేష్ చికిలే దర్శకత్వంలో అభిరుచి గల నిర్మాత యం.బంగార్రాజు నిర్మించిన చిత్రం మధురం. ఎ మెమొరబుల్ లవ్ అనేది ట్యాగ్ లైన్. టీనేజ్ లవ్ స్టోరీగా తెరకెక్కిన ఈ చిత్రం.. ఇప్పటికే షూటింగ్‌తో సహా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుని విడుదలకు రెడీ అవుతోంది. ఏప్రిల్ 18న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో ఉదయ్ రాజ్ మాట్లాడుతూ, శ్రీ వెంకటేశ్వర ఎంటర్ టైన్మెంట్స్ అధినేత బంగార్రాజు ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. అలాగే దర్శకుడు రాజేష్ అత్యద్భుతంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. మా కెమెరామెన్ మనోహర్ ఎక్సలెంట్ ఫోటోగ్రఫీ చేశారు. అలాగే మా మ్యూజిక్ డైరెక్టర్ వెంకీ వీణ సూపర్బ్ సాంగ్స్ ఇచ్చారు. మధురం ఎ మెమొరబుల్ లవ్.. ఇట్స్ ఎ క్లీన్ యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్, అందరూ ఎంజాయ్ చేసే విధంగా ఈ చిత్రం ఉంటుంది. ఈ సినిమా నాకు టర్నింగ్ పాయింట్ అవుతుంది" అనిఅన్నారు. చిత్ర దర్శకుడు రాజేష్ చికిలే మాట్లాడుతూ, 1990 నేపథ్యంలో జరిగే టీనేజ్ లవ్ స్టోరీ ఇది. అప్పటి స్కూల్ వాతావరణం, ఆటలు, అల్లర్లు, గొడవలు ఎలా ఉండేవో నేటి తరానికి కళ్ళకు కట్టినట్లు చూపిస్తూ.. ఈ చిత్రాన్ని తెరకెక్కించడం జరిగింది. సినిమా చూశాక అప్పటి వాళ్ళ స్కూల్ డేస్.. కాలేజ్ డేస్ గుర్తుకు తెచ్చేలా ఈ మూవీ ఉంటుంది. ఎంతో కష్టపడి ఈ చిత్రాన్ని రూపొందించాం. మా నిర్మాతబంగార్రాజు మా వెన్నంటే ఉండి సపోర్ట్ చేస్తూ ఎంకరేజ్ చేశారు. అలాగే మా డిఓపి మనోహర్ బ్యూటిఫుల్ విజువల్స్ ఇచ్చాడు. ఈ సినిమా ప్రతి ఒక్కరికి కనెక్ట్ అయ్యేలా ఉంటుంది') అని చెప్పారు. నిర్మాత యం బంగార్రాజు మాట్లాడుతూ, "రొమాంటిక్ లవ్ ఎంటర్ టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. పోస్ట్ ప్రొడక్షన్ సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్నాం. ఏప్రిల్ 18న సినిమా విడుదల చేస్తున్నాం అన్నారు.



# 'ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ' టైటిల్ పోస్టర్

మురళీ మోహన్, ఆమని ప్రధాన పాత్రధారులుగా ఉషారాణి మూవీస్ బ్యానర్ మీద వల్లూరి రాంబాబు నిర్మాతగా టి.వి. రవి నారాయణ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ'. ఈ చిత్రానికి రాహుల్ శ్రీవాస్తవ్ కెమెరామెన్‌గా పని చేశారు. కార్తిక్ కొడకండ్ల సంగీతాన్ని అందించారు. ఎం. రవి కుమార్ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేశారు. ఈ మూవీ టైటిల్ పోస్టర్ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంబికా కృష్ణ, రేలంగి నరసింహారావు వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం అంబికా కృష్ణ మాట్లాడుతూ, 'డొక్కా సీతమ్మ లాంటి మహనీయులైన కథతో సినిమా తీస్తుండటం గొప్ప విషయం. ఇలాంటి గొప్ప వ్యక్తుల్ని, విషయాల్ని సినిమాల ద్వారా చూపిస్తే అందరికీ తెలుస్తుంది. ఇలాంటి వారి గురించి జనాలకు తెలియాలి. నాలుగు వందల ఎకరాలు అమ్మేసి అందరికీ అన్నం పెట్టిన మహనీయురాలు. మురళీ మోహన్ మాట్లాడుతూ, 'డొక్కా సీతమ్మ వంటి మహనీయురాలి కథతో సినిమాను చేస్తున్నాం. అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది. వచ్చిన ప్రతీ ఒక్కరికీ కడుపునిండా అన్నం పెట్టి పంపేవారు. ఇలాంటి గొప్ప వారి గురించి ప్రస్తుత తరానికి తెలియాలి. డైరెక్టర్ రవి చాలా రీసెర్చ్ చేసి ఈ కథను తయారు చేశారు. ఆమని చాలా మంచి ఆర్టిస్ట్. అలాంటి గొప్ప ఆర్టిస్ట్‌కు డొక్కా సీతమ్మ పాత్ర వచ్చింది. ఆమనికి ఈ సినిమాతో జాతీయ అవార్డు రావాలి. అందరూ ఈ సినిమాను చూడాలి. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్' అని అన్నారు. ఆమని మాట్లాడుతూ, 'దర్శకుడు వచ్చి డొక్కా సీతమ్మ గారి కథను చెప్పారు. నేను బెంగళూర్‌కు చెందిన వ్యక్తిని. నాకు ఆమె గురించి ఎక్కువగా తెలీదు. దర్శకుడు కథ చెప్పిన తరువాత గూగుల్‌లో ఆమె గురించి సర్చ్ చేశాను. ఆవిడ ఎంత గొప్ప వ్యక్తి అన్నది నాకు అర్థమైంది. ఇలాంటి పాత్రలను చేయాలంటే రాసి పెట్టి ఉండాలి. ఇలాంటి పాత్ర దొరకడం నా అదృష్టం అన్నారు. నిర్మాత రాంబాబు మాట్లాడుతూ, 'డొక్కా సీతమ్మ గారి కథను, చరిత్రను అందరికీ చెప్పాలనే ఉద్దేశంతోనే ఈ సినిమాను తీస్తున్నాం. డొక్కా సీతమ్మగా ఆమని నటన అందరినీ ఆకట్టుకుంటుంది. త్వరలోనే ఈ చిత్రం ఆడియెన్స్ ముందుకు రానుంద'ని అన్నారు. రేలంగి నరసింహారావు మాట్లాడుతూ, 'డొక్కా సీతమ్మ లాంటి మహనీయుల కథను సినిమాగా అనుకోవడమే పెద్ద సాహసం అన్నారు.



# ఉగాది రుచులు

జీవితమంటేనే కష్టసుఖాల సమ్మేళనం. తీపి,చేదు వగరు, పులుపు.. ఇలా జీవితంలో ఎదరయ్యే వివిధ అనుభవాలకు ప్రతీకగా నిలిచే ఉగాది పచ్చడితో కొతనత సంవత్సరాన్ని సరికొత్తగా ప్రారంభించడం మనందరికీ అలవాటే. మరి ఉగాదిని మరింత ఉత్సాహంగా జరుపుకొనేందుకు మీరూ సిద్ధమయ్యాకా? ఈ శుభవేళ మనవైన సంప్రదాయ రుచులతో మీ ఇంటిల్లిపాదికీ విందు చేయండి.



## ఉగాది పచ్చడి..

**కావలసినవి పదార్థాలు :** కొత్త చింతపండు- కొద్దిగా, వేపపూత-తగినంత, తురిమిన కొత్త బెల్లం-సరిపడినంత, చిన్న తరగిన మామిడికాయ ముక్కలు కొద్దిగా, నీళ్లు - ఒక లీటరు.

**తయారు చేసే విధానం :** చింతపండులో గింజలు, నార లేకుండా శుభ్రం చేసి కొద్దిసేపు ఓ గిన్నెలో నానబెట్టాలి. ముందుగా వేపపూతను నీటిలో పోసి కడగాలి. మామిడి ముక్కలు, బెల్లం తురుము సిద్ధంగా ఉంచుకోవాలి. ఓ పాత్రలో చల్లటి నీటిని తీసుకోవాలి. అందులో సిద్ధంగా వుంచుకున్న చింతపండు రసం, బెల్లంతురుము, మామిడిముక్కలు వేయాలి. తరువాత కొద్దిగా వేపపూత వేయాలి. పడీ పడనట్లుగా చిటెడు ఉప్పు వేసి బాగా కలిపితే బెల్లం తురుము కరిగి ఉగాది పచనచడి తయారువుతుంది. తాగే సమయంలో ఒకద్దిమంది పుట్నాలపప్పు వేసుకుంటారు. మరికొంతమంది చెరకుముక్కలు, కొబ్బరి పొడి, పండుముక్కలు కలుపుకుంటారు.

## బొబ్బట్లు

**కావలసిన పదార్థాలు :** మైదా-అరకిలో, పచ్చి సోనగపప్పు- పావు కిలో, బెల్లం-పావు కిలో, యాలకుల పొడి-కొద్దిగా, నెయ్యి - సరిపడినంత.



**తయారు చేసే విధానం :** మైదాపిండి జల్లించి పెట్టుకోవాలి. మైదా పిండిలో సరి పదినన్ని నీళ్లు పోసి ముద్దగా కలిపి పక్కన పెట్టుకోవాలి. ఒక పాత్రలో సెనగపప్పును వేసి మెత్తగా ఉడికించుకోవాలి. పప్పు ఉడికిన తర్వాత మిగిలిన నీటిని పూర్తిగ వంపేయాలి. ఈ పప్పులో బెల్లం తరుము, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. కలపిన తర్వాత చిన్న చిన్న ఉండలుగా తీసుకొని రెడీ చేసి పెట్టు కున్న సెనగపప్పు ముద్దని మధ్యలో పెట్టి మళ్లీ ఉండలుగా చేసి కాస్త మందంగా చపాతిలా చేసి పెనంపై నెయ్యి వేసి కాల్చాలి.

## గసగసాల పాయసం

**కావలసినవి :** గసగసాలు-3 టేబుల్ స్పూన్లు, బియ్యం-అర కప్పు, జీడిపప్పు, బాదం-పావు కప్పు, బెల్లం-ముప్పావు కప్పు, యాలకుల పొడి-పావు చెంచా, కొవ్వరి తురుము-కప్పు, నెయ్యి-2 చెంచాలు, పిస్తా-12, కిస్‌మిస్-2 టేబుల్ స్పూన్లు.

**తయారీ :** అన్నం వండి పక్కనుంచాలి. కడాయిలో గసగసాలు, జీడిపప్పు, బాదం పప్పులను తక్కువ సెగ మీద వేయించాలి. దోరగా వేగాక దించి.. చల్లారాక మెత్తగా పొడి చేయాలి. పిస్తా, కిస్‌మిస్‌లను నేతిలో వేయించాలి. కొబ్బరి తురుమును అర కప్పు నీళ్లు పోసి గ్రైండ్ చేయాలి. ఒక మందపాటి గిన్నెలో కప్పున్నర నీళ్లు, బెల్లం వేసి రెండు నిమిషాలు మరిగించాలి. అందులో వండిన అన్నం, గసగసాల పొడి వేయాలి. ఐదు నిమిషాల తర్వాత వేయించిన పిస్తా కిస్‌మిస్‌లు, యాలకుల పొడి, గ్రైండ్



చేసిన కొబ్బరి వేసి.. కలియ తిప్పాలి. ఇంకో రెండు నిమిషాలు సన్న సెగ మీద ఉంచి, దించేస్తే సరిపోతుంది. గరంగరంగా గసగసాల పాయసం తిని ఆనందించడమే తరువాయి.

## మామిడి బజ్జీలు

**కావల్సినవి :** బియ్యంపిండి- కప్పు, శెనగపిండి-ముప్పావు కప్పు, మామిడికాయ తురుము- అరకప్పు, ఉల్లిపాయలు-అరకప్పు, ఉల్లికాడలు-అరకప్పు, కొత్తిమతీర-పావు కప్పు, చాట్ మసాలా-అర టీస్పూను, కరివేపాకు-టేముల్‌స్పూను, పుదీనా-టేముల్ స్పూను, అల్లం-అంగుళం ముక్క, వెల్లుల్లి-రెండు రెబ్బలు, జీలకర్ర పొడి- అర టీస్పూను, పచ్చిమిర్చి-ఒకటి బేకింగ్‌సోడా-చిటికెడు, వాము-పావు టీస్పూను, నూనె-డీప్‌ఫ్రైకి సరిపడా, ఉప్పు తగినంత,

**తయారీ :** ముందుగా అల్లం, వెల్లుల్లిని మెత్తని పేస్ట్‌లా చేసుకొని పెట్టుకోవాలి. ఆపై మిగిలిన పదార్థాలనినంటినీ ఒక బౌల్‌లో వేసి నీళ్లు పోస్తూ బజ్జీల పిండిలా జారుడుగా



కలుపుకోవాలి. ఆ తర్వాత నూనె వేడి చేసి ఈ మిశ్రమాన్ని మనకు నచ్చిన సైజులో బజ్జీల్లా వేతసుకొని వేయించుకోవాలి. బంగారం రంగు వచ్చిన తర్వాత దింపి సర్వ్‌చేస్తే సరి. ❐

# సరికొత్త శోభతో
# 'శ్రీవిశ్వావసు' నామ ఉగాది




మన భారతదేశంలో తెలుగు పండుగలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకొన్నాయి. పురాణాల్లో కూడా తెలుగు పండగలకు అధిక ప్రాధాన్యత నిచ్చారు. ఇలా అన్నింటా తెలుగు పండుగలకు పెద్దపీట వేశారనే చెప్పాలి. పండుగ వచ్చిందంటే లోగిళ్ళన్ని మామిడి తోరణాలతో, రంగమల్లులతో, పసుపు కుంకుమలతో కళకళలాడుతూ ఊరంతా దేదీప్యమానంగా వెలిగిపోతుంటుంది.

కొత్త అల్లుళ్ళతో, కొత్త కోడళ్ళతో ఊరు వాడ సందడే సందడి. చిన్నారులతో, బోసినవ్వుల బామ్మతాతయ్యలతో ఇల్లంతా నవ్వులుపువ్వులు విరబూస్తాయి. ఇంతటి ప్రాధాన్యతను సంతరించుకున్న పండుగలలో ఉగాదిని మనమంతా ఎంతో ఇష్టమైన పండుగగా జరుపుకుంటాము. ఉగాది అనగానే మొదటుగా మనకి గుర్తుకు వచ్చేది తెలుగు నూతన సంవత్సరం, ఉగాది పచ్చడి. మన తెలుగు కొత్త సంవత్సరం పేరు "విశ్వావసు" నామ సంవత్సరం. విశ్వావసు నామ సంవత్సరము అంటే 'విశ్వ ఆ వసు' అంటే స్థిరత్వము, పోషకాలు, కరువు కాటకాలు లేకపోవడం. ఇవన్నీ కూడా అంటే ప్రతికూలాలు ఏమీ లేకుండా ఈ సంవత్సరం అనుకూలంగానే ఉంటుంది అందరికి. ఈ సంవత్సరంలో భూమి తన శక్తిని పుంజుకుంటుంది.

మన పురాణాల ప్రకారం ఉగాది ఎలా వచ్చిందంటే బ్రహ్మ సృష్టిని నిర్మించే కార్యక్రమాన్ని మొదలుపెట్టి ఒక రోజు పూర్తయ్యేసరికి సృష్టి నిర్మాణాన్ని నిర్మించుకొని యోగ నిద్రలోకి వెడతాడు. ఆ సమయంలో పెద్ద ప్రళయం వచ్చి సృష్టి మొత్తం అంతరించిపోతుంది. తిరిగి మళ్ళి సృష్టిని ప్రారంభిస్తాడు. ఇలా బ్రహ్మ జీవితంలో గడిచే ఒక రోజుని "కల్పం" అంటారు. ఇదే 'కల్పం' మనిషి జీవితంతో పోలిస్తే అది 4.32 బిలియన్ సంవత్సరాలు. ఇలా బ్రహ్మ సృష్టి ప్రారంభించి యోగనిద్రలోకి వెళ్ళగానే సోమకాసురుడు అనే రాక్షసుడు బ్రహ్మ వద్దనున్న నాలుగు వేదాలను దొంగలించాలనుకుంటాడు. ఈ నాలుగు వేదాలు 'ఋగ్, యజుర్, సామ, ఆదర్వణ' వేదాలు. ఈ నాలుగు సృష్టికి మూలం. వీటిని బట్టే మనిషి నడవడిక, ఎలా జీవించాలో తెలుస్తాయి. మానవుడు మళ్ళీ జన్మించడం రాక్షసుడికి నచ్చలేదు. అందుకే ఈ జ్ఞానం వాళ్లకి దక్కకూడదు అనే ఉద్దేశంతో బ్రహ్మ నుంచి వేదాలను దొంగిలించి సముద్రంలో దాక్కున్నాడు. ఇలా వేదాలను దొంగలించడం అంటే ధర్మాన్ని పడదోసి, అధర్మాన్ని స్థాపించడం. ధర్మం గతి తప్పినప్పుడు విష్ణువు తన బాధ్యత ప్రకారం ధర్మాన్ని రక్షించడం కోసం దశావతారాల్లో మొదటి అవతారమైన మత్స్యావతారమెత్తి సోమకాసురుడు అనే రాక్షసుణ్ణి సంహరించి వేదాలను బ్రహ్మకు అప్పగించింది చైత్ర శుద్ధ పాడ్యమి రోజునే. వేదాలను పొందిన బ్రహ్మ అదే రోజు సృష్టిని ప్రారంభించాడు. ఇలా ఈ ఉగాది నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. ఉగాది గురించి మరింత వివరంగా తెలుసుకుందాం. ఉగా అంటే నక్షత్ర గమనం లేదా జన్మ మరియు ఆయుషు అని అర్థాలు కూడా ఉన్నాయి. వీటికి ఆది ఉగాది అంటే ప్రపంచంలోని జనుల ఆయుష్షుకు మొదటి రోజు కాబట్టి ఉగాదిగా మారింది. తెలుగు వారికి ఎంతో ఇష్టమైన ఈ ఉగాదిని వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లతో జరుపుకుంటారు. కర్ణాటక ఆంధ్ర రాష్ట్రాల్లో 'ఉగాది'గా పిలిస్తే, మహారాష్ట్రలో 'గుడిపాడ్వాగా' తమిళనాడులో 'పుత్తాండు' అని, మలయాళీలు :విష్ణు అని, సిక్కులు 'వైశా' అని, బెంగాలీలు 'పొయిలాబాయి శాఖ' గాను, అస్సాంలోని 'బిహు' అని, కేరళలో 'కొల్లవర్షం' అని జరుపు కుంటారు. అలాగే చైత్ర శుద్ధ పాడ్యమిరోజే కలి యుగం ప్రారంభమైంది. రావణ సంహారం తర్వాత సీతాలక్ష్మణ సమేతుడైన శ్రీ రామచంద్రుడుఅయోధ్యకు తిరుగు ప్రయాణమైంది ఈరోజే. శక పురుషుడైన శాలివాహనుడు పట్టాభిషేకం చేసుకుంది, శాలివాహన శకం మొదలైంది ఉగాది రోజే. ఉగాది రోజున మనం ఏం చేస్తాము అంటే ఇల్లు శుభ్రం చేసుకుని నువ్వుల నూనెను తలకు రాసుకొని తలంటు పోసుకుంటాం. నూతన వస్త్రాలు





దారిస్తాము. గుమ్మాలకు మామిడి తోరణాలు కడతాము. ఇష్ట దైవాన్ని ప్రార్థించాలి. ఈ ఆచారాల వెనుక ఉన్న అంతర్యాలు ఏమిటో చూడండి పర్వదినాల్లో తైలంలో లక్ష్మీదేవి, నీటిలో గంగాదేవి నివాసం ఉంటారు. అందుకని పండగ రోజు తలకి నూనె రాసుకుని తలస్నానం చేస్తే లక్ష్మి, గంగా మాతల అనుగ్రహం సమృద్ధిగా లభిస్తుంది. ఇక ఉగాది భావాన్ని తెలిపేది ఉగాది పచ్చడి. జీవితంలో జరిగే వివిధ అనుభవాలకు ప్రతీక. జీవితం అన్ని అనుభవాలు కలిగినదైతేనే అర్థవంతం అని చెప్పే భావం ఇమిడి ఉంది. పచ్చడిలో ఉండే ఒక్కో పదార్థం ఒక్కో అనుభవానికి ప్రతీక. బెల్లం తీపి, ఆనందానికి సంకేతం. ఉప్పు జీవితంలో ఉత్సాహం, రుచికి సంకేతం. వేప పువ్వు చేదు, బాధ కలిగించే అనుభవాలకి సంకేతం. చింతపండు పులుపు, నేర్పుగా వ్యవహారించవలసిన పరిస్థితులు. పచ్చిమామిడి ముక్కలు వగరు కొత్త సవాళ్లు. కారం సహనం కోల్పోయేటట్టు చేసే పరిస్థితులు. ఇలా ఇది వైద్య పరంగా వ్యాధి నిరోధక శక్తిని ఇస్తుంది. ఇక పోతే ఉగాది పచ్చడి తినేటప్పుడు పటించవలసిన మంత్రం కూడా ఉంది. "త్యామష్ట శోక నరాభిష్ఠ/ మధుమాస సముద్వని భూమి/ శోక సంతప్తాం మామ/ సోకతదా గురు/". ఈ శ్లోకాన్ని చదువుతూ ఉగాది పచ్చడిని తినాలని పెద్దలు చెబుతారు. మధు మాసంలో వచ్చే సోక బాధలను మన దగ్గరకు రాకుండా చేయడానికి, బాధలు లేకుండా చూడాలని దేవుని కోరడమే ఈ శ్లోకం అర్థం. ఈరోజు పంచాంగ శ్రవణం కూడా ముఖ్యం. ఇది వేద కాలం నుంచి ఆనవాయితీగా వస్తున్న ఆచారం. మనకు 15 తిథులు, ఏడు వారాలు, 25 నక్షత్రాలు, 27 యోగాలు, 11 కరణాలు ఉన్నాయి. వీటన్నింటి గురించి పంచాంగం వివరిస్తుంది. వీటితోపాటు నవగ్రహాల సంచారం, వివాహాది శుభకార్యాల ముహూర్తాలు, ధరలు, వర్షాలు, వాణిజ్యం... ఇలా ప్రజలకు అవసరమైన వాటికి అధిపతి ఎవరు, అందువల్ల కలిగే లాభనష్టాలు ఏమిటి అన్న విషయాలతో పాటు దేశం స్థితిగతుల్ని కూడా పంచాంగంలో ప్రస్తావిస్తారు. ఇలా ఈ ఐదు అంశాలను ప్రతినిత్యం అనుభవిస్తూ ఏ పని చేసినా మంచిగా చేయాలి, మంచి ఫలితాలను సాధించాలి, అందరికీ మంచిని పంచాలి ఇదే పండుగలోని పరమార్థం. ఇక ప్రకృతి పరంగా చూస్తే మోడువారిన చెట్లు చిగురిస్తూ పూల పరిమళాలతో గుభాళిస్తూ పుడమి తల్లిని పులకింపజేసే వసంత ఋతువు కూడా చైత్ర శుద్ధ పాడ్యము నుంచే మొదలవుతుంది. అలాగే ఉగాదితో వేసవికాలం మొదలవుతుంది కాబట్టి వేసవిలో సూర్యుడి నుంచి వెలువడే అధిక ఉష్ణోగ్రత వేడిని తట్టుకోవడానికి పానకం లాంటి ద్రవపదార్థాల అవసరాన్ని ఇది గుర్తు చేస్తుంది. పెసరపప్పు ఇది శరీరానికి చల్లదనాన్ని ఇచ్చి వేసవి తాపం నుండి ఉపశమ నం కలిగిస్తుంది. ఇంతటి విశిష్ట కలిగిన ఈ "విశ్వావసు" ఉగాది నామ సంవత్సరం సర్వ జనులకు ఆయురారోగ్యాలు, ఆహ్లాదాలు, ఆనందాన్ని కలిగించి సంపదలు, సుఖమయ జీవనాన్ని అందించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే శక్తి గలదిగా ఉండాలని కోరుకుంటూ.. మిత్రులందరికీ శ్రీ విశ్వావసు నామ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు, జేజేలు, వందనాలు.

- పింగళి భాగ్యలక్ష్మి

# ఇంటికి 'పండగ' శోభ !

పండగంటేనే పచ్చపచ్చని తోరణాలు- రంగురంగుల పూలతో అలం కరించిన గుమ్మలు.. రంగవల్లికలతో తీర్చిదిద్దన ముంగిళ్లు.. ఇలా ప్రతి ఇల్లూ ఓ సరికొత్త కళను సంతరించు కుంటుంది. అలాంటి కొత్త సంవత్సరాది ఉగాది అంటే ఇంటి అలంకరణలో మరింత శ్రద్ధ వహిస్తుంటాం. అప్పుడు పండగ శోభ రెట్టింపవుతుంది. ఈ సంతోషం ఏడాదంతా మనతోనే ఉంటుంది. మరి శ్రీ విశ్వావసు సంవత్సర ఉగాదికి ఇంటిని ఎలా ముస్తాబు చేసుకోవాలో చూద్దాం.

**పచ్చటి తోరణాలు-ముచ్చటైన ముగ్గులు!..** పండగైనా, శుభకార్యమైనా, ఉదయాన్నే ఇంటి ముంగిట్లో ముచ్చటైన ముగ్గుల్ని తీర్చిదిద్దడం మన సంప్రదాయం, అలాగే ఉగాది రోజునా ఇంటి ముంగిట్లో రంగులు, పూలతో ముగ్గులు తీర్చిదిద్దితే ఇంటికి సంగం పండగ కళ వచ్చేసినట్టే, ఇక ముగ్గు త్వరగా వేయడానికి మీలుగా ప్రస్తుతం వివిధ డిజైన్లలో రూపొందించిన రంగోలీ స్టెన్సిల్స్ మార్కెట్లో దొరుకుతున్నాయి. ఇక పండగ రోజున ఉదయాన్నే లేచి, తలస్నానంచేసి, కొత్త బట్టలు ధరించి.. ఇంటి గుమ్మాలకు పచ్చటి మామిడాకు తోరణాలు కట్టాలి. తద్వారా ఈ పచ్చటి



ఆకుల్లాగే మన సంసారం ఎప్పుడూ పచ్చగా, సుఖసంతోషాలతో, ఆయురారోగానయలతో, ధనధాన్యాలతో తులతూగు తుందని చాలామంది నమ్మకం! ఇక మామిడాకులతో పాటు పూల దండల్ని కూడా గుమ్మాలకు వేలాడదీయచ్చు. ఇక రాత్రి పూట పండగ శోభ ఉట్టపడేలా ఫ్లోరసెంట్ లైట్లతో ఇంటి ముంగిలిని అలంకరించచ్చు.

**.పూజకి ముస్తాబు ఇలా..** ప్రతి పండక్కి పూజగదికి చేసే అలంకరణే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంటుంది. ఉగాది రోజున కూడా దీన్ని కొనసాగిస్తుంటాం. ఉదయాన్నే చక్కగా తల స్నానం చేసిన తర్వాత పూజ గదిని శుభ్రం చేసి ముగ్గులు వేయాలి. ఆపై దేవుడి విగ్రహాలను శుభ్రం చేసి.. పసుపు, కుంకుమ, పూలతో అలంకరించాలి. అనంతరం గది గుమ్మానికి పచ్చటి మామిడాకులు కట్టి, పూలదండలతో అలంకరించాలి.ఇందులోనూ కాస్త వైవిధ్యం కోరుకునే వారు పూలు, మామిడాకులు కలిపి సరికొత్తగా లభిస్తున్న తోరణాలను ఇంటి గుమ్మానికి, పూజ గది గుమ్మానికి వేలాడదీస్తే పండగ శోభ ఉట్టిపడుతుంది. రాత్రిపూట శోభా యమానంగా కనిపించడానికి, చిన్న చిన్నఫ్లోరసెంట్ బల్బులను కూడా మందిరానికి అమర్చవచ్చు. అలాగే గుమ్మాలకు టెర్రాకోటాతో రూపొందించిన డోర్ హ్యాంగింగ్స్‌ని కూడ వేలాడదీయచ్చు. ఇక సాధారణంగా పూజగదిలో రోజూ ఇత్తడి సామగ్రిని ఉపయోగించడం మనకు అలవాటు! అయితే ఈ పండగ రోజున మీకు వీలుంటే వీటికి బదులుగా వెండి, రాగి వంటి వస్తువుల్ని వాడచ్చు. ఇక పూజ పూర్తయ్యాక నైవేద్యాల కోసం రాగి, చెక్కతో తయారుచేసిన ప్లేట్స్/ బౌల్స్ వంటివి ఎంచుకుంటే వింటేజ్ లుక్‌నీ తీసుకురావచ్చు.

**పూలతో కొత్త లుక్కు....** అలంకరణతో పాటు ఆహ్లాదం కోసం ఇప్పుడు చాలామంది ఇండోర్ ప్లాంట్స్‌ని పెంచుకోవడం కావనైపోయింది. అలాగే కొంతమంది బయటదొరికే ఫలవర్‌వాజుల్నీ ఇంట్లో అలంకరించుకుంటారు. అయితే ఈ పండగ సందర్భంగా వీటవిలో ఉండే ప్లాస్టిక్ పూలును తొలగించి.. చామంతి, బంతి.. వంటి నిజమైన పూలను అమర్చుకోవచ్చు. అంతేకాదు బయట దొరికే బ్లష్ ఫ్లవర్స్‌నీ మధ్యమధ్యలో చేర్చుకుంటే మరింత ఆకర్షణీయంగా ఉంటుంది. ఇక ఇంటి ముంగిట ఏర్పాటు చేసే పాత్రలోనూ నీళ్ల మార్చి రంగురంగుల పూలతో అలంకరిస్తే ఇంటికొచ్చే అతిథులకు స్వాగతం పలికినట్లుగా ఉంటుంది. ❐



## మన ఉగాది ముచ్చట్లు

ఉగాది ఆగమనం తెలుగోళ్లకు సంతోషం
తెలుగువారి తొలిపండుగ తెలుగుజాతి పెద్దవేడుక
చైత్రమాసం ఆరంభం వసంతకాలం ప్రారంభం
ఋతువు మార్పు కొత్త సంవత్సరం మొదలు
మల్లెల గుబాళీంపులు కోకిలల కుహూకుహూలు
పంచాగ శ్రవణాలు, షడ్రుచుల ఆరగింపులు
కవితల సమ్మేళనాలు కవులకు సన్మానాలు
శుభాకాంక్షలు చెప్పటాలు, కలసి యుగాదిసంబరాలు
కొత్తబట్టల దరించటం
గడపలకు తోరనాలుకట్టటం
కొత్తకోడళ్ళు కోడరికానికిరావటం
సలిబిండిపందేరాలు ఉగాది సంప్రదాయం
గుళ్లల్లో పూజలు దేవుళ్ల ఊరేగింపులు
భాజాభజంత్రీలు భజనలు
కోలాటకోలాహలాలు మధుమాసమాదుర్యాలు
విశ్వావసు ఉగాదికి ఆహ్వానం పలుకుదాం
నూతన సంవత్సరాన్ని ఆనందంగా గడుపుకుందాం

- గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్

## ఉగాది ఉషోదయం


తెలుగుదనం నిండుగా వెలుగొందిన
తెలుగువారి తొలి పండగ ఉగాది
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
కొత్త ఆశలకు కొంగ్రొత్త కాంక్షలకు
మధుర ఊహలకు
సుమధుర భావాలకు
తీయని అనుభవాలకు నాంది
నవ జీవనానికి పునాది
ఆ శుభ మూహూర్తమే ఉగాది
వసంతాన్ని ఆహ్వానిస్తూ
మామిడి నవ్వుతోంది
కొత్త చిగుళ్ళతో కోయిల పాడుతోంది
కమ్మని రాగాలతో
షడుచుల కమ్మదనం
కష్ట జీవులకు శుభదినం
శ్రావ్యమైన పంచాంగ శ్రవణం
ఉగాది పండుగ చిహ్నాలు
ఉగాది ఉషోదయం
తెలుగునాట శుభోదయం

- కాయల నాగేంద్ర

# మొటిమల్ని తగ్గించే 'కలబంద' ప్యాక్

చర్మానికి చల్లనాన్ని అందించడమే కాదు.. ముఖంపై ఏర్పడిన మొటిమలు, మచ్చలను తగ్గించడంలోనూ కలబందను మించిన ఔషధం మరొకటి లేదని చెప్పచ్చు. అందుకే దీన్ని వివిధ రకాల సౌందర్య ఉత్పత్తుల తయారీలో ఉపయోగిస్తారు. ఈ కలబందతో పాటు ఇంట్లో లభించే కొన్ని పదార్థాలను కలిపి ఫేస్‌ప్యాక్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం..

**కావాల్సినవి:** కలబంద గుజ్జు -మూడు టేబుల్ స్పూన్లు పసుపు- రెండు టేబుల్స్పూన్లు, 'రోజ్ వాటర్- రెండు టేబుల్ స్పూన్ శనగపిండి - టేబుల్ స్పూన్



**ప్యాక్ తయారీ:** కలబంద గుజ్జు, పసుపు, రోజ్ వాటర్,.. ఈ మూడింటినీ గ్రైండర్లో వేసి మిక్సీ పట్టుకోవాలి. ఆపై ఇందులో శెనగపిండి వేసి మరోసారి మిక్సీ పట్టుకోవాలి. అవసరమైతే ఇందులో ఇంకాస్త రోజా వాటర్ లేదంటే శెనగపిండి వేసుకొని పేస్ట్ చేసుకోవాలి. 20 నిమిషాల్లో ఉంచి.. ఆపై గోరువెచ్చటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల మొటిమల సమస్యను ఇట్టే తగ్గించు కోవచ్చంటున్నారు నిపుణులు. ❐

# పండగ పని తేలికిక !

పండగ వస్తుం దంటే గవ్వలు చేయాలి. అరిసెలు వండాలి. కజ్జికాయలు చేయాలి కదా!



పూర్వ అంటే పెద్ద కుటుంబాలు, తలోచేయి వస్తే చకచకా వంటలు అయిపోయేవి. మరిప్పుడు అన్నీ చిన్న కుటుంబాలు కదా! అందుకే ఆన్‌లైన్‌లో అవసరమైన పరికరాలు తీసుకోండి. చకచకా వంటకాలు కానిచ్చేయండి.

అదిరసం ప్రెస్సర్: అదిరసాలు అంటే అరిసెలు. వీటిని నూనెలో వేయించిన తర్వాత దానిలో నూనెంతా పోయేలా బలంగా ఒత్తాలి కదా! మామూలుగా అయితే రెండు చిల్లుల గరిటెల మధ్యలో ఉంచి ఒత్తుడి. నూనెంతా బయటకు పోయేలా. అలా చేసేటప్పుడు నూనె మీదికి చిందినా చిందొచ్చు. అలా జరగకుండా ఉండాలంటే.. ఈ ప్రెస్సర్ మధ్యలో ఉంచి పైనున్న పిడితో ఒత్తితే చిల్లుల నుంచి నూనెంతా బయటకు పోతుంది. పిల్లలు ఇష్టపడే గవ్వలు, కజ్జికాయలు చేయడానికి చెక్కలు, కజ్జికాయ మేకర్లు, గులాబీ గుత్తులు కూడా ఎక్కువ వెతకాల్సిన అవసరం లేకుండా ఆన్‌లైన్‌లో దొరుకుతున్నాయి. ❐



# తెలుసుకుందాం.

♦ ప్రపంచంలో అత్యధిక మహిళా అక్షరాస్యత రేటు ఉన్న దేశం తైవాన్ ఆట. అత్యధిక విద్యా వంతులైన మహిళలు ఉన్నది ఐర్లాండ్ లోనట.

♦ సైన్స్ విభాగంలో భార తీయ మహిళలు ఊహించని శిఖరాలను అధిరోహించారు. తింగ వివక్ష పరిమిత అవకాశాలు.. వీటి మధ్యనే తమ కలల్ని నిజం చేసుకుం టున్నారు. ❐




# టెన్నిస్ మాస్టర్స్ టోర్నీలో సెమీస్‌కు జోకోవిచ్

**న్యూఢిల్లీ:** సెర్బియా టెన్నిస్ స్టార్ నొవాక్ జోకోవిచ్ సెమీస్‌కు చేరాడు. ఇదే సమయంలో అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. మయామి ఓపెన్ ఏటీపీ-1000 మాస్టర్స్ టోర్నీలో సెమీస్‌కు చేరిన పెద్ద యస్కుడిగా జోకోవిచ్ నిలిచాడు. గతంలో ఈ రికార్డు స్విట్జర్లాండ్‌కు చెందిన రోజర్ ఫెదరర్ పేరిట ఉంది. 37 ఏళ్ల జోకోవిచ్ ఫ్లోరిడాలో జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో 6-3, 7-6 (7/4)తో అమెరికాకు చెందిన సెబాస్టియన్ కొర్దాపై విజయం సాధించాడు. 1 గంట 24 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో నాలుగో సీడ్ జోకోవిచ్ 11 ఏఎస్‌లు కొట్టగా, కోర్దా ఏడు ఏస్‌లకు పరిమితమయ్యాడు. సెర్బియా వీరుడు రెండు బ్రేక్ పాయింట్లు కాచుకోవడంతో పాటు, ఒక దశలో వరుసగా 12 పాయింట్లు సాధించి ఆధిక్యం కనబర్చాడు. ఇప్పటికే ఆరుసార్లు మయామి ఓపెన్ టైటిల్ చేజిక్కించుకున్న జోకోవిచ్ ఏడోసారి ఛాంపియన్‌గా నిలిచేందుకు రెండడుగుల దూరంలో ఉన్నాడు. సీజన్ ఆరంభ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియా ఓపెన్ మధ్యలో గాయం కారణంగా తప్పుకున్న జోకోవిచ్ ఇటీవలే ఇండియన్ వెల్స్ టోర్నీ తొలి రౌండ్‌లో పరాజయం పాలయ్యాడు. గ్రాండ్‌స్లామ్ చాంపియన్ పీటర్ కొర్దా కుమారుడైన సెబాస్టియన్ కోర్దా రెండో సెట్ ఆరంభంలో 4-1తో ఆధిక్యంలో నిలిచినా, దాన్ని చివరి వరకూ కొనసాగించ లేకపోయాడు. మరోవైపు మహిళల సింగిల్స్‌లో ప్రపంచ నంబర్ వన్, బెనారస్‌కు చెందిన సబలెంక 6-2, 6-2తో ఇటలీకి చెందిన జాస్మిన్ పావోలినిపై గెలుపొందింది. తద్వారా తొలిసారి మయామి ఓపెన్ ఫైనల్లో అడుగుపెట్టింది.




## ఇండియన్ అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రీలో..

# గుర్విందర్‌కు పసిడి పతకం

న్యూఢిల్లీ: పంజాబ్ అథ్లెట్, 24 ఏళ్ల స్ప్రింటర్ గురిందర్వీర్ 100 మీటర్ల రేసులో కొత్త జాతీయ రికార్డును నెలకొల్పాడు. అంతే కాకుండా పసిడి పతకంతో మెరిశాడు. బెంగళూరులో జరిగిన ఇండియన్ గ్రాండ్ ప్రిక్స్ 1లో అతను నేషనల్ రికార్డు సాధించాడు. 100 మీటర్ల రేసును 10.20 సెకన్లలో పూర్తి చేసి పసిడి పతకంతో మెరిశాడు. 2023 అక్టోబర్లో మణికంఠ హోబ్లిధర్ నెలకొల్పిన 10.23 సెకన్ల నేషనల్ రికార్డును గురిందర్వీర్ సింగ్ బద్దలుకొట్టాడు. ఈ ప్రదర్శన కంటే ముందు అతనికి 2021లో 10.27 సెకన్లు పర్సనల్ బెస్ట్గా ఉండేది. తాజా ఈవెంట్ ఫైనల్లో గురిందర్వీర్, హోబ్లిదర్ స్వర్ణ పతకం కోసం పోటీపడ్డారు. గురిందర్వీర్ 10.20 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని కొత్త జాతీయ రికార్డు సృష్టించడంతోపాటు స్వర్ణ పతకం సాధించాడు. హోబ్లిదర్ 10.22 సెకన్లతో రెండో స్థానంలో నిలువగా, ఆమ్లాన్ బోర్గోహైన్ 10.43 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. గురిందర్వీర్ సింగ్ 2021, 2024 నేషనల్ ఇంటర్ స్టేట్ చాంపియన్‌షిప్‌తో పాటు, 2024 ఫెడరేషన్ కప్‌లో గోల్డ్ మెడల్ సాధించాడు.




## రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో..

# మనీషాకు స్వర్ణం

## అంతిమ్‌కు కాంస్యం

**న్యూఢిల్లీ:** ఆసియా సీనియర్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ మహిళల ఫ్రీస్టయిల్ విభాగంలో భారత్ రెజ్లర్ మనీషా భన్వల్ పసిడి పతకాన్ని కైవసం చేసుకుంది. అలాగే యువ రెజ్లర్ అంతిమ్ పంఘాల్ కాంస్యాన్ని సాధించిది. జోర్డాన్‌లో హోరాహోరీగా సాగిన మహిళల 62 కేజీల విభాగం ఫైనల్లో మనీషా 8-7 పాయింట్ల తేడాతో కొరియాకు చెందిన ఓక్ జే కిమ్‌పై విజయం సాధించింది. ఒక దశలో 2-7తో వెనుకంజలో నిలిచిన మనీషా చివరి నిముషంలో అసమాన పోరాటంతో వరుసగా 6 పాయింట్లు సాధించి బంగారు పతకాన్ని చేజిక్కించుకుంది. ఆసియా చాంపియన్‌షిప్‌లో 3 కాంస్యలు గెలిచిన మనీషాకు ఇదే తొలి స్వర్ణం కాగా, సెమీ ఫైనల్లో 5-1తో బిలిమ్‌బెక్ కైజీపై విజయం సాధించింది. అంతకు ముందు కజకిస్తాన్‌కు చెందిన టైనిస్ డుబెక్, కొరియాకు చెందిన హాన్‌బిట్ లీ పై ఏకపక్ష విజయాలతో మనీషా సెమీస్‌కు దూసుకెళ్లింది. కాగా 2021 ఆసియా చాంపియన్‌షిప్ తర్వాత ఈ పోటీల్లో భారత్‌కు ఇదే తొలి పసిడి పతకం కావడం విశేషం. ఆ పోటీల్లో భారత్ తరపున వినేశ్ ఫోగాట్, సరితా మోర్ భారత్ తరపున సర్వర్ణాలు గెలిచారు. ఈ ఆసియా చాంపియన్‌షిప్‌లో యువ రెజ్లర్ అంతిమ్ పంఘాల్ మహిళల 53 కేజీల విభాగంలో కాంస్యం కైవసం చేసుకుంది. సెమీ ఫైనల్లో జపాన్‌కు చెందిన మోయో కియోకా చేతిలో ఓడిన అంతిమ్ కాస్య పతక పోరులో సత్తా చాటింది. 57 కేజీల విభాగంలో నేహా శర్మ, 65 కేజీ విభాగంలో మోనిక, 72 కేజీల విభాగంలో జ్యోతి వెరివాల్ మెడల్ రౌండ్స్‌కు అర్హత సాధించలేకపోయారు. ఈ టోర్నీలో భారత్ 1 స్వర్ణం, 1 రజతం, 6 కాంస్యాలతో మొత్తం 8 పతకాలు సాధించగా, పురుషుల ఫ్రీస్టయిల్ పోటీలు ఈ నెల 30వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి.

# టాప్ ప్లేస్‌లో ఆర్సీబి

## సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐదో స్థానం

## ఏడో స్థానంలో సీఎస్కే

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 సీజన్ రెండో వారంలో అడుగుపెట్టింది. ఈ సీజన్‌లో అన్ని జట్లలో మార్పులు జరగడంతో మ్యాచ్‌లు కూడా చాలా ఆసక్తికరంగా సాగుతున్నాయి. తొలి మ్యాచ్‌లో గెలిచిన జట్లు రెండో మ్యాచ్‌లో ఓడిపోతుండగా, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు మాత్రం వరుస విజయాలతో దూసుకుపోతోంది. రాజస్థాన్ రాయల్స్ జట్టు ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ ఓడిపోయి పాయింట్ల పట్టికలో లాస్ట్ ప్లేస్‌లో కొనసాగుతోంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు వరుస విజయాలతో పాయింట్ల పట్టికలో దూసుకుపోతోంది. ఆర్సీబీ జట్టు ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ విజయం సాధించింది. కోల్‌కతాతో జరిగిన ఆరంభ మ్యాచ్‌లో ఆర్సీబీ గెలుపొందగా, చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో మెమరబుల్ విక్టరీ అందుకుంది. ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ విజయం సాధించి 2.26 నెట్ రన్‌రేట్ నాలుగు పాయింట్లతో టాప్ ప్లేస్‌లో ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై గ్రాండ్ విక్టరీ అందుకున్న లక్నో సూపర్ జెయింట్స్ జట్టు రెండో స్థానంలో ఉంది. రెండు మ్యాచ్‌లు ఆడిన లక్నో 0.93 రన్‌రేట్‌తో ఒక మ్యాచ్‌లో ఓడి, మరో మ్యాచ్‌లో గెలిచింది. శ్రేయాస్ అయ్యర్ సారథ్యంలోని పంజాబ్ కింగ్స్ ఆడిన ఒక్క మ్యాచ్‌లో గెలిచి 0.550 రన్‌రేట్‌తో మూడో స్థానంలో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కూడా ఒక మ్యాచ్ ఆడి అందులో గెలిచింది. 0.371 రన్‌రేట్‌తో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు రెండు మ్యాచ్‌లు ఆడి ఒక మ్యాచ్‌లో ఓడింది. దాంతో 0.128 పాయింట్లతో ఐదో స్థానానికి పడిపోయింది. కోల్‌కతా నైట్ రైడర్స్ రాజస్థాన్ రాయల్స్‌పై విజయంతో ఆరో స్థానానికి వచ్చింది. ఆర్సీబీపై ఘోర పరాజయం పాలయిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఏడో స్థానానికి పడిపోయింది. 1.013 పాయింట్లతో కోల్‌కతా తర్వాత స్థానంలో ఉంది. ముంబయి ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ జట్లు ఆడిన తొలి మ్యాచ్‌లలో ఓడి ఎనిమిది, తొమ్మిది స్థానాల్లో ఉన్నాయి. ప్రతి ఏడాది పాయింట్ల పట్టికలో టాప్‌లో కనిపించే రాజస్థాన్ రాయల్స్ మాత్రం ఈ సీజన్‌లో అట్టడుగున పడి ఉంది. ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ ఓడిపోయి ఆర్ ఆర్ పదో స్థానంలో ఉంది. తొలి మ్యాచ్‌లో సన్‌రైజర్స్‌పై, రెండో మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై రాజస్థాన్ రాయల్స్ జట్టు ఓటమిపాలయింది.




# వన్డేల్లోనూ పాక్ ఘోర ఓటమి

## 73 రన్స్ తేడాతో న్యూజిలాండ్ తొలి విజయం

**న్యూఢిల్లీ:** ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను కోల్పోయిన పాకిస్థాన్, తాజాగా వన్డేల్లోనూ అదే పరాజయాన్ని ప్రారంభించింది. పరిమితి ఓవర్ల సిరీస్‌ల కోసం న్యూజిలాండ్‌లో పర్యటిస్తున్న పాకిస్థాన్ జట్టు వరుస పరాజయాలతో దూరుకుపోతోంది. ఈ పర్యటనలో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌న 1-4 తేడాతో కోల్పోయిన పాకిస్థాన్ తదుపరి ప్రారంభమైన వన్డే సిరీస్‌లోని తొలి మ్యాచ్‌ను కూడా ఘోర పరాజయంతో ప్రారంభించింది. న్యూజిలాండ్‌లోని నేపియర్ వేదికగా శనివారం జరిగిన వన్డే తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్ 73 పరుగుల తేడాతో ఓటమిని మూటుగట్టుకుంది. టాస్ గెలిచి తొలుత బౌలింగ్ చేసిన ఆ జట్టు ప్రత్యర్థిని భారీ స్కోర్ చేయనిచ్చింది. టీ20లో రాణించిన హారిస్ రౌఫ్ (10-1-38-2) ఒక్కడే ఈ మ్యాచ్‌లోనూ రాణించాడు. ఇర్ఫాన్ ఖాన్ (5-0-51-3), అకీఫ్ జావెద్ (10-1-55-2), నసీం షా (10-1-60-1), మొహమ్మద్ అలీ (10-0-53-1) వికెట్లు తీసినా ధారళంగా పరుగులు సమర్పించుకున్నారు. ఫలితంగా న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు నష్టానికి 344 పరుగులు చేసింది. న్యూజిలాండ్ బ్యాటర్లలో మార్క్ ఛాప్‌మన్ (111 బంతుల్లో 132, 13 ఫోర్లు, 6 సిక్సర్లు) శతకొట్టాడు. డారిల్ మిచెల్ (84 బంతుల్లో 76, 4 ఫోర్లు, 4 సిక్సర్లు) అర్ధ సెంచరీతో విరుచుకుపడ్డారు. కెరీర్‌లో తొలి మ్యాచ్ ఆడుతున్న ముహమ్మద్ అబ్బాస్ దుమ్ము రేపాడు. అతడు 26 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 52 పరుగులు చేశాడు. ఇక 50 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉండిన న్యూజిలాండ్‌ను చాప్‌మన్, మిచెల్ ఆదుకుని నాలుగో వికెట్‌కు 199 పరుగులు జోడించి భారీ స్కోర్ చేయడానికి దోహదపడ్డారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో పాకిస్థాన్‌కు శుభారంభం లభించింది. ఓపెనర్లు అబ్దుల్లా షఫీక్ (36), ఉస్మాన్ ఖాన్ (39) తొలి వికెట్‌కు 83 పరుగులు జోడించారు. అయితే వీరిద్దరూ 5 పరుగుల వ్యవధిలో ఔటయ్యారు. తర్వాత బాబర్ అజమ్ (76), మొహమ్మద్ రిజ్వాన్ (30), సల్మాన్ అఘా (58) సాయంతో ఇన్నింగ్స్‌ను నిర్మించాడు. బాబర్ 249 పరుగుల స్కోర్ వద్ద నాలుగో వికెట్‌గా వెనుదిరిగాడు. తదుపరి పాక్ ఇన్నింగ్స్ పేకమేడలా కుప్పకూఇంది. 22 పరుగుల వ్యవధిలో మిగిలిన 6 వికెట్లు కోల్పోయి ఘోర పరాజయాన్ని చవిచూసింది. బాబర్ ఔట్ కావడంతో పాక్ ఇన్నింగ్స్ ఒక్కసారిగా పతనమ ఐంది. పాక్ చివరి వరుస ఆటగాళ్లుఓ ముగ్గురు ఒక్క పరుగు చేయగా, ఇద్దరు డకౌట్లయ్యారు. చివర్లో నాథన్ స్మిత్ (8-1-0-60-4) చెలరేగి పాక్ ఇన్నింగ్స్‌ను దెబ్బతీశాడు. ఈ సిరీస్‌లో రెండో వన్డే ఏప్రిల్ 2న హ్యామిల్టన్‌లో జరగనుంది.

# గోల్డ్ బాండ్స్ ఉన్న వారికి ఆర్‌బిఐ అలర్ట్..

**న్యూఢిల్లీ, మార్చి 29:** సాధారణంగా భారతదేశంలో బంగారాన్ని ఆభరణాలు కిందే ఎక్కువ మంది కొంటూ ఉంటారు. అందువల్ల దేశంలో బంగారం దిగుమతులు భారీగా పెరిగాయి. బంగారం దిగుమతులను కంట్రోల్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం గోల్డ్ బాండ్స్ జారీ మొదలుపెట్టింది. ముఖ్యంగా పెట్టుబడిలా బంగారం కొనుగోలు చేసే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండడంతో పెద్ద సంఖ్యంలో ప్రజలు ఈ గోల్డ్ బాండ్స్‌ను కొనుగోలు చేశారు. అయితే ఎస్‌జీబీలో పెట్టుబడి పెట్టి, దానిని ముందస్తుగా రీడీమ్ చేసుకోవాలని ప్లాన్ చేసే ఆర్‌బీఐ గుడ్ న్యూస్ చెప్పింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏప్రిల్ 2025 కోసం ఎస్‌జీబీ ప్రీ మెచ్యూర్ తేదీలను ప్రకటించింది. ఈ ప్రకటన ద్వారా మూడు ఎస్‌జీబీ సిరీస్‌ల మెచ్యూరిటీ కంటేముందే ఉపసంహరించుకునేందుకు అవకాశం ఇచ్చారు. ఆర్‌బీఐ తెలిపిన వివరాల ప్రకారం మూడు సిరీస్‌ల ఎస్‌జీబీ బాండ్రలను ఏప్రిల్ 2025 నాటికి ముందస్తుగా రీడీమ్ చేసుకోవచ్చు. ఎస్‌జీబీ 2017-18 సిరీస్ వి బాండ్లు అంటే అక్టోబర్ 16, 2017న జారీ చేశారు. ఈ బాండ్లను ఏప్రిల్ 16, 2025న విత్‌డ్రా చేసుకోవచ్చు. ఎస్‌జీబీ 2017-18 సిరీస్ బాండ్లను అక్టోబర్ 23, 2017న జారీ చేశారు. ఈ బాండ్లను ఏప్రిల్ 23, 2025న ప్రీ మెచ్యూర్ స్కీమ్‌లో భాగంగా విత్‌డ్రా చేసుకోవచ్చు. ఎస్‌జీబీ 2017-18 సిరీస్ వి బాండ్లను ఇది అక్టోబర్ 30, 2017న జారీ చేశారు. వీటిని ఏప్రిల్ 30, 2025న ఉపసంహరించుకోవచ్చు. ప్రీ మెచ్యూర్ ధర నిర్ణయం ఇలా ఎస్‌జీబీ పథకం కింద ఇండియా బులియన్ అండ్ జ్యుయెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్ ప్రచురించిన గత మూడు ట్రేడింగ్ రోజులలో 999స్వచ్ఛత కలిగినబంగారం సగటుధర ఆధారంగా బంగారు బాండ్ల ప్రీ మెచ్యూర్ ధర నిర్ణహిస్తారు. ఈ ఎస్‌జీబీ పథకాన్ని 2015-16 కేంద్రబడ్జెట్‌లో ప్రకటించారు. చివరిఎస్‌జీబీ బాండ్లను ఫిబ్రవరి 2024లో జారీ చేశారు. ఈ పథకం కింద, పెట్టుబడిదారులు పెరుగుతున్న బంగారం ధరల ప్రయోజనాన్ని పొందడంతో పాటు ఏటా 2.5 శాతం వడ్డీని కూడా పొంద వచ్చు.




# 'ఎక్స్'ను విక్రయించిన ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, మార్చి 29:** బిలియనీర్ ఎలాన్ మస్క్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రముఖ సామాజిక మాధ్యమం 'ఎక్స్'ను విక్రయించినట్లు ప్రకటించారు. అయితే అది బయటి వ్యక్తులకు కాదు, మస్క్ నేతృత్వంలోని కృత్రిమ మేధ అంకుర సంస్థ 'ఎక్స్ఎఐ'కే విక్రయించారు. ఈ మేరకు మస్క్ 'ఎక్స్'లో పోస్టు చేశారు. 33 బిలియన్ డాలర్లకు ఎక్స్‌ను అమ్మివేసినట్లు మస్క్ ప్రకటించారు.

తాజాగా ఎక్స్ఎఐ విలువను 80 బిలియన్ డాలర్లుగా నిర్ధరించారు. ఎక్స్ఎఐ అధునాత ఎఐ సామర్థ్యాన్ని, ఎక్స్‌కు అనుసంధానిచడం ద్వారా ఉత్తమ ఫలితాలు రాబట్టవచ్చని మస్క్ తన పోస్టులో పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు సలహాదారుగా వ్యవహరిస్తున్న మస్క్, టెస్లా, స్పేస్‌ఎక్స్ సిఇఒగానూ కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2022లో 'ట్విటర్'ను మస్క్ 44 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు. అనంతరం దాని పేరును 'ఎక్స్'గా మార్చేశారు. ఎక్స్‌ను సంతం చేసుకున్న తర్వాత సిబ్బందిని తొలగించడం, ద్వేశపూరిత ప్రసంగాలు అప్పట్లో ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. చాట్‌జిపిటికి పోటీగా గతేడాది మస్క్




'ఎక్స్ఎఐ' పేరుతో అంకుర సంస్థను ప్రారంభించారు. ఎక్స్ఎఐ, ఎక్స్ భవిష్యత్‌లు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. డేటా మోడల్స్‌ను అనుసంధానం చేయడం ద్వారా మరిన్ని ఉత్తమ ఫలితాలురాబట్టేందుకు ముందడుగు వేస్తున్నాం. ఎక్స్ఎఐ అధునా తన సామర్థ్యం ఎక్స్ పరిధిని మరింత పెంచుతుంది అని మస్క్ పేర్కొన్నారు. ఈ రెండు సంస్థల కల యిక కోట్లాది మంది ప్రజలకు అత్యద్భుత అనుభూతిని అందిస్తుందని మస్క్ అన్నారు.

# ఏప్రిల్‌లో బ్యాంకు సెలవులు..

## వాణిజ్యం

**ముంబై, మార్చి 29:** ఒకప్పుడు బ్యాంక్‌కు వెళ్లనిదే పనులు జరిగేవి కావు. సాంకేతికత అందుబాటులోకి వచ్చాక మొబైల్‌లోనే దాదాపు అన్ని ఆర్థిక కార్యకలాపాలూ జరిగిపోతున్నాయి. అయితే, బంగారం తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవాలన్నా, లాకర్‌లో వస్తువులు దాయాలన్నా బ్యాంకులకు వెళ్లాల్సిందే. ఇవి కాకుండా ఇతర ఏ పని మీద బ్యాంకుకు వెళ్లాల్సి వస్తే.. ముందుగా ప్లాన్ చేసుకోవాలి. తీరా ఆ రోజు సెలవు అని తెలిస్తే ఇబ్బంది పడాల్సి రావొచ్చు.




కాబట్టి బ్యాంకు శాఖలు పనిచేసే రోజులు తెలుసుకోవాలి. ఏప్రిల్ నెలలో చాలా రోజులు బ్యాంకులకు సెలవులు వస్తున్నాయి. దేశవ్యాప్తంగా శని, ఆదివారాలతో కలిపి దాదాపు 15 రోజుల పాటు బ్యాంకులకు సెలవులు రానున్నాయి. స్థానిక పండగల దృష్ట్యా రాష్ట్రాలకు, రాష్ట్రాలకు మధ్య సెలవుల్లో వ్యత్యాసం ఉంటుంది. ఏప్రిల్ 1న ఆర్థిక సంవత్సరం ప్రారంభం నేపథ్యంలో ఖాతాల సర్దుబాటు దృష్ట్యా బ్యాంకులు సాధారణ కార్యకలాపాలు నిర్వహించవు. ఇక ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ జయంతి, 14న అంబేడ్కర్ జయంతి, 18న గుడ్ ఫ్రైడే కారణంగా తెలంగాణలో బ్యాంకులకు సెలవులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని బ్యాంకులకు జగ్జీవన్‌రామ్ జయంతి రోజు మినహా తెలంగాణ మాదిరిగానే ఏప్రిల్ 1, 14, 18 తేదీల్లో బ్యాంకులు పనిచేయవు. శని, ఆదివారాలు కలుపుకొంటే ఏప్రిల్ నెలలో తెలంగాణలో మొత్తం 11 రోజులు, ఆంధ్రప్రదేశ్‌లో 10 రోజులు బ్యాంకులు పనిచేయవు.

# ఇంధన రంగంలో పెరుగుతున్న నియామకాలు!

**న్యూఢిల్లీ, మార్చి 29:** జాబ్ మార్కెట్లో పునరుత్పాదక ఇంధన రంగం హవా కొనసాగుతూనే ఉంది. 2025 ఏడాదికి కూడా అధిక సంఖ్యలో ఉద్యోగాలను సృష్టిస్తుందని తాజా నివేదిక వెల్లడించింది. 2025లో ఈ రంగంలో ఏకంగా 18.9శాతం నియామకాలు పెరుగుతాయని అంచనా వేసింది. పునరుత్పాదక ఇంధన రంగంలో నియామకాల జోరు 2024లో 23.7శాతం ఉండగా, 2023లో8.5శాతం, 2022లో 10.4శాతంగా ఉంది. 2030 నాటికి 500 గిగావాట్స్ శిలాజేతర ఇంధన సామర్థ్యం పెంచేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో మునుముందు ఈ రంగంలో ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు గణనీయంగా పెరగనున్నాయి. ముఖ్యంగా పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన, నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్, పిఎం కుసుమ్, సోలార్ పివి మాడ్యూల్ పిఎల్ఐ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలు పునరుత్పాదక ఇంధన రంగంలో వృద్ధిని సాధించడంలో కీలక పాత్ర పోషించాయి. ఈ విధానాలు శ్రామిక శక్తి విస్తరణ, నైపుణ్య అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతున్నట్లు నివేదిక పేర్కొంది. కంపెనీలు సామర్థ్యాన్ని పెంచడానికి డిజిటల్ ఆవిష్కరణలను ఎక్కువగా అవలంబిస్తున్నందున సౌర, పవన, హైబ్రిడ్ ఇంధన వ్యవస్థలలో సాంకేతికత ఆధారిత రోల్స్‌కు డిమాండ్ పెరుగుతున్నట్లు నివేదిక వెల్లడించింది. ముఖ్యంగా సోలార్ ప్యానెల్ ఇన్‌స్టాలర్లు, ఎనర్జీ ఆడిటర్లు, ఆపరేషనల్ సపోర్ట్ నిపుణులతో పాటు, సోలార్ పివి టెక్నీషియన్లు, రూఫర్లు, ప్రొడక్షన్ ఆపరేటర్లు, స్టోరేజ్ ఆపరేటర్లు, వేస్ట్ మేనేజ్‌మెంట్ స్పెషలిస్టుల అవసరం పెరుగుతున్నట్లు నివేదిక తెలిపింది. దేశంలో సౌరశక్తి ఉత్పత్తిలో అగ్రగామిగా ఉన్న రాజస్థాన్, గుజరాత్, కర్ణాటక,యు తమిళనాడు వంటి రాష్ట్రాలు ఈ రంగంలో ఉపాధి కల్పనలో ముందంజలో ఉన్నాయి. ఆయా రాష్ట్రాల్ల సౌరశక్తి ప్లాంట్లు అత్యధికంగా ఉన్నాయి. అంతే కాకుండా ఈ రంగంలో కాంట్రాక్టు ఉద్యోగుల్లో 44.1శాతం మంది ఐటీఐ లేదా డిప్లొమా, 28.9శాతం గ్రాడ్యుయేట్లు, 14.6శాతం 12వ తరగతి ఉత్తీర్ణత, 4.1శాతం పోస్ట్ గ్రాడ్యుయేట్లు ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. అధిక యువత ఈ రంగంలో పని చేస్తున్నారు. దాదాపు 54.8శాతం మంది ఉద్యోగులు 26 నుంచి 35 ఏళ్ల వయస్సు గలవారే కావడం విశేషం. ఇక అనుభవజ్ఞులైన 35-40 ఏళ్ల వయసున్న నిపుణులు 16శాతం మంది, 40 ఏళ్లకు పైబడిన ఉద్యోగులు 18.2శాతం మంది మాత్రమే ఉన్నారు.



# భారత్-అమెరికా మధ్య బలమైన భాగస్వామ్యం: పియూష్ గోయల్

**ముంబై, మార్చి 29:** భారత దేశం అమెరికా సంబంధం విస్తరిస్తున్నందుకు వాణిజ్యం, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ విశ్వాసం వ్యక్తం చేశారు. రెండు దేశాలకు పరస్పర ప్రయోజనాలను పెంపొందుతాయన్నారు. ఈ సందర్భంగా వాణిజ్య చర్చలు, భౌగోళిక రాజకీయ గతిశీలతతోపాటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య బలమైన వ్యక్తిగత బంధాన్ని కేంద్ర మంత్రి వెల్లడించారు. ట్రంప్ పాలన సమయంలో విధించిన సుంకాలను ప్రస్తావిస్తూ,చర్చలు సానుకూలంగా సాగుతున్నాయన్నారు. ఈ సంవత్సరం శరదృతువు నాటికి ద్వైపాక్షి క వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే అవకాశం ఉందని గోయల్ హామీ ఇచ్చారు. ఈ చర్చల గోప్య స్వభా వాన్ని చెబుతూనే, బలమైన మోదీట్రంప్ సంబంధం భారత దేశానికి అనుకూలమైన ఫలి తాన్ని ఇస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వివరాలు బహిరంగంగా కాకుండా, మూసిన తలుపుల వెనుక బయటకు వస్తున్నాయి అని ఆయన పునరుద్ఘాటించారు. భారత దేశం అమెరికా భాగస్వామ్యం శక్తివంతమైందని గోయల్ అన్నారు. ఇది ప్రపంచ వేదికపై ఒకరి బలాలను మరొకరు విస్తృతం చేస్తుంది. మోదీ - ట్రంప్ మధ్య వ్యక్తిగత సంబంధం సున్నితమైన చర్చలను సులభతరం చేయడానికి, సహకార స్ఫూర్తిని పెంపొందించడానికి దోహదపడిందని ఆయన ప్రశంసించారు. ఒపిఎం మోదీకి ట్రంప్‌తో ఉన్న వ్యక్తిగత సంబంధం మాకు పనిని సులభతరం చేస్తోంది అని ఆయన అన్నారు. న్యాయవ్యవస్థ, స్వేచ్ఛా మీడియా వంటి అంశాలతో పాటు, భారతదేశం ప్రపంచ ప్రభావం పెరుగుతోందని గోయల్ అన్నారు. వాణిజ్య, భౌగోళిక రాజకీయ భాగస్వామ్యాలను కోరుకునే అభివృద్ధి చెందిన దేశాల విశ్వాసం, గౌరవాన్ని సంపాదించుకున్నాయని ఆయన అన్నారు. అంతర్జాతీయ ఒప్పందాలలో పరస్పర ప్రయోజనకరమైన ఫలితాలను నిర్ధారించుకుంటూ, తన సొంత ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడంలో భారతదేశం నిబద్ధతతో ఉందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.



# టివిని దాటేసిన డిజిటల్ మీడియా

**న్యూఢిల్లీ, మార్చి 29:** దేశీయంగా డిజిటల్ మీడియా జోరుగా వృద్ధి చెందుతోంది. 2024లో సాంప్రదాయ టివి మాధ్యమాన్ని కూడా దాటేసి మీడియా, వినోద రంగంలో (ఎంఅండ్ఇ)అతిపెద్ద సెగ్మెంట్‌గా ఆవిర్భవించింది. మొత్తం ఆదాయాల్లో 32శాతం వాటాను దక్కించుకుంది. పరిశ్రమల సమాఖ్య ఫిక్కీ-ఇవై నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం 2026లో ప్రకటనలపై ఆదాయాలపరంగా రూ.1లక్ష కోట్ల మార్కును అధిగమించే తొలి ఎంఅండ్ఇ విభాగంగా డిజిటల్ మీడియా నిలవనుంది. దేశీయ ఎంఅండ్ఇ రంగం వచ్చే మూడేళ్లలో 7శాతం వృద్ధితో రూ.3లక్షల కోట్ల స్థాయిని దాటుతుందని నివేదిక వివరించింది. 2024లో దేశీయ ఎంఅండ్ఇ రంగం రూ.2.5లక్షల కోట్ల స్థాయికి చేరుకోగా, స్థూల దేశీయోత్పత్తిలో 0.73శాతం వాటాను దక్కించుకుంది. ఈ పరిశ్రమ 2025లో 7.2శాతం వృద్ధిచెంది రూ.2.7 లక్షల కోట్లకు, ఆ తర్వాత 7శాతం వార్షికవృద్ధి రేటుతో 2027 నాటికి రూ.3.1 లక్షల కోట్ల స్థాయికి చేరుకుంటుంది అని నివేదిక వివరించింది. ఈ భారీ వృద్ధికి వినూత్న వ్యాపార విధానాలు, వ్యూహాత్మక భాగస్వామ్యాలు, పరిశ్రమలో స్థిరీకరణ తదితర అంశాలు తోడ్పడనున్నాయి.దేశీయఎంఅండ్ఇ రంగం 2023లో 8.3శాతం పెరగ్గా, గతేడాది 3.3శాతం వృద్ధి చెందింది. సబ్‌స్క్రిప్షన్ ఆదాయాలు తగ్గడం, భారత్‌కి యాని మేషన్, విఎఫ్ఎక్స్ ఔట్‌సోర్సింగ్ వర్క్ తగ్గిపోవడం వంటి అంశాలు ఇందుకు కారణం. మరోవైపుఇ-కామర్స్ వెబ్‌సైట్లు సహా డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై ప్రకటనలు, ప్రీమియం డిజిటల్ అవుటాఫ్ హోమ్ (ఒఒహెచ్) మీడియాకు డిమాండ్ పెరగడంతో పరిశ్రమ అడ్వర్టైజింగ్ ఆదాయాలు 8.1శాతం పెరిగాయి. డిజిటల్ మీడియా 17శాతం, లైవ్ ఈవెంట్లు 15శాతం, ఒఒహెచ్ మీడియా 10శాతం ఈ వృద్ధికి దోహదపడ్డాయి. డిజిటల్ వినియోగం వేగవంత మవుతుండడం, వినియోగదారుల ప్రాధాన్యతలు మారుతున్నాయన్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.